అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
బుధవారం 19 ఏప్రిల్ 2023





పేకాట శిబిరంపై పోలీసుల దాడి

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధి అన్నారం గుండ్రతుపల్లి మధ్యపేకాట ఆడుతున్నారని సమాచారం మేరకుకాల్ కాళేశ్వరం ఎస్ఐ లక్ష్మణరావు ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి పేకాట శిబిరంపై దాడి చేశారు. ఒక ఆటో, రెండు మోటార్ సైకిల్, 3,800 నగదు స్వాధీనం చేసుకొని, ఐదుగురని అరెస్ట్ చేయగా మిగతా ఆరుగురు పరాయినట్టుఎస్ఐ తెలిపారు





విషప్రయోగంతో ఐదు టన్నుల చేపలు మృతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని కోమటికుంట చెరువులో గుర్తు తెలియని వ్యక్తులు విషప్రయోగం చేయడంతో దాదాపు ఐదు తన్నులు రూ.2లక్షల విలువగల చేపలు మృతిచెందినట్లు చెరువు గుత్తాకు పట్టిన చిగురి తిరుపతి తెలిపాడు. చిన్న చేపపిల్లను తెచ్చి పెంచిన క్రమంలో కోతకు వచ్చిన చేపలకు పురుగుల మందును చెరువు నీటిలో కలిపి తమకు తీవ్రమైన నష్టాన్ని మిగిల్చారని బాధితుడు కన్నీరుమున్నీరైయ్యాడు. విషప్రయోగం చేసిన నిందితులను వెంటనే గుర్తింపు ఆర్థికంగా తమ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.



ఆయిల్ పామ్ పంట లాభదాయకం

- జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు

నవతెలంగాణ-రేగొండ

ఆయిల్ పామ్ పంట లాభదాయకంగా ఉంటుందని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి డి సంజీవరావు అన్నారు. మంగళవారం రేగొండ మండలంలోని కొత్తపల్లి గోరి గ్రామపంచాయతీ ఆవరణలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ భారతదేశం కొన్ని వేల కోట్ల రూపాయలు ఆయిల్ పామ్ నూనె దిగుమతి కి వెచ్చిస్తుందన్నారు. మన రాష్ట్రం ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి రైతుల నికర ఆదాయాన్ని పెంచేందుకు ఆయిల్ పామ్ సాగు చేయాలని భూపాలపల్లి జిల్లాను ఎంపిక చేసినట్టు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో అత్యధికంగా రేగొండ మండలంలోని పామాయిల్ పంట రెండు సంవత్సరాల నుంచి రైతులు సాగు చేస్తున్నారని అన్నారు. పెట్టుబడి ఖర్చులు తగ్గి నికర ఆదాయం పెరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న రైతులు సమీప ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులకు గాని మండల వ్యవసాయ అధికారి కి గాని, ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రతినిధులకు గాని ,ఉద్యాన శాఖ అధికారులకు గానీ దరఖాస్తులు సమర్పించాలన్నారు. మొదటి మూడు సంవత్సరాల వరకు అంతర పంటల ద్వారా రైతులకు ఆదాయం సమకూరుతుందన్నారు. పామాయిల్ పంటలో ఎటువంటి చీడపీడల బెడద ఉండదన్నారు. మార్కెట్ సదుపాయం ఊడా ఉంటుందని, పక్కా నీటి వ్యవస్థ కలిగిన రైతులు ఆసక్తి కనబరచాలన్నారు. ఉద్యాన శాఖ ద్వారా మొక్కలకు, డ్రిప్పు పరికరాలకు నాలుగు సంవత్సరాల యాజమాన్యానికి రాయితీ లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో డివిజనల్ ఉద్యాన శాఖ అధికారి సునీల్ కుమార్ , గోరుకొత్తపల్లి సర్పంచ్ సుదనబోయిన రజిత, వ్యవసాయశాఖ విస్తరణ అధికారి ప్రశాంత్, ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధి యుగంధర్ , నరేష్ రైతులు దొంగరి రాజమౌళి, బోడకుంట్ల సమ్మయ్య, నాన్ డ్రైవర్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



డైరెక్టర్ నిర్లక్ష్యం...?

- పాడైన బూస్ట్ ప్యాకెట్లు !

నవతెలంగాణ-ఖానాపురం

స్కూల్ డైరెక్టర్ నిర్లక్ష్య వైఖరికి విద్యార్థులకు అందించాల్సిన బూస్ట్ ప్యాకెట్లను సుమారు 12 కాటన్ బాక్సుల్లో నిల్వ ఉంచడంతో పాడై పోయిన ఘటన ఖానాపురం మండల కేంద్రంలోని అశోక్‌నగర్ గ్రామపంచాయతీ పరిధి సైనిక్ స్కూల్‌లో చోటుచేసుకుంది. వవరాల్లోకెళ్తే... సైనిక్ స్కూల్ ను కట్టుదిట్టమైన నిబంధనలతో అధికారులు నిర్వహిస్తున్నారు. కానీ యాజమాన్యం నిబంధనలకు తూట్లు పొడుస్తున్న పరిస్థితి నెలకొంది. విద్యార్థులకు సకాలంలో ఇవ్వాల్సిన పౌష్టిక ఆహారాన్ని అందించకుండా గదిలో నిల్వ ఉంచడంతో బూస్ట్ ప్యాకెట్లతోపాటు వంటకు సంబంధించిన పలు రకాల వంట సామాగ్రి పాడవుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో విద్యార్థులు తినే ఆహారంలో పురుగులు వచ్చాయని, అవసరానికి మించి ఎక్కువ సరుకులను నిల్వ ఉంచడంతో సరుకులు పాడవుతున్నట్లు ఆరోపణలు వచ్చాయి. పై అధికారులు పలు దఫాలు తనిఖీలు నిర్వహించినా స్కూల్ డైరెక్టర్ తన వైఖరిని మార్చుకోకపోవడం విడ్డూరం. అధికారులు అవసరమైన మేరకే సరుకులు దిగుమతి చేసుకొని వాడుకోవాలని పలు దాఫాలు సైనిక్ స్కూల్ యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆదేశాలు పాటించ్చని పరిస్థితి. భోజన గది చుట్టూ పారిశుధ్యం లోపించి దుర్గంధం వెదజల్లుతోందని, ఈగలు దోమలు వృద్ధి చెంది సమస్యలు తలెత్తుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

తగు చర్యలు తీసుకుంటాం



గత ఫిబ్రవరిలో బూస్ట్ ప్యాకెట్లు దిగుమతి చేసుకొని గదిలో భద్రపరిచాం. స్కూలు పక్కన వ్యవసాయ భూములు ఎక్కువగా ఉండడంతో ఆహార పదార్థాలు నిల్వ ఉన్న గదికి ఎలుకల తాకిడి ఎక్కువగా ఉంది. పలుసార్లు సరుకులు నిల్వ చేసే గదిని మరమ్మత్తులు చేసినా ఎలుకల తాకిడి ఉంటోంది. ఇదే తరుణంలో ఎలుకలు బూస్ట్ ప్యాకెట్లను పాడు చేశాయి. పై అధికారులకు బూస్ట్ ప్యాకెట్ల విషయమై సమాచారం అందించాం. ఇకముందు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటాం.

-సైనిక్ స్కూల్ డైరెక్టర్ శ్రీనివాస రావు

విచారణ చేపడతాం

బూస్ట్ ప్యాకెట్లు సరైన సమయంలో విద్యార్థులకు అందించాలి బూస్ట్ ప్యాకెట్లు పాడైన విషయం, పారిశుద్ధ్య లోపం నా నోటిస్‌కి రాలేదు. తెలుసుకొని విచారణ చేపడతాం".

-సైనిక్ స్కూల్ రీజినల్ కోఆర్డినేటర్ డిఎస్ వెంకన్న

వడదెబ్బకు యువకుడు మృతి

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రం పొద్మూరుకు చెందిన సాయిని గణేష్(37) మంగళవారం వడదెబ్బకు గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గణేష్ ఉదయం తన పంట పొలం నుండి ఎడ్లబండితో వరిగడ్డి తోలేందుకు వెళ్లి మధ్యాహ్నం వరకు పని చేశాడని మధ్యాహ్నం అన్నం తినే సమయంలో వాంతులు, విరేచనాలు కావడంతో ఇంట్లోనే కొంత సేపు విశ్రాంతి తీసుకున్నట్లు తెలిపారు. అయినప్పటికీ వాంతులు విరేచనాలు తగ్గకపోవడంతో కుటుంబ సభ్యులు ఏటూరునాగారంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం అందిస్తుండగానే సాయంత్రం 6 గంటలకు మృతి చెందినట్లు వైద్యులు తెలిపినట్లు వారు తెలిపారు. మృతునికి తల్లి మల్లక్క, బార్య హైమావతి, కూతురు రీతు, 6 నెలల బాబు ఉన్నాడు.

బీఆర్ఎస్‌లో తిరుగుబాటు...

- అధికారపార్టీలో అసమ్మతి రాగం..
- చైర్మన్, వైస్ చైర్మన్ ఆగడాలపై నిరసన గళం
- అదనపు కలెక్టర్ కు అవిశ్వాస తీర్మానం అందించిన అధికార పార్టీ కౌన్సిలర్లు

నవతెలంగాణ-భూపాలపల్లి

నిజాం పాలనలో రాచరిక పెత్తనం ఉండేది...వారు ఏది చెబితే అదే, ఎంత చెవితే అంతే... లేకుంటే వారి జీవితాలు, అంతే సంగతులు... మరి ఇప్పుడు ఆ ప్రస్తావన ఎందుకు వచ్చింది... అదే అసలు ట్విస్ట్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ అదే తరహా వ్యవహరిస్తున్నారు. అధికార పెత్తనంతో అహంకారం ప్రదర్శిస్తున్నారు. దీనితో అధికార పార్టీ కౌన్సిలర్లు సైతం, నానా అవస్థలు పడుతున్నారు. విధిలేని పరిస్థితిలో సాక్షాత్తు. అధికార పార్టీ కౌన్సిలర్లు సుమారు 20 మంది నిరసన వ్యక్తం చేయడం అనంతరం అదనపు కలెక్టర్ దివాకరను కలిసి అవిశ్వాస తీర్మానం అందజేయడం, పలువురిని ఆశ్చర్యచకితులను చేసింది. ఇంత అన్యాయమా... ఇంత దారుణనూ వారి నియంత పాలనను ఎవరైనా ఎంత కాలం భరిస్తాస్త్ర.. అని కౌన్సిలర్లు వాపోతున్నారు

జిల్లా కేంద్రంలో కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, ఎమ్మెల్యే తో పాటు పలుశాఖలు జిల్లా అధికారులు ఉంటారు. అయినప్పటికీ చైర్మన్, వైస్ చైర్మన్ నియంత పోకడలు రోజు రోజుకు పెరిగిపోతుండటంతో భరించని కౌన్సిలర్లు తమ నిరసన గళం చెప్పారు. భూపాలపల్లి మున్సిపాలిటీలో కౌన్సిలర్లు తిరుగుబాటు జెండా ఎగరేశారు. చైర్మన్, వైస్ చైర్మన్ లపై మంగళవారం అవిశ్వాస నోటీసులు అందజేశారు. అధికార పార్టీలో అసమ్మతి రాగం మొదలవడంతో ఆ పార్టీలో కొత్త చిక్కులు తెచ్చిపెడుతున్నాయి. చైర్మన్ వెంకటరాణి సిద్ధు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు లపై అవిశ్వాసం పెట్టేందుకు కౌన్సిలర్లు రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం అడిషనల్ కలెక్టర్ దివాకరకు 20 మంది కౌన్సిలర్లు అవిశ్వాసం నోటీసులు అందజేశారు. చైర్మన్, వైస్ చైర్మన్ ల ఒంటెద్దు పోకడలకు నిరసనగా తాము అవిశ్వాసం పెడుతున్నామని కౌన్సిలర్లు ప్రకటించారు. భూపాలపల్లి మున్సిపాలిటీలో 30 మంది కౌన్సిలర్లకుగాను 20 మంది కౌన్సిలర్లు అవిశ్వాసం నోటీసుపై సంతకాలు చేయడం అధికార పార్టీలో ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. కౌన్సిలర్లుగా పదవులు చేపట్టి మూడేళ్లు అవుతున్నా వార్డుల్లో ఎలాంటి అభివద్ధి పనులు చేపట్టలేదని, దీంతో ప్రజల్లో తమపై చులకన భావం వ్యక్తమవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తూ కౌన్సిలర్లు మండిపడుతున్నారు. అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రోటోకాల్ విషయంలో తమను విస్మరిస్తూ అగౌరపరుస్తున్నారని వారు ఆరోపించారు.వార్డుల్లో అభివద్ధి ఏమాత్రం జరగలేదని కౌన్సిలర్లు తిరుగుబాటు జెండా ఎగరేయడం సొంత పార్టీలోనే అసమ్మతి సెగలు రగిలినట్లు అయింది. ఈ నేపథ్యంలో తాము మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లపై అవిశ్వాసం ప్రకటిస్తున్నామని ఈ సందర్భంగా వారు వెల్లడించారు. అధికార పార్టీకి చెందిన 20మంది కౌన్సిలర్లు ఒక్కసారిగా వ్యతిరేకతను ప్రదర్శిస్తుండడంతో అధికార పార్టీ ముఖ్య నేతలకం తలనొప్పిగా మారింది.





అధికార పార్టీకి తలనొప్పిగా..

భూపాలపల్లిలో కౌన్సిలర్ల తిరుగుబాటు అధికార పార్టీకి తల నొప్పిగా మారింది. రాబోయే కొద్ది నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో స్థానిక మున్సిపాలిటీలో ముసలం నెలకొంది. స్థానిక మునిసిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ ఒంటెద్దు పోకడలతో తాము ఇబ్బందులకు గురి అవుతున్నామని తిరుగుబాటు చేయడంతో అధికార పార్టీలో ఏం చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. వరంగల్ జడ్పీ చైర్మన్, భూపాలపల్లి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నేతత్వంలో జిల్లాలో పార్టీ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో మునిసిపాలిటీలో 20మంది కౌన్సిలర్లు కలిసి, చైర్మన్, వైస్ చైర్మన్ లపై అవిశ్వాస తీర్మానం కోసం నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది.

వినయ్‌భాస్కర్ లాంటి నాయకుడు ఉండటం అదృష్టం

- రాష్ట్ర పంచాయితీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెలి దయాకర్ రావు
- రాష్ట్ర ఎక్సైజ్ క్రీడల సంస్కృతిశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



నవతెలంగాణ -హసంకొండ చౌరస్తా

పశ్చిమ నియోజకవర్గంలో వినయ్ భాస్కర్ లాంటి నాయకుడు ఉండటం నియోజకవర్గ ప్రజల అదృష్టమని రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెలి దయాకర్ రావు, రాష్ట్ర ఎక్సైజ్ క్రీడల సంస్కృతిశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళ వారం 53, 54, డివిజన్ల బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం కేఎల్ఎన్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత వరంగల్ అభివృద్ధి చెందుతున్న నగరమని అన్నారు. ఇందులో హన్మకొండ చాలాఅభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇంకా పెద్ద ఎత్తున కంపనీలు రాబోతున్నాయని అన్నారు. డివిజన్ అభివృద్ధికి వేల కోట్లు ఖర్చు పెట్టారని అన్నారు. గతంలో మోడీ హైదరాబాద్ ఎంబి నగర్ కి వచ్చినప్పుడు తాను టీడీపీలో ఉన్నానని, నాడు రూ.560 ఉన్న గ్యాస్ ధర ఇప్పుడు రూ.1186 అయిందన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఇప్పటి వరకు 3 లక్షల ఉద్యోగాలు అమలు చేయలేదన్నారు. దేశంలో ఉన్న నల్ల ధనాన్ని వెలికి తీస ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షలు వేస్తానాన్న మోడీ ఇప్పటి వరకు వేయలేదన్నారు. పశ్చిమ నియోజకవర్గ ప్రజలు అర్హులైన కుటుంబాలకు ఇళ్ల స్థలాలు అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఉద్యమ ఊపిరి జిల్లా వరంగల్ జిల్లా అన్నారు. 25 సంవత్సరాలు క్రితం వచ్చిందే తెలంగాణ.. కానీ తెలంగాణ వస్తే జయశంకర్ సార్ చూద్దామనుకుం తెలంగాణ రాష్ట్రనికి 13 జాతీయ అవార్డులు రావడం జరిగిందన్నారు. పంజాబ్, హర్యానా రాష్ట్రంతో పోల్చుకుంటే నేడు దేశానికె అన్నం పెట్టే స్థాయికి తెలంగా అభివద్ధి చెందిందన్నారు. రాష్ట్రం వచ్చిన తర్వాత రామప్ప కు జాతీయ హోదా, వారసత్వ హోదా వచ్చిందన్నారు. ఐటి లాంటి కంపెనీలు ఏర్పడ్డాయని అన్నారు. ఉన్న ఉద్యోగాలు ఉడగొట్టిన నోళ్ల ,ఉద్యోగాలు ఇయ్యనోళ్ల ఇవాలా ఉద్యోగాల గురించి మాట్లాడుతున్నారన్నారు. 70 సంవత్సరాలు పరిపాలించిన నాయకులు తెలంగాణకు ఏమీ చేయలేదన్నారు. నిజాయితీ గా పని చేసే నాయకుడికి గుర్తింపు వస్తుందని అలాంటి వారికె అవకాశం కల్పిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు గడప గడప కు చేరవేసే వారికి భవ్యష్యత్ ఉంటుందని తెలిపారు. వరంగల్ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే విధంగా కేసీఆర్, కేటీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో దాస్యం వినయ్ భాస్కర్ చేసున్న సేవలకు గుర్తించి ఇక్కడకు రావడం జరిగిందని అన్నారు.

ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పర్ల కాపాడుకుంటామన్నారు. కొన్ని పార్టీలు మత విద్వేషాలు రెచ్చగొడుతూ ఇబ్బంది పెడుతున్నాయని, వాళ్లతో జాగ్రత్తగా ఉండాలన్నారు. పశ్చిమ నియోజకవర్గ కార్యకర్తలే తనబలం బలగం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎంఎల్‌సీ ప్రభాకర్ రావు,రాష్ట్ర రైతు రుణవిమోచన కమిటీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, కుడా చైర్మన్ సంఘం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్, పరకాల మున్సిపల్ చెర్మన్ సోదా రామకృష్ణ, మాజీ కార్పొరేటర్ శివ శంకర్, కార్పొరేటర్లు సోదా కిరణ్, గుంటి రజిత శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

- కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-చిట్యాల

క్రీడలు పరస్పర స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని క్రీడామైదానంలో 15 రోజుల నుండి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఆయన హాజరై క్రీడామైనదానంలో క్రీడాకారులతో కలిసి బ్యాటింగ్ చేశారు అనంతరం ఆయన మాట్లాడారు. చిట్యాల మండల కేంద్రంలో క్రీడలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. సీసీపీఎల్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో క్రికెట్ పోటీలు నిర్వహణ కమిటీకి నగదు బహుమతి కోసం రూ.60వేలు అందజేస్తానని ప్రకటించారు. క్రీడల్లో గొలుపొందిన విజేతలకు మొదటి, రెండవ, మూడవ బహుమతులకు అయ్యే ఖర్చు అందజేస్తానని తెలిపారు. నిర్వహణ కమిటీని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం గండ్ర సత్యనారాయణ రావుకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మధువంశీ కృష్ణ, నిర్వహణ కమిటీ అధ్యక్షులు చింతల మహేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మధువంశీ కృష్ణ, మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, ఎంపీటీసీ దెబ్బట అనిల్ క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచానికి చాటి చెప్పేలా రామప్ప చరిత్ర ఉత్సవాలు

- గిరిజన సంక్షేమ, స్త్రి శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్









నవతెలంగాణ- ములుగు

ప్రపంచానికి చాటి చెప్పేలా రామప్ప చరిత్ర ఉత్సవాలు జరుగుతున్నాయని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ,స్త్రీ శిశు సంక్షేమ మంత్రి రాథోడ్ తెలిపారు. ప్రపంచ వారసత్వ దినోత్సవ సందర్భంగా రామప్ప లో ఏర్పట్లను రాష్ట్ర గిరిజన, స్త్రీ- శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రథోడ్ మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు.ఏర్పాట్లపై అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ బైక్ ఎక్కి ఏర్పాట్లు పర్యవేక్షించారు. అనంతరం డ్రమ్స్ వాయిద్యకారుడు శివమణి మంత్రికి కొన్ని వాయిద్య ప్రత్యేకతలను వివరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రామప్ప దేవాలయంలో తొలిసారిగా ప్రపంచ వారసత్వ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. వేలాదిమంది హాజరయ్యే ఈ వేడుకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా 255 కట్టడాలు యునెస్కో వారసత్వ హోదా గుర్తింపు కోసం పోటీ పడగా రామప్ప కట్టడం యునెస్కో జాబితాలో చోటు సంపాదించుకోవడం భారతీయులందరికీ గర్వకారణం అన్నారు. యునెస్కో రామప్పకు వారసత్వ హోదా ఇవ్వడం ద్వారా ఎనిమిది వందల సంవత్సరాల నాటి రామప్ప దేవాలయానికి తగిన గుర్తింపు లభించిందన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఫుడ్ ఫెస్టివల్, ప్రముఖ సంగీత దర్శకులు ఎస్ఎస్ తమన్, డ్రమ్స్ వాయిద్యకారుడు శివమణి, సింగర్ కార్తీక్, నవీన్‌తోపాటు 300 మంది కళాకారులు కలిసి నాట్య ప్రదర్శన, వాయిలిన్ షో, లేజర్ షో నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలోజెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్, ములుగు గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య, జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లా పార్టీ కార్యాలయాన్ని పరిశీలన

ములుగు జిల్లాలో నిర్మాణంలో ఉన్న బిఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని మంత్రి సత్యవతి రాథోడ్ ములుగు జిల్లా అధ్యక్షుడు కుసుమ జగదీశ్వర్ తో కలిసి మంగళవారం పరిశీలించారు. నిర్మాణానికి సంబంధించి ఆమె పలు సూచనలు చేశారు. రానున్న పదిహేను రోజులలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా కార్యాలయ భవనం ప్రారంభోత్సవం ఉందని త్వరితగతిన పనులను పూర్తి చేయాలని జడ్పీ చైర్మన్‌కు ఆమె సూచించారు.



సేఫ్టీ పద్ధతులను అధికారుల పరిశీలన

నవతెలంగాణ-గణపురం

మండలంలోని ఉసిరి ప్రాజెక్టులో సేఫ్టీ పద్దతులను మంగళవారం కేటీకే ఓసి త్రీ ప్రాజెక్టును సౌత్ రీజియన్ డిడి ఎమ్మెస్ సనత్ కుమార్ సందర్శించారు. ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో అమలు అవుతున్న సేఫ్టీ పద్దతులు పర్యవేక్షించారు. గని లోపల ప్రమాదాలు జరగకుండా ఉండడానికి పలు విధమైన రక్షణ పద్దతులను సూచించారు. ముఖ్యంగా లైట్ మోటార్ వెహికల్స్ డ్రైవర్స్ తీసుకోవాల్సిన జాగ్రత్తలు వారి డ్రైవింగ్ చేసినప్పుడు పాటించవలసిన ట్రాఫిక్ రూల్స్ ఏ విధంగా అమలు పరచాలనే దానిపై అవగాహన కల్పించారు. గని అధికారులకు పలు సూచనలు చేశారు. సూపర్వైజర్స్‌కు డ్రైవర్స్‌కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశేఖర్, ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్, గ్రూప్ సేఫ్టీ ఆఫీసర్ కుమారస్వామి, ఆఫ్ లోడింగ్ ఇన్‌చార్జి సిద్ధిరాములు, ఇంజనీర్ మోహన్ రెడ్డి, వర్క్ మెన్ ఇన్‌స్పెక్టర్ ఎం సుదర్శన్ పాల్గొన్నారు

గూడూరును మోహరించిన పోలీసులు

- అధికారుల సమక్షంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు తాళాలు
- 15 రోజుల్లోగా సమస్యను పరిష్కరిస్తాం తహసిల్దార్ పాల్ సింగ్ నాయక్







నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించి పూర్తిచేసిన 70 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సోమవారం మండలంలోని గూడూరులో పేదలు ఇండ్లకు ఉన్న తాళాలు పగులగొట్టి ఆక్రమించుకున్న విషయం తెలిసిందే. ఇండ్లను పేదలు ఆక్రమించుకోవడంతో తహసిల్దార్ భూక్య పాల్ సింగ్ నాయక్ తో పాటు పాలకుర్తి సిఐ దేవనపల్లి విశ్వేశ్వర్ అక్రమంగా స్వాధీనం చేసుకున్న చొరబాటు దారులు ఇండ్లను ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కేసులు పెట్టిన మంచిదే ఇండ్లను ఖాళీ చేయబోమని పేదలు తేల్చి చెప్పడంతో మంగళవారం తహసిల్దార్ భూక్య పాల్ సింగ్ నాయక్ పర్యవేక్షణలో పాలకుర్తి సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్ ఆధ్వర్యంలో సుమారు వందమంది పోలీసులు గూడూరు గ్రామాన్ని మోహరించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను చుట్టు ముట్టారు. ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రభుత్వమే పంపిణీ చేయాలి తప్ప అక్రమంగా చొరబడడం నేరమని అధికారులు పేదలకు చెప్పినప్పటికీ పేదలు వినకుండా ఇండ్లను ఖాళీ చేయమని మొండికేశారు. ఇండ్లను ఖాళీ చేయకుంటే కేసులు తప్పవని హెచ్చరించినప్పటికీ పేదలు అధికారుల మాటను పట్టించుకోలేదు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి చొరబడిన పేదలను బుజ్జగించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమీపంలోని రైతు వేదికలో రెవెన్యూ అధికారులు, పోలీసులు పేదలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తహసిల్దార్ భూక్య పాల్ సింగ్‌నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించిందని తెలిపారు. వీటి కోసం దరఖాస్తులు చేసుకున్న వారిలో అత్యంత పేదలను గుర్తిస్తామని, 15 రోజుల్లోగా ఇండ్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అక్రమంగా చొరబడడం అనుమతులు లేకుండా తాళాలను ధ్వంసం చేయడం నేరమని అన్నారు. సమావేశంలో అక్రమంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో చొరబడిన పేదలకు అవగాహన కల్పించడంతో ఇండ్లను ఖాళీ చేసేందుకు ఒప్పుకున్నారని తెలిపారు. పేదలు ఆక్రమించుకున్న ఇండ్లను ఖాళీ చేసేందుకు సుముఖత వ్యక్తం చేయడంతో 70 ఇండ్లకు తహసిల్దార్ పాల్ సింగ్ నాయక్ తన సిబ్బందితో తాళాలు వేయించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి, దేవరుప్పుల, వర్ధన్నపేట, రాయపర్తి ఎస్సైలు తాళ్ల శ్రీకాంత్, యాకూబ్ హుస్సేన్, మునావత్ రమేష్ నాయక్, రామారావు, బండి రాజు తో పాటు రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

15 రోజుల్లో సమస్య పరిష్కరించకుంటే మళ్లీ చొరబడతాం

గూడూరులో నిర్మించిన 70 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణాలు పూర్తయి రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ ప్రభుత్వం అర్హులైన పేదలకు అందించక పోవడంతో సోమవారం స్వాధీనం చేసుకున్నామని పేదలు తెలిపారు. అర్హులైన పేదలను గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని తహసిల్దార్ హామీ ఇచ్చారని 15 రోజుల్లోగా సమస్య పరిష్కరించకుంటే మళ్లీ చొరబడతామని పేదలు తెలిపారు.

అనునిత్యం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





విద్యుద్ఘాతంతో యువకుడు మృతి

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని తొండ్యాల లక్ష్మీపురంకు చెందిన కుడుముల నర్సింహారావు(38) ఇంట్లో విద్యుత్ మరమ్మతు చేస్తుండగా విద్యుద్ఘాతంతో స్పహకోల్పోయాడు. గా కుటుంబ సభ్యులు గమనించి మంగపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించి వైద్యమందిస్తుండగా మంగళవారం మధ్యాహ్నం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నర్సింహారావు మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.



సర్పంచ్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ- ములుగు

జిల్లాలోని ములుగు మండలం కాసిం దేవి పేట గ్రామ పరిధి రాంనగర్ తండాలో బట్టు సమ్మక్క ఇటీవల మృతిచెందింది. బాధిత కుటుంబాన్ని కాసిందేవి పేట సర్పంచ్ అహ్మద్ పాషా మంగళ వారం పరామర్శించి ఆర్థిక సహాయంగా 50 కిలోల బియ్యం, రూ.3 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ రాములు లావుడియా వినోద్, అజ్మీర రాజు, లావుడియా శ్రీను స్వేరో, ములుగు జిల్లా కోఆర్డినేటర్ గుండాల రఘు, మర్రి ఐలమల్లు, ఉండబోయి రమేష్, కత్తుల అశోక్, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రంజాన్ కానుకలు పంపిణీ..

నవతెలంగాణ-మహాదేవపూర్

ఎంపీపీ బీ రాణీబాయి రామారావు అధ్వర్యంలో మంగళ వారం తహసిల్దారు కార్యాలయంలో ముస్లిం మైనార్టీలకు రంజాన్ పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పంపిన రంజాన్ కానుకలు మహాదేవపూర్ లోని 400 మంది ముస్లిం మైనార్టీలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కృష్ణ, మండల ఉపాధ్యక్షులు పుష్పలత లక్ష్మారెడ్డి, ఎంపీటీసీ చల్ల రమణ తిరుపతి రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మసూద్ బొమ్మపూర్, సర్పంచ్ పద్మ రవీందర్ రెడ్డి రైతు బంధు అధ్యక్షులు బి.లక్ష్మారెడ్డి, మందరగిరి దేవస్థానం మాజీ చైర్మన్ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.



జెడ్పీటీసీ, ఎంపీడీఓ ఆధ్వర్యంలో...

నవతెలంగాణ-వాజేడు

రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కానుకలు పంపిణీ చేస్తోంది. ఇందులో భాగంగా వాజేడు మండలం ఎంపీడీఓ కార్యాలయంలో జడ్పీటీసీ తల్లడి పుష్పలత, ఎంపీడీఓ విజయ ఆధ్వర్యంలో ముస్లింలకు గిఫ్ట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల గిర్దావర్ కిసరి రాజు, జూనియర్ సహాయకులు సిహెచ్ కిరణ్, గ్రామ రెవెన్యూ సహాయకులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె

నవతెలంగాణ-మహాదేవపూర్

వివోఏ నిరవధిక సమ్మెలో భాగంగా రెండవ రోజు మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద మంగళవారం మండల నాయకులు సమ్మెలో పాల్గొన్నారు. వీఓఏల డిమాండ్లు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగించడం జరుగుతుందని యూనియన్ నాయకులు చంద్రశేఖర్, సజన్, శ్రీశైలం, రాజన్న, ప్రమీల తెలిపారు. కార్యక్రమంలో జయశంకర్ జిల్లాలోన వీఓలు అందరు పాల్గొన్నారు.



సీఎన్ఆర్, ఎంపీపీ విరాళం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో శ్రీ రామ ఆంజనేయ కళా బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ కుషలవ యాజ్ఞగాన నాటిక కళా ప్రదర్శనకు ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్ల నారాయణ రెడ్డి, ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు హాజరై నాటిక కళా ప్రదర్శన ప్రారంభించారు. అనంతరం కళా బృందానికి రూ.5వేల విరాళం అందించారు. కళా బృందం, ప్రజా ప్రతినిధులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత కళాకారులు కళకు జీవం పోస్తున్నారని తెలిపారు.ఈ ప్రదర్శనను తిలకించడానికి అధిక సంఖ్యలో సందర్శకులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-గణపురం

నిరుపేదలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గణపురం మండలానికి చెందిన 68 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి, కళ్యాణ లక్ష్మి, షాదీముభారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో రూ.68,07,888 విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీముభారక్ చెక్కులు, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 2,10,500 విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నారగాని దేవేందర్‌గౌడ్, నడిపెల్లి మధుసూదన్ రావు, పొట్ల నగేష్, పోతుల ఆగమ్మ, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్‌గౌడ్, సుధర్మ మలహ్రావు, చెన్నూరి రమాదేవి మధుకర్, మహిళా అధ్యక్షురాలు రజిత, మోతే కరుణాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ తోనే మహిళా సాధికారత సాధ్యం : ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ- ములుగు

కాంగ్రెస్ తోనే మహిళా సాధికార సాధ్యమని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో మహిళా కాంగ్రెస్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం మహిళా కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షురాలు కొమురం ధనలక్ష్మి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే సీతక్క హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో 9 ఏండ్లుగా రోజురోజుకు మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు, దాడులు పెరుగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనను పూర్తిగా గాలికి వదిలేసి, నిత్యం రాజకీయ ఎత్తుగడల మీద కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు. ఎన్ని చట్టాలు తెచ్చినా మహిళలపై రోజురోజుకూ దాడులు పెరుగుతున్నాయని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పాలనలో నిత్యవసర ధరలు ఆకాశాన్నంటాయన్నారు. కాంగ్రెస్ హాయంలో రూ.400 ఉన్న గ్యాస్ సిలిండర్ రూ.1250 అయిందని, నూనె,పప్పు,ఉప్పు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడంతో పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని,, ప్రతి పేదవాడికి 5 లక్షలతో ఇండ్లు కట్టిస్తామని, గ్యాస్ సిలిండర్ రూ.500 కే ఇస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి,మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి బండి శ్రీనివాస్ నల్లెల భరత్ కుమార్, రాసు పూత్ సీతారాం నాయక్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్ ఎస్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి, తో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



దుద్దిళ్ల కుటుంబాన్ని నమ్మి మోసపోతున్నారు : పుట్ట మధు

నవతెలంగాణ- కాటారం

ప్రతి ఎన్నికల్లో దుద్దిళ్ల కుటుంబానికి మెజార్టీ ఇస్తుంటే వాళ్లు మేడలు కట్టుకున్నారే కానీ పేదల మేలు కోరుకోవడం లేదని బీఆర్ఎస్ మంథని ఇన్‌చార్జి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. కాటారం మండలం దామరకుంట గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పుట్ట మధుకర్ మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో 40 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం అన్నారు. దామరకుంట గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల సొంతింటి కల నెరవేర్చాలని ఆలోచనతో 29 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. తండ్రి ఆశయాల కోసమే రాజకీయాలకు వచ్చానని పదేపదే చెబుతున్న ఎమ్మెల్యే తండ్రి ఆశయాలు ఏంటో చెప్పాలని అన్నారు. తండ్రి అధికారంలో ఉన్నప్పుడు కాటారం మండలంలో హత్య రాజకీయాలు చేయలేదని విమర్శించారు. పేదోడు ఎప్పటికీ పూరి గుడిసెల్లో ఉండాలన్నదే తండ్రి ఆశయమని ఎద్దేవా చేశారు. ప్రతి ఎన్నికల్లో దుద్దిళ్ల కుటుంబానికి ఓట్లు వేసి అందలమెక్కిస్తూ కాటారం ప్రజలు మాత్రం పూరి గుడిసెల్లోనే ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని చెబుతున్న ఎమ్మెల్యే ఒక దళిత బిడ్డ జడ్పీ చైర్మన్‌గా ఉందని జెడ్పీ మీటింగ్‌లకు హాజరు కావడం లేదన్నారు. ఇదేనా అంబేద్కర్ ఆశయమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, రైతుబంధు అధ్యక్షుడు కొడుకుల రాజబాపు, ఎంపిటిసి బాసాని రవి, సబ్ డివిజన్ యూత్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కిరణ్, సోషల్ మీడియా ఇంచార్జ్ వంగల రాజేంద్ర చారి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ విఠల్, రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు



ఘనంగా జెడ్పీ చైర్‌పర్సన్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - కాటారం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో మంగళవారం భూపాలపల్లి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిని జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎంపీటీసీ తోట జనార్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్పీ చైర్‌పర్సన్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రానున్న రోజుల్లో రాజకీయాల్లో ఉన్నంత పదవులను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ మండలాధ్యక్షుడు కిరణ్, మండల ప్రధాన కార్యదర్శిలు జోడు శ్రీనివాస్, కొండగొర్ల వెంకట్ స్వామి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పంతకాని సడవలి, మహిళ నాయకురాలు లక్ష్మి చౌదరి, సంతోష్, రాజబాబు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జక్కు శ్రీహర్షిణిరాకేష్‌కు జన్మ దిన శుభాకాంక్షలు

నవతెలంగాణ -మహాముత్తారం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా చైర్‌పర్సన్ జక్కు శ్రీ హర్షిణి -రాకేష్ జన్మదినం సందర్భంగా భూపాలపల్లి లోని వారి క్యాంపు కార్యాలయంలో వారిని మహాముత్తారం పీఏసీఎస్ వైస్ చైర్మన్ వెల్మరెడ్డి అనిల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మీనాజిపేట బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ముడెత్తుల రవిందర్, నాగారం గ్రామ సీనియర్ నాయకులు మెట్టు రవిందర్ రెడ్డి, నాయకులు ఒంటెల రవిందర్ రెడ్డి, లక్ష్మన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రలో స్వీట్లు పంపిణీ

జయశంకర్ భూపాలపల్లి జెడ్పి చైర్‌పర్సన్ జక్కు హర్షిని జన్మదినం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలె కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మాజీ జెడ్పీటీసీ మందల రాజిరెడ్డి, కాటారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాధారపు స్వామి, ఎంపీటీసీ శ్రీపతి సురేష్ కొర్లకుంట సర్పంచ్ నవీన్ గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు బొబ్బిలి వెంకటయ్య, మండల బి ఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు జాటోత్ జైపాల్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ లింగమల్ల చిన్న రాజయ్య, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు వావిల చంద్రయ్య, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి మేడిపల్లి సతీష్, రామగిరి దుర్గయ్య, బొబ్బిలి వినోద్ కుమార్, పసుల నరేష్, అధికారులు పాల్గొన్నారు.

కాళేశ్వరం ముక్తీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షినీరాకేష్ జన్మదినం సందర్భంగా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వర ముక్తీశ్వర ఆలయంలోఆలయ ధర్మకర్త కుంభం పద ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సేవలో దూసుకెళ్తున్న చైర్‌పర్సన్ రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.

గిరిజన యూనివర్సిటీ తరగతులు ప్రారంభించాలి

- జేఏసీ జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతిగౌడ్

నవతెలంగాణ- ములుగు



గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుతోపాటు ములుగు జిల్లా కేంద్రంలో బస్సు డిపో ఏర్పాటు చేయాలని జేఏసీ జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతిగౌడ్ కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గట్టమ్మ వద్ద ప్రభుత్వ అతిథి గృహంలో గిరిజన సంక్షేమ శాఖ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్‌తో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గట్టమ్మ వద్ద స్థల సేకరణ పూర్తి అయినదని, రైతులకు కూడా నష్టపరిహారం ఇచ్చినట్లు తెలిపారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. విభజన చట్టంలో గట్టమ్మ వద్ద ములుగు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఇంత వరకు ఏర్పాటు చేయలేదని అన్నారు. వైటిసి భవనంలో తాత్కాలికంగా తరగతులు ప్రారంభించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లాలో తరగతులు ప్రారంభమయ్యాయని, మొదటి సెమిస్టర్ పరీక్ష కూడా పూర్తయిందన్నారు. వెంటనే ములుగు జిల్లా కేంద్రంలో గట్టమ్మ వద్ద గిరిజన యూనివర్సిటీ పనులు ప్రారంభించాలని, ములుగు జిల్లాలోని వైటిసి భవనం జాకారంలో తరగతులు ప్రారంభించాలని కోరారు. ములుగు జిల్లా కేంద్రంలో బస్సు డిపో ఏర్పాటు చేస్తానని కేసీఆర్ ఇచ్చిన హామీ గురించి మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో గడ్డం క్రాంతి కుమార్, ములుగు జిల్లా జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లయ్యకు అస్వస్థత

నవతెలంగాణ -తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దుండుగుల మల్లయ్య, పార్టీ నాయకుడు సిద్ధబోయిన వసంతరావు అస్వస్థతకు గురై మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో చికత్స పొందుతున్నారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని అత్యున్నత సమావేశానికి హాజరు కాలేకపోయారు. వారం రోజుల నుండి మండలంలో విస్తృతంగా కార్యకర్తలను కలవడం, సమావేశాలు నిర్వహించడంతో అస్వస్థకు గురయ్యారు. పార్టీ శ్రేణులు, అతని అనుచరులు కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేర్పించారు. పీహెచ్‌ఈ వైద్య అధికారి చిరంజీవి పర్యవేక్షణలో వైద్యం అందించారు. బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రజనీకర్ రెడ్డి, ఉపసర్పంచ్ ఇంద్రారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ లింగ చారి, జైపాల్ రెడ్డి, గుర్రాల రవి, రఘుపతి వెంట ఉండి వైద్యం చేయిం చారు. త్వరగా వారు కోలుకోవాలని పార్టీ శ్రేణులు కోరారు.

నిరుపేదలకు అపర సంజీవని సీఎంఆర్ఎఫ్

నవతెలంగాణ-గోవిందరావుపేట



నిరుపేద ప్రజల ఆరోగ్యం కొరకు రూపొందించిన అపర సంజీవని సీఎంఆర్ఎఫ్ అని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సురపనేని సాయికుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని పస్రా గ్రామంలో లబ్ధిదారుడు సూడి శ్రీనివాసరెడ్డికి రూ.35వేల విలువైన సీఎంఆర్ చెక్కును గ్రామ కమిటీ అధ్యక్షులు తాటికొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అందజేశారు. తీవ్ర అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎల్ఓసి అందించి ఆదుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహనాయక్, మీడియా కన్వీనర్ పథ్వీరాజ్ ఉట్ల, తొలి మలిదశ ఉద్యమకారుడు సీనియర్ నాయకులు అజ్మీర సురేష్, సింగిల్ విండో డైరెక్టర్ కోమటిరెడ్డి సమ్మిరెడ్డి, పసర ప్రధాన కార్యదర్శి సూడి సతీష్, బండి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

108 సిబ్బంది సిద్ధంగా ఉండాలి : జిల్లా కోఆర్డినేటర్

నవతెలంగాణ-మంగపేట



మండలంలో సంచరించే 108, 102 వాహనాల సిబ్బంది ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని 108, 102 వాహనాల జిల్లా కో ఆర్డినేటర్ మెరుగు నరేష్ అన్నారు. మంగళవారం మంగపేట ప్రాథమిక ఆస్పతి ఆవరణలో 108, 102 వాహనాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలు, సిబ్బంది పని తీరును పరిశీలించి విధుల్లో ఎదురయ్యే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేసవి తీవ్రత ఎక్కువగా ఉండడంతో వడదెబ్బ కేసులు ఎక్కువ వచ్చే అవకాశాలుం టాయని ప్రజలకు ప్రథమ చికిత్స అందజేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు. వాహనాలను అందులోని పరికరాల ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ మంచి కండిషన్ లో ఉంచుకోవాలన్నారు. కేసుల విషయంలో సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందజేశారు.

తరలిన బీఆర్ఎస్ కార్యకర్తలు

నవతెలంగాణ-మంగపేట



జిల్లా కేంద్రంలో జరిగే బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశానికి శ్రీరామకృష్ణ సేవా ట్రస్టు వ్యవస్థాపక అద్యక్షుడు బాడిశ నాగ రమేష్‌తో కలిసి పార్టీ కార్యకర్తలు, యువకులు భారీగా తరలివెల్లారు. మంగళవారం మండలంలోని రాజుపేట, రమణక్కపేట, మంగపేట, కమలాపురం గ్రామాలకు చెందిన ట్రస్టు సభ్యులతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. కొంత కాలంగా నాగ రమేష్ ట్రస్టు ఏర్పాటు చేసి పార్టీలకు అతీతంగా జిల్లా వ్యాప్తంగా తిరుగుతూ సామాజిక, ఆర్థిక సేవలను ప్రజలకు అందిస్తున్నారు. ఈ క్రమంలో నాగ రమేష్ జిల్లా కేంద్రంలో జరిగే బీఆర్ఎస్ పార్టీ విస్తత స్థాయి కార్యకర్తల సమావేశానికి భారీగా తన అనుచరులతో వాహనాల్లో బయలుదేరడం చర్చనీయాంశమైంది. నాగ రమేష్ బీఆర్ఎస్‌లో చేరి ములుగు ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నారనే ప్రచారం జోరందుకుంది. ఇప్పటికే ములుగు టికెట్ ఆశిస్తున్న వారికి నాగ రమేష్ చేరిక మింగుడుపడేలా లేదని ప్రచారం జరుగుతున్నా రానున్న రోజుల్లో ఏం జరుగుతుందో వేచి చూడాలి.



'కంటి వెలుగు'ను డీఎంహెచ్ఓ సందర్శన

నవతెలంగాణ- ములుగు

రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి బండారుపల్లిలో నిర్వహిస్తున్న కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ముగింపు రోజు మంగళవారం డీఎంహెచ్ఓ అప్పయ్య తనిఖీ చేశారు. మొత్తం 18 సంవత్సరాలు పైబడిన వారు 1561 లక్ష్యం కాగా 1469మందిక కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 289 మందికి ప్రెస్క్రిప్షన్ గ్లాసెస్ ఆర్డర్ చేశారు. 168 మందికి రీడింగ్ గ్లాసెస్ పంపిణీ చేశారు. అలాగే జీవంతరావుపల్లి గ్రామంలో కంటివెలుగు నిర్వహించడం జరుగుతుందని, గ్రామప్రజలకు సమాచారం చేరవేయాలన్నారు. శిబిరంలో నిర్వహిస్తున్న రికార్డులన్నింటినీ పరిశీలించారు. క్యాంపునకు వచ్చిన ప్రతి ఒక్కరికి నాణ్యమైన పరీక్ష నిర్వహించాలని దగ్గరచూపు ఉంటే వెంటనే రీడింగ్ గ్లాసెస్ ఇవ్వాలని, ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ కోసం ఆర్డర్ చేసి వచ్చిన వెనువెంటనే వారికి అందజేయాలని తెలిపారు, అర్హులందరు కంటి వెలుగు వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. వైద్యాధికారి ప్రేమ్ సింగ్, ఏఎన్ఎంలు ఉష, సత్యనారాయణమ్మ, పూర్ణ చందర్ ఆటోమేట్రిస్టు, సిబ్బంది పాల్గొన్నారు.



కేసీఆర్ ప్రభుత్వం వెంటనే దిగిపోవాలి

- బీఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షుడు శనిగిరం నరేష్‌కుమార్

నవతెలంగాణ - ములుగు

నేడు హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద నిరుద్యోగుల గోస - అఖిల పక్ష భరోసా నిరసన దీక్షకు మద్దతుగా బీఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షుడు శనిగరపు నరేష్ కుమార్ అధ్వర్యంలో మంగళవారం జిల్లా నాయకులు తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శనిగిరం నరేష్ కుమార్ మాట్లాడుతూ నిరుద్యోగుల గోస పట్టని కేసీఆర్ ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని, టీఎస్పీఎస్ ఈ చైర్మన్, సెక్రెటరీ, కమీషన్ సభ్యుల నిర్లక్ష్యంతో 30 లక్షల మంది నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. ఈ సంఘటన లో ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని, వారిని కాపాడటానికి కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని, ఇంత వరకు ఎందుకు కమీషన్ చైర్మన్‌ను తొలగించటం లేదని ప్రశ్నించారు. నూతన సభ్యులతో బోర్డు, కమిషన్ ఏర్పాటు చేయకుండా, తాత్సారం చేయడం అంటే, ప్రభుత్వానికి ఉద్యోగాలు నియమించే ఆలోచన లేదని తెలుస్తుందని,వెంటనే సీబీఐ తో విచారణ చేపట్టాలన్నారు. పరీక్ష రాసిన ప్రతీ ఒక్కరికీ లక్ష రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి మైస సతీశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాడపాక రాజశేఖర్ వర్మ, అసెంబ్లీ ఇన్చార్జి పసులాది ముఖేష్, అసెంబ్లీ అధ్యక్షుడు ఎంపెల్లి వీరస్వామి, మండల అధ్యక్షుడు చాగంటి రమేష్, పట్టణ అధ్యక్షులు వెల్పుగొండ రఘువీర్ , మండల నాయకులు ప్రశాంత్ లు పాల్గొన్నారు.



బాలలు పనిలో కాదు బడిలో ఉండాలి

- చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సునీల్

నవతెలంగాణ-చిట్యాల

బాలలు పనిలో కాదు బడిలో ఉండాలని చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సునీల్ అన్నారు. మంగళవారం బాలల హక్కుల రక్షణ, వారి సమస్యల పరిష్కారం పై చైల్డ్ లైన్ మండల ఇన్‌చార్జి భాస్కర్ ఆధ్వర్యంలో జడల పేట గ్రామ పంచాయతీ పరిధి భీషనగర్ గ్రామంలో మండల స్టేక్ హోల్డర్లకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో సునిల్ పాల్గొని మాట్లాడారు. మండలంలో బాలల హక్కుల రక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. బడి మానేసిన బాలలు, వీధి బాలలు, అనాధ బాలలు, నిరాధారణకు గురైన బాలల సమాచారాన్ని చైల్డ్ లైన్ 1098కు అందించాలన్నారు. గ్రామాల్లో బాల్య వివాహాలు అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా బాలల హక్కుల రక్షణలో చైల్డ్ లైన్ 24 గంటలు పని చేస్తున్నదన్నారు. బాలల సమస్యలు లేని మండలంగా చిట్యాల మండలాన్ని తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రత్నాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి మానస చైల్డ్ టీమ్ మెంబర్ ప్రవీణ్ కుమార్, అంగన్వాడీ టీచర్స్, ఆశ తదితరులు పాల్గొన్నారు.



ఐకేపీ వీఓఏల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఐకేపీ వీఓల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలంలోని అన్ని గ్రామాల సమాఖ్య వీఓఏలు మంగళవారం అక్కల ప్రమిలా అధ్యక్షతన నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనేక సంవత్సరాలుగా తమకు తక్కువ వేతనాలు ఇచ్చి వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .గౌరవ వేతనం వద్దని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సాధారణ బీమా రూ.10 లక్షలు, ఆరోగ్య బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల వేతనాలు వ్యక్తిగత ఖాతాల్లో వేయాలని, సెర్ప్ నుంచి గుర్తించి కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



ఎడపల్లి జీపీని ఎంపీడీవో సందర్శన

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం ఎడపల్లి గ్రామపంచాయతీని ఎంపీడీవో రవీంద్రనాథ్ మంగళవారం సందర్శించి గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద ఏర్పాటుచేసిన వన నర్సరీని సందర్శించి ఫీల్డ్ అసిస్టెంట్‌కు, పంచాయతీ కార్యదర్శికి తగు సూచనలు జారీ చేశారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందున తప్పనిసరిగా ప్రతిరోజు ఉదయం సాయంత్రం వన సేవకుల ద్వారా మొక్కలకు నీటిని పట్టించాలని ఆదేశించారు. వారి వెంట ఉపాధి హామీ ఏపీఓ రమేష్ , పంచాయతీ కార్యదర్శి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్‌లోని కేఎల్ఎన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి హాజరైనమంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను మంగళవారం బీఆర్ఎస్‌నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో పార్టీ 66వ డివిజన్‌యూత్ అధ్యక్షుడు వల్లాల శ్రీకాంత్‌గౌడ్, జైగౌడ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిర్ర సుమన్‌గౌడ్, జైగౌడ సంఘం నాయకులు బొమ్మెరవంశీగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, తదితరులున్నారు.



నవతెలంగాణ

3

హనుమకొండ, వరంగల్

బుధవారం 19 ఏప్రిల్ 2023





మార్కెట్ వేలంపాట సమయాల్లో మార్పులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎండల తీవ్రత దృశ్య రైతులు, గుమస్తాలు, హమాలీ కార్మికుల ఆరోగ్య శ్రేయస్సు కోసం నేటి నుండి (బుధవారం) వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో నిర్వహించు వేలంపాట సమయాలను మార్పు చేస్తున్నట్లు ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దిడ్డి భాగ్యలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రేయిన్ మార్కెట్ గుమస్తాల సంఘం, చాంబర్‌ఆఫ్‌కామర్స్ అండ్ ఇండస్ట్రీ విజ్ఞప్తి మేరకు నేటి నుండి మిర్చి ఉదయం 7:05 గంటలకు, పత్తి ఉదయం 8:05 గంటలకు, పల్లి ఉదయం 8:15 గంటలకు, పసుపు ఉదయం 8:30 గంటలకు, ధాన్యం, అపరాలు ఉదయం 8:45 గంటలకు వేలం పాటలు నిర్వహిస్తామని తెలిపారు. కాబట్టి ఈ విషయాన్ని రైతులు, వ్యాపారులు గమనించాలని కోరారు.

సక్రమ నీటి సరఫరాకు చర్యలు : మేయర్

నవతెలంగాణ-వరంగల్



నీటి సరఫరా సక్రమంగా జరిగేందుకు చర్యలు చేపట్టాలని మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోని 13 నీటి రిజర్వాయర్‌లకు నీటిసరఫరా జరిగే ధర్మసాగర్ నుండి వచ్చే 60 ఎంఎల్‌డీ ప్రధాన పైపు లైన్ లపై గల స్లుయిస్ వాల్వు లను బట్టుపల్లి క్రాసింగ్ అమ్మవారిపేట, పెరుకావాడ, రంగయ్య జంక్షన్ వద్ద మేయర్ మంగళ వారం క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థ వంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నీటి సరఫరాలో నిర్లక్ష్యం లేకుండా చిత్తశుద్ధితో పని చేయాలని, జవాబుదారీత నంతో వ్యవహరిస్తూ నిర్దేశిత షెడ్యూలు ప్రకారం రిజర్వాయర్‌లను నింపడంతో పాటు నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని, ఇందుకోసం రిజిష్టర్‌లో ప్రతి రోజు నీటి విడుదల సంబంధిత సమాచారాన్ని నమోదు చేయాలని, ఇంజ నీరింగ్ అధికారులు నిరంతరం పర్య వేక్షణ చేయా లని అన్నారు.అసిస్టెంట్ ఇంజనీర్లు వాల్వ్ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కరీంబాద్ , సుభాష్ నగర్ ఓ హెచ్ ఎస్ఆర్‌ల పరిధిలో మంచి నీటి సరఫరా జరగడం లేదని ఆ ప్రాంత వాసులు ఫిర్యాదులు చేస్తున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాలకు నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అండర్ రైల్వే జోన్ పరిధిలో ప్రాంతంలో గతంలో ప్రతిరోజు నీటి సరఫరా జరిగేదని, ప్రతిరోజు ధర్మసాగర్ ప్రధాన పైపులైన్ నుండి 60 ఎంఎల్‌డి నీటి సరఫరా జరుగుతున్నపటికి, ఆపరేటింగ్ నిర్వహణ లోపంవల్ల అండర్ రైల్వే జోన్ పరిధిలోగల వాటర్ ట్యాంకులు సక్రమంగా నింపకపోవడం వల్ల ప్రతి రోజు సరఫరా జరగడం లేదని, వాల్వ్ ఆపరేటింగ్ పై ప్రత్యేక దృష్టి సారించి అన్ని ట్యాంక్‌లు నింపేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భద్రకాళి బండ్ సమీపంలో గల గాయత్రిమాత ఆలయ సమీపంలో గల నీటి రిజర్వాయర్ కు గతంలో మాదిరిగా దేశాయిపేట ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ నుండి నీటి సరఫరా జరిగేలా చూడాలని మేయర్ అధికారు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీనివా స్, డిఈలు సంతోష్ బాబు, నరేందర్, రవి కిరణ్, ఏఈలు వెంకటేశ్వర్లు, మోజామిల్, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

నవతెలంగాణ-చెన్నారావుపేట



ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయని వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులను అధికసంఖ్యలో నమోదు చేసే విధంగా ఉపాధ్యాయులు పనిచేయాలని, నోడల్ ఆఫీసర్ ఉంద్రాతి సుజన్‌తేజ అన్నారు. మండల పరిధిలోని ఖాదర్ పేట ప్రాథమిక పాఠశాల,హైస్కూల్ పాపయ్యపేట ప్రాథమిక పాఠశాల,అమతండా ప్రాథమిక పాఠశాలలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్శన లో మన ఊరు మన బడి అభివద్ధి పనులు ను పూర్తిగా పరిశీలించారు. ఈ పరిశీలనలో ఖాదర్ పేట ప్రాథమిక పాఠశాల మన ఊరు మన బడి పాఠశాలలో ప్రారంభించడానికి సిద్ధం అయిందన్నారు. మిగిలినపాఠశాలలో పనులు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే పాఠశాలలో మధ్యాహ్న భోజనం ను,విద్యార్థులు పరీక్షలు రాస్తున్న తీరును ఉపాధ్యాయుల,విద్యార్థుల హాజరురిజిస్టర్‌లు, మనఊరు-మనబడి అభివద్ధి పనుల రికార్డులను పరిశీలించారు. మన ఊరు మన బడి పాఠశాలలు కార్పొరేట్ స్థాయిలో అభివద్ధి చెందాలని తెలిపారు.

ఈనెల 24న ప్రతి పాఠశాలలో పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించి విద్యార్థులుకు ప్రోగ్రెస్ రికార్డులను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చంద్రకళ, కట్టస్వామి, కుమారస్వామి, కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు ఉమా శంకర్, వెంకటేశ్వర్లు, శ్యామ్ సుందర్, వెంకన్న, సీఆర్పీ సంపత్, ఎస్ఎంసి చైర్మన్ యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే పేదల సంక్షేమం, అభివృద్ధి

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే చల్లా

నవతెలంగాణ-దామెర



ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే పేదల సంక్షేమం అభివద్ధి సాధ్యమని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా దామెర మండలంలోని ముత్యాలపల్లి, తక్కలపాడు,ఊరుగొండ, దామెర గ్రామాల ముఖ్య నాయకులతో పరకాల ఎమ్మెల్యే కాంపు కార్యాలయంలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ విజన్‌తోనే రాష్ట్రంలో నీళ్ల, నిధులు, నియామకాలు సాధ్యమయ్యాయి అని తెలంగాణ రాకముందు తెలంగాణ వచ్చిన తర్వాత జరిగిన అభివద్ధిని ప్రజలు గమనించాలని ముఖ్యంగా యువత గమనించాలని కోరారు.పార్టీని మరింత బలోపేతం చేయడానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆయన అన్నారు బీఆర్ఎస్ ప్రభు త్వం చేస్తున్న సంక్షేమఅభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాగితాల శంకర్, వైస్ ఎంపీపీ జాకీర్ ఆలీ, ముదిగొండ కృష్ణమూర్తి, శంకర్, దాడి రమేష్, జన్ను మల్లయ్య, ఇంగే బాబురావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ లో చేరిన పలు పార్టీల కార్యకర్తలు

బీఆర్ఎస్‌లోకి వలసల జోరు కొనసాగుతోంది. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్, బీజేపీల నాయకులు మంగళవారం పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేచల్లా ధర్మారెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారిలో బండి రాజు, ఎండి.సోయల్, పోతుల చంద్రమౌళి, ముప్పిడి మొగిలి, దామెర కిరణ్ ,వడ్డేపల్లి సిరంజీవిటీ దామెర రాజు, మధు తదితర యువకులు పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పోలం కపాకర్‌రెడ్డి, బిల్ల రమణారెడ్డి, గరిగే కృష్ణమూర్తి,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీలో అవినీతిని నియంత్రించాలి

జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధు



నవతెలంగాణ-నర్సంపేట

గొర్రెల పంపిణీ పథకంలో అమలులో అవినీతిని నియంత్రించాలని గొర్రెలు, మేకల పెంపకదారుల సంఘం జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ కోరారు. మంగళవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గొల పంపిణీ పథకంలో అవినీతి చోటుచేసుకుంటుందన్నారు. కడప, చిత్తూరు, కర్ణాటక నుంచి కొనుగోలు చేయాలని నిర్ణయించిందని దీనివల్ల ఎండ తీవ్రతకు ప్రయాణంలో గొర్రెలు మరణించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. లబ్ధిదారులు తమకునచ్చిన చోటనే కొనుగోలు చేసే అవకాశం ఇవ్వాలన్నారు. లేకపోతే గొర్రెలు బదులు నగదు బదిలీ ద్వారా అమలు చేయాలన్నారు.

ఈ పథకం అమలకు గ్రౌండింగ్ కమిటీలో పశువైద్యాధికారులు ఉండాలని, కుల ధృవీకరణ పత్రాలకు బదులు సొసైటీ అధ్యక్షుల సంతకాలతో అవకాశం కల్పించాలన్నారు.దీనిపై ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్పందిస్తూ గొర్రెల పంపిణీ కార్యక్రమంలో అవినీతికి తావులేకుండా అమలు చే యాడానికి సమస్యలపై సీఎం కేసీఆర్, మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చే స్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ గౌరవ అధ్యక్షులు చల్ల మల్ల య్య, జిల్లా సహాయ కార్యదర్శి కుండె లింగస్వామి, ఖానాపురం సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కాసా ప్రవీణ్ కుమార్, బొడ్డు రవి, జక్కుల మల్లేష్, నాంచారి కుమారస్వామి, జక్క రవి, మజ్జిగ రాంబాబు, బలిక లింగన్న, కంచ ఐలయ్య, నిమ్మల శ్రీనివాస్, నానబోయిన సుమన్, బోళ్ల భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే కేసులు తప్పవు



బాలల పరిరక్షణలో కమిటీల పాత్ర ప్రధానమైనది

బాలల స్నేహపూర్వక జిల్లాగా మార్చాలని పిలుపు

పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

బాల్య వివాహాలను ప్రోత్సహించినట్లు తన దృష్టికి వచ్చినట్లయితే తనే కేసులు పెట్టిస్తానని పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం రోజున హనుమకొండ వడ్డేపల్లిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో హనుమకొండ, వరంగల్ జిల్లాలకు చెందిన ఎంపీపీలు, సర్పంచ్‌లకు బాలల పరిరక్షణ కమిటీ విధి విధానాలు అంశంపై జిల్లాస్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సు కమిషన్ సభ్యులు కే.శోభారాణి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ చిన్నచిన్న సాకులతో, ఆర్థిక లేమి కారణంతో ముక్కు పచ్చలారని పిల్లలకు పెళ్లిళ్లు చేసి వారి భవిష్యత్ జీవితాన్ని నాశనం చేస్తున్నారని, ఇలాంటి హేయమైన, చట్టవిరుద్ధమైన కార్యక్రమాలకు పాల్పడవద్దని, పిల్లలకు విద్యను ఆయుధంగా అందించి వారికి దిశా నిర్దేశనం చేయాలని పిలుపునిచ్చారు, బాల్యవివాహాలను ప్రోత్సహించిన, బాల్య వివాహాలను జరిపిన సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని సంబంధిత బాల్య వివాహ నిరోధక అధికారులకు సూచించారు.

అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ గురుకులపాఠశాల ద్వారా పేద పిల్లలకు ఉచిత గురుకుల విద్యను అందించి కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా విద్యనందిస్తుందని, సంక్షేమ గురుకుల పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి ఉన్నత చదువులు చదివించాలని ఆకాంక్షించారు. గ్రామస్థాయిలో రక్షణ సంరక్షణ అవసరమున్న పిల్లలను గుర్తించి వారిసమస్యల పరిష్కారం కోసం కమిటీలు కృషి చేయాలని, బాలల హక్కుల పరిరక్షణలో కమిటీలు క్రియాశీలకంగా, బాధ్యతాయుతంగా, పారదర్శకంగా పనిచేయాలని అప్పుడే బాలల రక్షణ సంరక్షణ సాధ్యపడుతుందని హితవు పలికారు. పిల్లలు సామాజిక మాధ్యమాల ప్రభావాలకు లోను కాకుండా ప్రతీతల్లి తండ్రి జాగ్రత్తలు తీసుకోవాలని, కుటుంబ వ్యవస్థ ప్రధానమని ఆశించిన మార్పు రావాలంటే అది కుటుంబం నుండే రావాలని అన్నారు. సభ్యతసంస్కారం చిన్ననాటి నుండే అలవర్చుకున్న పిల్లలు వారి భవిష్యత్తు దిశా నిర్దేశం చేసుకుంటారని అన్నారు. సంరక్షణ అవసరమున్న పిల్లలకు ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాల పట్ల అవగాహన కల్పించి లబ్ధిచేకూరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

మండల, పట్టణ, జిల్లా స్థాయిల్లో బాలల పరిరక్షణ కమిటీల పాత్ర కీలకమని ప్రతి ఒక్కరూ కషిచేసి బాలల స్నేహపూర్వక జిల్లాగా తగుచర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు కే.శోభారాణి మాట్లాడుతూ బాలలహక్కుల కమిషన్ బాలల హక్కుల పరి రక్షణ దేయంగా పనిచేస్తూ జిల్లా జిల్లాలోని బాలల సంక్షేమ సమితి బాలల పరిరక్షణ విభాగం వారితో సమన్వయం చేస్తూ సమస్యలు ఉత్పన్నమైన చోట అక్కడ కమిషన్ బెంచ్ ద్వారా చర్యలు తీసుకుంటున్నామని, ఇటీవలి కాలంలో హనుమకొండ జిల్లాలో బాల అదాలత్ ఏర్పాటు చేసి పిల్లల సమస్యలకు పరిష్కార వేదికగా నిలిచామన్నారు. అనంతరం బాలహక్కుల పరిరక్షణ కరదీపికలు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు.

ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్‌లు జి.సంధ్యారాణి, అశ్విని తానాజీ వాకడే, డీఆర్డీఓలు ఆకవరం శ్రీనివాసకుమార్, ఎం.సంపత్‌రావు, జిల్లా పంచాయతీ అధికారి వి.జగదీశ్వర్, ఆర్జేడీ బి.ఝాన్సీ లక్ష్మీబాయి, జిల్లా సంక్షేమ అధికారులు ఎం.సబిత, ఎం శారద, బాల రక్షా భవన్ కో-ఆర్డినేటర్ కే.శిరీష, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్‌లు అన్నమనేని అనిల్ చందర్ రావు, కే.వసుధ, హనుమకొండ వరంగల్ జిల్లాలకు చెందిన సీడీపీఓలు, సూపర్వైజర్లు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులు చైల్డ్‌లైన్ ప్రతినిధులు, వరంగల్ హనుమకొండ జిల్లాలకు చెందిన మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, మండల పరిషత్ అధ్యక్షులు, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే అరూరి

నవతెలంగాణ-కాజీపేట



పేదప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రప్రభు త్వం ముందుకు వెళుతుందని వర్ధన్నపేట నియోజక వర్గ అభివృద్ధి లక్ష్యంగా గ్రేటర్ వరంగల్ విలిన గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ పరిధిలోని మడికొండలో రూ.2కోట్లతో చేపట్టిన సీసీరోడ్లు, సైడ్ డ్రైన్లను ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించి పలు రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మడికొండలోని వాసవి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రంజాన్ కానుకల పంపిణి కార్యక్ర మానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ముస్లీంల కు రంజాన్ కానుకలను అందజేశారు.అనంతరం కాజీపేట మండలానికి చెందిన ఏడుగురికి కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు రూ.7,00882 విలువగల చెక్కులను ఆరు గురికి ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు రూ.1.49 లక్షల విలువగల చెక్కులను మొత్తం 8 లక్షల 49వేల 882 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత సామరస్యానికి పట్టికగా సీఎం కేసీఆర్‌పాలన సాగుతుందన్నారు. ప్రతి సంవత్సరం ముస్లీంలకు రంజాన్‌కానుకలు అందిం చడం జరుగు తుందని తెలిపారు. పేదింటి ఆడపిల్ల పెళ్లికి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు, అనారోగ్య పరిస్థితిలో ఉన్నవారికి సీఎం సహాయ నిధి ప్రభుత్వ అందిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అన్నికులాలకు మతాలకు సమన్యాయం జరుగుతుందని, పేదప్రజలసంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతుందన్నారు. గ్రేటర్ వరంగల్ విలిన గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని, 46వ డివిజన్ లో రెండు కోట్ల నిధులతో చేపట్టిన పనులను ప్రారంభించి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.

మడికొండ గ్రామాన్ని అన్ని విధాల అభివద్ధి చేయడంలో ముందు ఉంటానని తెలిపారు. కెసిఆర్ పాలనలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నియోజకవర్గపరిధిలో ప్రతి గడపగడపకు అందుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మునిగాల సరోజన కరుణాకర్, అవాలా రాధిక రెడ్డి, ఇండ్ల నాగేశ్వరరావు, దర్గా సొసైటీ చైర్మన్ వనం రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బొల్లికొండ వినోద్ కుమార్, నాయకులు బస్కే రాజేందర్, బస్కే కష్ణ, రామ్మూర్తి పోలేపల్లి, కుందూరి రాజేష్ రెడ్డి, కుమార్ రాజ్, ఈదురు అనిల్ కుమార్ ముస్లిం పెద్దలు, స్థానిక టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా సామాజిక మరుగుదొడ్లు

కాంట్రాక్టర్లతో కుమ్మక్కైన పంచాయతీ కార్యదర్శులు

నవతెలంగాణ-కమలాపూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో సామాజిక మరుగుదొడ్ల నిర్మాణం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది. ప్రతి గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని రూ.1.80లక్షలు మంజూరు చేసింది. రాజుల సొమ్ము రాళ్లపాలైనట్లు అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ మంజూరు చేసిన డబ్బులను పంచాయతీ కార్యదర్శులు మరుగుదొడ్ల కాంట్రాక్టర్లతో కుమ్మక్కై సామాజిక మరుగుదొడ్లు అసంపూర్తిగా పనులు చేసి డబ్బులు స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. మండలంలో 23 గ్రామపంచాయతీలలో సుమారు 15 గ్రామపంచాయతీలు సామాజిక మరుగుదొడ్లను నిర్మాణం చేయకుండానే డబ్బులను స్వాహా చేసినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రతీగ్రామంలో కార్యదర్శుల పర్యవేక్షణ సామాజిక మరుగుదొడ్ల విషయంలో నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు మండిపడుతున్నారు. కార్యదర్శులు సామాజిక మరుగుదొడ్ల కాంట్రాక్టర్లతో కుమ్మక్కయి ఉంటారని పలువురు చర్చించుకుంటున్నారు. అంబాల, శ్రీరాములపల్లి, నేరెళ్ల, మిగితా గ్రామాలలో అసంపూర్తిగా నిర్మాణం చేశారని ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి సామాజిక మరుగుదొడ్లు ప్రజలకు అందుబాటులోకి వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. నిధులను దుర్వినియోగం కాకుండా చూడాల్సిన అధికారులే నిధులను కాజేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతీ గ్రామానికి ఆమడ దూరంలో ఉన్న సామాజిక మరుగుదొడ్ల వైపు పంచాయతీ కార్యదర్శులు అటువైపు కన్నెత్తి చూడక పోవడం అనుమానాలకు తావిస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు.

ఇప్పటికైనా ఉన్నతాధికారులు సామాజిక మరుగుదొడ్ల నిధుల స్వాహాపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయం వివరణ పై ఎంపీడీవో పల్లవిని ఫోన్లో సంప్రదించగా ఫోను లిఫ్ట్ చేయలేదు.



మాది తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ ప్రభుత్వం : ఎర్రబెల్లి



నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమ ప్రభుత్వమని దేశంలో ఎక్కడా లేని విధంగా ఉద్యోగులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని రాష్ట్ర పంచాయతీశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హనుమకొండ మరియు వరంగల్ జిల్లా శాఖల ఉమ్మడి సర్వసభ్య సమావేశం హనుమకొండలోని హరిత కాకతీయ లో మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి టీజీవోస్ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మేయర్ గుండు సుధారాణి ముఖ్య అతిథులుగా, రాష్ట్ర నాయకులు, ఇతర ఉద్యోగ సంఘాల నాయకులు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పథకాల అమలు, అధికారుల పాత్ర, గెజిటెడ్ అధికారులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పై చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం 2008 లో ఏర్పడిందనిఈ సంఘాన్ని స్థాపించి, అధ్యక్షులుగా శ్రీనివాస్‌గౌడ్ ఎనలేని సేవలు అందించారని మలి విడత తెలంగాణ ఉద్యమంలో టిజిఓ సంఘం కీలక పాత్ర పోషించి ఎంతోమంది అధికారులు ఉద్యోగాలకు ఇబ్బందులు ఎదురైనా అప్పటి సమైక్య ప్రభుత్వాన్ని ధైర్యంగా ఎదుర్కొన్నారని ప్రశంసించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఉద్యోగుల పక్షపాతి తెలంగాణ వచ్చిన తరువాత 2015 లో దేశంలో ఎక్కడలేని విధంగా పిఆర్‌సి లో 43 శాతం ఫిట్ మెంట్ ఇచ్చారని 2017 పిఆర్‌సిలో కమిటీ 7.5 శాతం సూచిస్తే, మన ముఖ్యమంత్రి గారు ఏకంగా పిఆర్‌సిలో 30 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చారని గుర్తు చేశారు. పదవీ విరమణ వయస్సును 58 నుండి 61 సంవత్సరాలకు పెంచారని ప్రమోషన్‌లు పొందుటకు నిర్దేశించిన మూడేళ్ళ కాలాన్ని రెండు సంవత్సరాలకు తగ్గించినారు.రిటైర్డ్ ఉద్యోగులకు క్వాంటమ్ ఆఫ్ పెన్షన్‌ను 75 ఏళ్ల నుండి 70 ఏళ్లలకు తగ్గించారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, హోమ్ గార్డులు, ఆశ వర్కర్లు, గ్రామ సేవకులకు అందరికి 30 శాతం ఫిట్ మెంట్ అందించినారు.అన్ని శాఖల్లో పదోన్నతులు కల్పించారు. దానికి ఉదాహరణ మా పంచాయతీ రాజ్ శాఖ, ఐకెపి (సెర్ప్) ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పే స్కేల్ ఇచ్చినారని ఇది ఉద్యోగుల సంక్షేమ ప్రభుత్వం, ఇంకా ఏమైనా మిగిలిపోయిన సమస్యలు ఉన్నా గౌరవ ముఖ్యమంత్రి పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ సర్వసభ్య సమావేశానికి హన్మకొండ, వరంగల్ జిల్లాలకు చెందిన అన్ని శాఖల గెజిటెడ్ అధికారులు, ఎన్నమనేని జగన్ మోహన్‌రావు తదితరులు హాజరయ్యారు.

చేపలకొలను ఎగ్జిబిషన్ ప్రారంభం

నవతెలంగాణ-హన్మకొండ



హన్మకొండ బాలసముద్రంలోని కుడా మైదానం (హయగ్రీవ చారి మైదానం)లో ఫన్అండ్ జాయ్ వాటర్ టన్నెల్ ఫిష్ మ్యూజియం ఎగ్జిబిషన్‌ను సోమవారం సాయంత్రం ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం సెలవులలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, పిల్లలు పెద్దలు అందరూ చల్లని సాయంత్రం వేళ సందర్శించి ఉల్లాసంగా ఉత్సాహంగా మానసిక ప్రశాంతతను పొందాలని ఆయన కోరారు. అనంతరం ఎగ్జిబిషన్ యాజమాని అస్లాం మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్‌ను హన్మకొండ, వరంగల్, కాజీపేట ట్రైసిటీస్ ప్రజలకోసం 500 రకాల సముద్ర జలచరాలతో అండర్‌వాటర్ టన్నెల్ ఫిష్ అక్వేరియంను ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. ప్రతి రోజూ సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 10గంటల వరకు ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పసునూరి దయాకర్, కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, మేనేజర్లు డి. రాజేంద్రప్రసాద్, ఫిరోజ్, 30వ డివిజన్ కార్పొరేటర్ రావుల కోమలకిషన్, స్థానిక పోలీస్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి ఇండస్ట్రీస్ యాజమాన్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రత్నమాల

నవతెలంగాణ-వరంగల్



జ్యోతి ఇండస్ట్రీస్ యాజమాన్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మతురాలి కవిత కుటుంబానికి న్యాయం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు నలిగంటి రత్నమాల అన్నారు.వరంగల్ జిల్లా కొత్తపేట ప్రాంతంలోని జ్యోతి ఇండస్ట్రియల్ కారప్పొడి మిల్లులో కార్మికు రాలుగా ఐదేళ్లుగా కష్టించి పనిచేస్తూ మంచి పేరు సంపాదించుకున్న ప్రతా పగిరి కవిత సోమవారం కారంపొడి మిషన్ వద్ద పనిచేస్తుండగా ఇండస్ట్రియల్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల మిల్లుపై నుంచి భారీ పరికరం కార్మికురాలు కవిత తలపైపడడంతో అక్కడికక్కడే మతి చెందిందన్నారు. కవితకు ఇద్దరు చిన్నపిల్లలు, భర్త, అత్త తన కూలిపై ఆధారపడి జీవిస్తున్నారు. కవిత మృతితో వారు అనాథలుగా మిగిలారని యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే కవిత మృతి చెందింది ఈ ఘటనపై ప్రభుత్వం యాజమాన్యంపై కఠినచర్యలు తీసుకోవాలి తన కుటుంబ సభ్యులను పిల్లల పరిరక్షణ నిమిత్తం కవిత కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి అలాగే కూతురు సన్నిహిత, కొడుకు ఉదయ్ కిరణ్‌లను ప్రభుత్వం ఆదుకొని వారికి ఉచిత విద్య వైద్యం అందించడంతోపాటు ఆమె భర్త వెంకటేష్ కు ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఇండస్ట్రీస్‌ని లేబర్ కమిషనర్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించి కార్మికులకు న్యాయం చేయాలని సీపీఎం వరంగల్ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఖిలా వరంగల్ సీపీఎం ఏరియా కమిటీ సభ్యులు దుర్గయ్య, ఉదయ్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాంబమూర్తి, ఐద్వా నాయకురాలు నీలమ్మ, రాధక్క పాల్గొన్నారు.

వెట్టి చాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వం

నవతెలంగాణ-చెన్నారావుపేట



తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు ఈపీఎఫ్, పీఎఫ్ లాంటి సౌకర్యాలు కల్పించకుండా తీవ్రఅన్యాయం చేస్తూ, వెట్టి చాకరి చేయించుకుంటుందని, వరంగల్ జిల్లా గ్రామ పంచాయతీ కార్మిక సంఘం కార్యదర్శి అబ్బదసి అశోక్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని పాపయ్యపేట గ్రామంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమావేశంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం దేశాయి పల్లె గ్రామపంచాయతీలో ఇటీవల వీధి నిర్వహణలో వాటర్ పైప్‌లైన్ మరమ్మత్తులు పనులు చేస్తుండగా ప్రమాదానికి గురై చనిపోయిన వీణవంక శంకర్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించి మతుడి కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్ గ్రేసియాతోపాటు కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. గ్రామ పంచాయతీ కార్మికుడు వేణువంక శంకర్ మృతితో తన కుటుంబం రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని, రాష్ట్రంలోని గ్రామపంచాయతీ కార్మికులను సెలవు రోజుల్లో కూడా బండ చాకిరి చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ కార్మికులు కంచ దూడయ్య, గుండె ఐలయ్య,బొక్కల శ్యామ్ కుమార్, కన్నం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

తరుగు పేరిట జరిగే దోపిడిని అరికట్టాలి

నవతెలంగాణ-నెక్కొండ



ఆరుగాలం కష్టపడి పండించిన పంటను రైతులు మార్కెట్లోకి తీసుకు వస్తే ధాన్యం కాంటాల వద్ద తరుగు పేరిట ఒక్కొక్క మొక్కజొన్న బస్తా నుండి 10కేజీల చొప్పున తీసుకుంటూ రైతులను నిలువునా దోచుకుంటున్నారని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా వరంగల్ జిల్లా నాయకులు చిర్ర సూరి, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా నాయకులు కత్తుల కొమరయ్యలు ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం నెక్కొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో తరుగు పేరిట మార్కెట్లో జరిగే దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ రైతులతో ధర్నా నిర్వహించి, డిమాండ్ లతో కూడిన వినతిపత్రాన్ని మార్కెట్ సూపర్వైజర్ జ్యోతి ప్రకాష్ కి అందించారు. అనంతరం చిర్ర సూరి, కత్తుల కొమురయ్య లు మాట్లాడుతూ నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కు రైతుల పండించిన మొక్కజొన్న పంటలను అమ్మడానికి తీసుకువస్తుంటే, తరుగు పేరిట 10 కిలోల పంటను తీసుకోవడం చాలా అన్యాయమని దీనిపై సంబం ధిత వ్యవసాయ శాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎలాంటి తరుగు లేకుండా రైతుల పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వ ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం.ఎల్ ప్రజాపంథా నెక్కొండ-చెన్నారావుపేట మండలాల సంయుక్త కమిటీ కార్యదర్శి అడ్డూరి రాజు, దాసరి వెంకటయ్య బానోతులాల్, మంగమ్మ, బోడ బాలు, బానోతు చార్య భూక్య జ్యోతి, దాసరి వెంకటమ్మ, బోడ రెడ్యా తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-cum-JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, BHUPALPALLY DISTRICT COURT COMPLEX, AT: BHUPALPALLY

O.S. No. 377 OF 2022

Between:

Doddi Mahalakshmi W/o late Doddi Srinivas and others ....Plaintiffs

AND

Doddi Bhulakshmi W/o. late Subba Rao and others. ...Defendants

To

To whom so ever it may concern

Please take notice that the Plaintiffs has filed the above suit for Declaration as the Plaintiffs and Defendant No.1 are the only legal heirs to the estate of the deceased Doddi Srinivas S/o. Doddi Subba Rao. If any person or persons having any objection or claims they may appear on **01/05/2023 at 10.30 a.m.** either in person or through an advocate, failing which the matter will be decided basing on the documents available on record.


Hence this notice.


// BY ORDER OF THE COURT//

N. KUMARA SWAMY

Advocate

Plot No.24&25, Flat No.303,
Sri Sai Shivani Residential Complex,
Opp: Jana Priya Soudha,
Matha Laxmi Nagar, Saroornagar
Hyderabad-500060
Mobile No.94402 70878





చిర్ర రాజు దేవుని పండుగ గోడపత్రికలు అవిష్కరణ

నవతెలంగాణ-కొత్తగూడ



మండలంలోని బత్తులపల్లి గ్రామంలో ఈనెల 19 నుండి 21 వరకు జరిగే మూగ రాజు చిర్ర రాజు దేవుని పండుగ గోడపత్రికలను మంగళవారం గుడి ఆవరణలో ముయ్యబోయిన వంశస్థులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తలపతులు ముయ్యబోయిన సురేందర్, వీరస్వామి, నరేష్‌లు మాట్లాడుతూ 19 బుధవారం రోజున దేవుని నగలు నిలుపుట, 20 గురువారం రోజున దేవుని గద్దె మీద నిలపడం, మొక్కులు చెల్లించడం, 21 శుక్రవారం రోజున దేవుని గుడి ప్రవేశం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తలపతులు రమేష్, రమణ, రవి, సాయి కిరణ్, రాకేష్, సునీల్, ఆకాష్, గురు చరణ్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధిగా మహేష్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



జాతీయ మాల మహానాడు మహబూబాబాద్ అధికార ప్రతినిధిగా తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామానికి చెందిన చిట్టిమల్ల మహేష్‌ను జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. గతంలో మాల మహానాడు సంఘం కోసం మండల స్థాయిలో తొర్రూర్ డివిజన్ అధ్యక్షులుగా పనిచేయడం జరిగిందని, ఆయన సేవలను గుర్తించి నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా అధికార ప్రతినిధిగా బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, పోలిట్ బ్యూరో చైర్మన్ అశోద భాస్కర్‌కు, జిల్లా అధ్యక్షులు గుగ్రాల లింగయ్య, సంఘం రాష్ట్ర, జిల్లా మండలం నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె











నవతెలంగాణ-మహబూబాబాద్

ఐకేపీ వీవోఏలకు నెలకు 26 వేల రూపాయల వేదన ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న వివోఏల సంఘం మండల అధ్యక్షురాలు నీలం కృష్ణవేణి కోరారు. తమ సమస్యలు పరిష్కరించాలని గత రెండు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నారు. రెండో రోజు మానుకోట తహసిల్దార్ కార్యాలయం ముందు లలిత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమ్మెను ఉద్దేశించి నీలం కృష్ణవేణి, కుమ్మరికుంట్ల నాగన్న మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనం ఇచ్చి వెట్టి చాకిరి చేయించుకోవడం జరుగుతుంది కాబట్టి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఐకెపి వివోలను సర్ఫ్ ఉద్యోగస్తులుగా గుర్తించాలని కోరారు.ఉద్యోగ భద్రత కల్పించాలని, 10 లక్షల సాధారణ భీమా ఆరోగ్య బీమా కల్పించాలని కోరారు. సెర్ప్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలని గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెల నెల వేతనాలు వివోఎల వ్యక్తిగత ఖాతాలో చెల్లించాలని, వివోఏలతో ఆన్లైన్ పనులు చేయించకూడదని కోరారు. వివోఏలపైన మహిళా సంఘాల ఒత్తిడి ఎక్కువగా ఉన్నందున ఎస్‌హెచ్‌జిలకు వివిఎల్ఆర్ అభ్యాసం డబ్బులు చెల్లించాలి అని డిమాండ్ చేశారు. ఈ సమస్యలన్నీ తక్షణమే పరిష్కరించాలని లేనియెడల రేపు రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యనమల కిరణ్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ఎండి రజాక్, లలిత, రాజు, కవిత, శశికళ,ఉమా, తులసి, శిరీష, అక్బర్, వీరన్న, గోవర్ధన్, అనిత, విజయ పాల్గొన్నారు.

గార్ల : స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న వివోఏలకు నెలకు 26వేల రూపాయలు వేతనంగా చెల్లించాలని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. వివోఏల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా తెలంగాణ ఐకెపి ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్‌లో చేపట్టిన నిరవధిక దీక్ష మంగళవారం రెండవ రోజుకు చేరుకున్న సందర్భంగా సంఘీభావం తెలిపి మాట్లాడారు. డ్వాక్రా పొదుపు సంఘాల లావాదేవీలలో కీలకంగా పని చేస్తున్న వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనాలు చెల్లిస్తూ గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివోఏల చేపట్టిన సమ్మె శిబిరానికి భవన నిర్మాణ సంఘం, కాంగ్రెస్, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు ఎస్ కె.మౌలానా,జడ శ్రీను,టి.రవీందర్, సుందర్, యం.గిరి ప్రసాద్,వి.వెంకటేశ్వర్లులు సంఘిబావం తెలిపారు. ఈ దీక్షలో రాష్ట్ర కార్యదర్శి కందుల శోభ, జిల్లా, మండల నాయకులు సిహెచ్. మౌనిక, ఉమా, వినోద, అనిత, అరుణ, జ్యోతి, రమా, లక్ష్మీ కల్పనా, సునీత, చంద్రకళ, సరోజ, సురేష్, మంగ్యి తదితరులు ఉన్నారు.

బయ్యారం : ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం (సీఐటీయూ) మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రెండవ రోజు సమ్మె కొనసాగింది. సమ్మె శిబిరాన్ని ఐకెపి వివోఏల జిల్లా కన్వీనర్ చింత మౌనిక సందర్శించి, సమ్మెలో పాల్గొని ప్రసంగించారు. వివోఏల న్యాయమైన సమస్యలు పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందని అన్నారు. వివోఏలు గత 20 సంవత్సరాల నుండి అతి తక్కువ వేతనంతో 24 గంటల పాటు స్వయం సహాయక సంఘాలకు అందుబాటులో ఉంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఆర్థిక అభివద్ధి కార్యక్రమాలు, సామాజిక ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తూనే గ్రామపంచాయతీ పరిధిలో ఇతర అధనపు పనులు కూడా నిర్వహిస్తున్నామని, గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు మరియు మిర్చి కొనుగోలు తదితర అన్ని పనులను క్షణం తీరికలేకుండా చేస్తున్నారని మా యొక్క కష్టాన్ని ప్రభుత్వం గుర్తించాలని అనేక సార్లు వేతనాలు పెంచుతామని మా యొక్క డిమాండ్స్‌ను అమలు చేస్తామని హామీ ఇచ్చి వాటిని నెరవేర్చకుండా మొండి చేయి చూపిందన్నారు. విధి నిర్వహ ణలో అనేక మంది వివోఏలు ప్రాణాలు కోల్పోవడం జరిగిం దని వారి కుటుంబాలు వీధిన పడ్డాయని ఏదో ఒక రోజు ప్ర భుత్వం ఆదుకుంటుందని ఎదురుచూసి చూసి స్పందించని పరిస్థితిలో నిరవధిక సమ్మెకు వెళ్ళామని అయినా కూడా స్పందించని పక్షంలో ఐకెపి విఓఏలు అందరూ ప్రగతి భవన్ ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎం.గిరి ప్రసాద్, సిఐటియు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, ఐకెపి విఓఏల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఆకుల వసంత, గోగేల కుమారి, కోశాధికారి జంపాల శ్రీను, వెంకట లక్ష్మి, లలిత, భారతి, పార్వతి, సతీష, జైన, లావణ్య సుజాత, సుహాసిన, రమ, పద్మ, కావ్య, నరేష్, బిచ్చు, రమణ సుధా, మంజు, జానకి, జీవిత, రజిత, సమ్మ క్క, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : వివోఏల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ మహబూబాద్ డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి ఎడవల్లి కృష్ణ కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు ననావత్ రాధా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెల్లికుదురు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ఐకేపీ వీవోఎల సమస్యలను పరిష్కరించాలని 2వ రోజు సమ్మె మంగళవారం నాటికి చేరుకుంది. దీనికి వివిధ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు సంఘీభావం తెలిపి వారు మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వంలో తక్కువ వేతనంతో వివోఏలను పనులు చేయించుకోవడం సరేంది కాదు అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అందరిని కలుపుకొని పోయి ఉద్యమాలు చేపట్టి వారికి న్యాయం జరిగేంత వరకు పోరాడుదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు మాజీ జడ్పీటీసీ హెచ్.వెంకటేశ్వర్లు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న, ఎంపీటీసీల రాష్ట్ర ఫోరం ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్,ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు వారి పల్లి చందర్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సలుగు పూర్ణ చందర్, ఎస్సీ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ తూళ్ల ప్రణయ్ కుమార్ నాయకులు ఉపేందర్,ఆకుల కొమురయ్య, కిషన్, యాకయ్య తదితరులు ఉన్నారు.

గూడూరు : వివోఏల సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన సమ్మె రెండో రోజుకు చేరింది. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన శిబిరాని జెడ్పి కోఆప్షన్ నెంబర్ ఎండి కాసిం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఈసమ్మెలోవివోఏల సంఘం మండల అధ్యక్షుల దారం శ్రీలత, కోశాధికారి ఎం శ్రీలత, అజ్మీర కళ్యాణ్, మల్లేష్ పద్మశారద, సుగుణ, రాజు లక్ష్మయ్య, వెంకట లక్ష్మీ, భారతి సుజాత, తదితరులు పాల్గొన్నారు.



రైతు రుణాలను మాఫీ చేయాలి

రైతు సంఘం నాయకులు నల్లపు సుధాకర్

నవతెలంగాణ-మహబూబాబాద్

రైతుల బ్యాంకు రుణాలను మాఫీ చేయాలని అందుకు రైతులు ఐక్యంగా పోరాడాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నల్లపు సుధాకర్ పిలుపు నిచ్చారు. మంగళవారం కొరవి మండలం జటోత్ తండాలో సంఘం 88వఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సంఘం జెండాను ఎగరవేసి మాట్లాడారు. రైతు సంఘం రైతాంగ సమస్యల సాధన కోసం పోరాడుతుందని, మార్కెట్ గుత్తాధిపత్యంతో సాగేదోపిడీని వ్యతిరేకిస్తుందన్నారు. కార్పొరేట్ల మీద ఉన్నప్రేమ మోడీ ప్రభుత్వానికి రైతుల మీద లేదన్నారు. ప్రస్తుతం కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన 3 వ్యవసాయ చట్టాలను ఢిల్లీలో రైతాంగ పోరాటం ఫలితంగా ఉపసంహరించబడ్డాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం, కనీస మద్దతు ధరల చట్టం, రుణ విమోచన చట్టం కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని రైతాంగానికి పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో జాటోత్ వెంకట్ రామ్, బాలు, లచ్చు, బాదావత్ రవి, బానోత్ హామీ, కొర్ని ఉప్పలయ్య రైతులు పాల్గొన్నారు.

అన్ని వార్డులకు సమానంగా నిధులు : ఎమ్మెల్యే



నవతెలంగాణ-మహబూబాబాద్

సీఎం కేసీఆర్ ఇచ్చిన 50 కోట్ల రూపాయలు నిధులలో పట్టణంలోని అన్ని వార్డులకు సమానంగా నిధులు ఇచ్చి అభివృద్ధి పనులు చేపడామని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం 20, 21, 24, 35 వార్డులో పర్యటించి అభివృద్ధి పనులు కేటాయించారు. ఈ సందర్భంగా ఆయా వార్డులలో చేపట్టాల్సిన సిసి రోడ్లు, మురికి కాలువలు, బీటీ రోడ్లు, కల్వర్టుల వివరాలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆయా వార్డులలో చేపట్టాల్సిన పనుల వివరాలను అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్నేని వెంకన్న, గద్దె రవి, గోగుల రాజు, జనార్ధన్, స్థానిక కౌన్సిలర్ తాళ్లపల్లి జగన్, ఏఈ సురేష్, డౌలాగర్ శంకర్, యాకన్న, వీరన్న, మున్సిపల్ అధికారులు, వర్క్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

తొర్రూరు ఎంపీపీ, జెడ్పీటీసీలు అంజయ్య, శ్రీనివాస్



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ముస్లిం,మైనార్టీల అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్‌లు అన్నారు.మంగళవారం డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని పేద మైనార్టీలకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్లను స్థానిక తహసిల్దార్ నాగేంద్ర ప్రసాద్, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్‌లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు మైనార్టీ ముస్లింలను పట్టించుకోలేదని, కేసీఆర్ ప్రభుత్వం గుర్తించిందన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 240 మంది పేద మైనార్టీలకు రంజాన్ కానుక అందించారు. షాదీ ముబారక్ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటు పేదింటి ముస్లిం ఆడపిల్లల జీవితాల్లో గుణాత్మక మార్పునకు దోహదపడుతుందన్నారు. మైనార్టీ బిడ్డల చదువుల కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం 44 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు,మండల కో-ఆప్షన్ సభ్యుడు ఎస్.కె అంకూస్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్,వెంకటాపురం సర్పంచ్ శీలం లింగన్న గౌడ్, మైనార్టీ నాయకులు సలీం, మైపాషా, యాకుబ్ పాషా, అబ్బాస్, భాషా తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేని విద్యా సంస్థను మూసివేయాలి



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ప్రభుత్వ గుర్తింపు లేకుండా శ్రీ చైతన్య విద్యాసంస్థల పేరుతో ప్రచారం చేసుకుంటున్న విద్యాసంస్థలను వెంటనే మూసివేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావుకు ట్రస్మా మహబూబాబాద్ నియోజకవర్గ కమిటీ మంగళవారం ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా ట్రస్మాబాధ్యులు మాట్లాడుతూ మహబూబాబాద్, కేసముద్రంలో ఎటువంటి ప్రభుత్వ గుర్తింపు లేకుండా శ్రీ చైతన్య విద్యా సంస్థల పేరుతో ప్రచారం చేస్తూ, మాయ మాటలు చెప్పి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. గతంలో కూడా తొర్రూర్‌లో ఇదేవిధంగా శ్రీచైతన్య విద్యాసంస్థ పేరుతో విద్యార్థులను అడ్మిషన్ చేసుకుని చివరికి పాఠశాల మూసివేయడం వల్ల విద్యార్థులు ఒక విద్యా సంవత్సరాన్ని నష్టపోవాల్సి వచ్చిందన్నారు. తల్లిదండ్రులను, విద్యార్థులను మోసగిస్తున్న శ్రీ చైతన్య లాంటి విద్యా సంస్థలను మూసివేయాలని జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించిన డీఈవో వెంటనే ఆ విద్యాసంస్థలపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా మహబూబాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్, కార్యదర్శి ఎస్. వెంకటేశ్వర్లు, కోశాధికారి బి. మల్లారెడ్డి, ట్రస్మా పూర్వ అధ్యక్షులు ఆరుద్ర పరమాత్మ చారి, బాధ్యులుభూపాల్ రెడ్డి, సాబీర్, దేవాస్య, జోగుడాంగయ్య, గంజి వీరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

4.5కిలోల నల్లబెల్లం, 5కిలోల పటిక పట్టివేత



నవతెలంగాణ-కొత్తగూడ

బెల్లం అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై నగేష్ హెచ్చరించారు. తమకందిన విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం మండలంలోని కార్లాయి తండాలో బోడ వీరన్న తండ్రి శంకర్ ఇంటిలో నిషేధిత కుటుంబానికి ఉపయోగించే నల్ల బెల్లం ఉన్నట్లు సమాచారం తెలిసిందని దీంతో వీరన్న ఇంట్లో తనిఖీలు నిర్వహించగా 4.5 క్వింటాళ్ల నల్లబెల్లం, 20 కిలోల పట్టిక లభ్యం కావడంతో బోడ వీరన్న పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నగేష్ తెలిపారు.అక్రమంగా గుడుంబా తయారుచేసిన విక్రయించిన, మత్తు పదార్థాలను అక్రమంగా రవాణా చేసిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ధాన్యం నిలువలు

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదోడికా ధాన్యం నిలువలకా..?

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో ధాన్యం నిలువలు దర్శనమిస్తున్నాయి. మండలంలోని గూడూరులో ప్రభుత్వం 70 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి పూర్తి చేయగా అందులో మూడు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో వ్యాపారస్తులు ఓ ప్రజా ప్రతినిధి అండదండతో ధాన్యం, మొక్కజొన్న బస్తాలను డంపు చేసి నిలువలు చేసుకుని గోదాములుగా మార్చుకున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణాలు పూర్తయి రెండేళ్లు గడుస్తున్నప్పటికీ అర్హులైన పేదలకు ఇవ్వకుండా ధాన్యం నిలువలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వాడుకోవడం ఏంటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు పేదల కోసం నిర్మించారా ధాన్యం నిలువల కోసం నిర్మించారా అనేది గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ధాన్యం నిల్వల కోసం వ్యాపారస్తులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వాడుకుంటూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయిన తర్వాత తాళాలు వేసుకున్నారని, తాళాలు వేసుకున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ధాన్యం నిలువలకు ఎలా ఉపయోగపడుతున్నాయని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై మంగళవారం తహసిల్దార్ భూక్యపాల్ సింగ్ నాయక్‌ను వివరణ కోరగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అక్రమంగా ధాన్యం నిలువలు చేసిన వ్యాపారస్తులపై చర్యలు తీసుకుంటామని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉన్న ధాన్యం, మొక్కజొన్న బస్తాలను ఖాళీ చేయించి సీజ్ చేస్తామని తెలిపారు.

మండల కేంద్రంలో మరో బ్యాంక్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-కొత్తగూడ



మండల ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండడం కోసం మండల కేంద్రంలో మరో బ్యాంకు ఏర్పాటు చేయాలని బిజెపి గిరిజన మోర్చా మన బంధు రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్ నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పర్యటించిన ఐటిడిఏ పిఓ అంకిత్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో ఎస్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలకు ఎంపికైన లబ్ధిదారులకు ఎలాంటి షరతులు లేకుండా బ్యాంక్ అకౌంట్ ఇవ్వాలని కోరారు. మండలంలో 42 మంది ఎస్టీ కార్పొరేషన్ రుణాల లబ్ధిదారులకు బ్యాంక్ అధికారులు వివిధ కారణాలతో అకౌంట్‌లు ఇవ్వడం లేదని,అమాయక గిరిజన ప్రజలకు సిబిల్ లేదని తదితర కారణాలతో ఇబ్బంది పెట్టకూడదని పిఓను కోరారు. మండల ప్రజల సౌకర్యార్థం మరోబ్యాంకును ఏర్పాటు చేయించాలని కోరారు.

దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా

మాజీ డిప్యూటీ సీఎం ఎమ్మెల్సీ కడియం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం మండలం చిన్న పెండ్యాల గ్రామంలో మాచర్ల వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీమల్లికార్జున స్వామి పట్నాలు కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ ఆలయంలో కావలసిన వసతుల ఏర్పాటు విషయంలో తాను సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బెలిదే వెంకన్న, సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, వైస్ ఎంపిపి భూక్య సరితా నర్సింహ, ఎంపిటిసి తాళ్ళపల్లి ఉమా సమ్మయ్య, నాయకులు మారేపల్లి శ్యామ్ రెడ్డి, ఇల్లందుల సుదర్శన్, బూర్ల శంకర్, రజాక్ యాదవ్,లోడెం రవీందర్, దామోదర్ రెడ్డి, స్వామి నాయక్,సంపత్, మాచర్ల సుధాకర్, కొమురయ్య, వెంకన్న, శ్రీను, రాకేష్, గౌడ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



క్వారంటైన్ విద్యార్థులు భయాందోళనకు గురి కావద్దు

నవతెలంగాణ-గార్ల



కరోనా పాజిటివ్ వచ్చి క్వారంటైన్‌లో ఉన్న విద్యార్థులు కరోన పట్ల భయాందోళనకు గురికాకుండా ఆత్మ విశ్వాసంతో ధైర్యంగా ఉండాలని డిప్యూటీ డియం అండ్ హెచ్‌వో అంబరీష సూచించారు. మండల కేంద్రంలోని బిఎస్ఎస్ పాఠశాలలో 14 మంది విద్యార్థులు, నలుగురు సిబ్బందికి ఇటీవల కరోన పాజిటివ్ రాగా మంగళవారం బిఎస్ఎస్ పాఠశాలను సందర్శించి క్వారంటైన్‌లో ఉన్న బాధితులకు మనోధైర్యం అందించారు. వైద్య అధికారుల సూచనల మేరకు మందులు వాడుతూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎటువంటి అనారోగ్య సమస్యలు వచ్చిన వెంటనే ప్రభుత్వ వైద్య సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు. కరోన బాధితుల పట్ల వైద్య అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ ఉండాలని వారి అరోగ్య పరిస్థితిని ఎప్పటికీ అప్పుడు తెలుసుకుని తగిన చికిత్స అందించాలని సూచించారు. కాగ ఇదే పాఠశాలలో చదువుతూ ఇంటివద్ద నుండి రాకపోకలు సాగిస్తున్న విద్యార్థులకు కరోన పరీక్షలు నిర్వహించగా అందరికి నెగిటివ్ వచ్చినట్లు పిహెచ్‌సి వైద్య అధికారి అవినాష్ తెలిపారు. బాధితులను పరామర్శించిన వారిలో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, తహశీల్దారు ఈ.రాము, ఎంపిడివో రవీందర్, ఎంపివో రజిని, వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-బయ్యారం

ఇల్లందు ఎమ్మెల్యే బానోతు హరిప్రియ హరిసింగ్ నాయక్ మండలంలోని గౌరారం గ్రామపంచాయతీ పరిధిలో డీఎంఎఫ్‌టీ నిధుల ద్వారా 25 లక్షలు సీసీ రోడ్లకు మంజూరు చేశారు. అందులో భాగంగా మంగళవారం మండలంలోని వినోబానగర్ గ్రామంలో సీసీ రోడ్లు పనులకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ తాతా గణేష్ చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, ఎంపీటీసీ వజ్జా భద్రయ్య, సర్పంచ్ తాటి వెంకన్న, ఉపసర్పంచ్ యాదనాల మహేశ్వరి, దళిత బంధు గ్రామ అధ్యక్షులు దేవి వెంకన్న, వార్డు మెంబర్ భానోతు హత్తిరం, నాయకులు, గ్రామస్తులు ఆవుల లింగయ్య, తేజావత్ మల్సూర్, వజ్జా నర్సింహరావు, సిరంశెటి సాంబయ్య పాల్గొన్నారు.

పేద ప్రజలకు అండా గులాబీ జెండా : ఎమ్మెల్యే



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

పేద ప్రజలకు గులాబీ జెండా అండగా ఉంటుందని మహబూబాబాద్ శాసనసభ్యులు శంకర్ నాయక్ అన్నారు. ఇనుగుర్తి మండల కేంద్రంలో రైతువేదికలో తహసీల్దార్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. పేద ముస్లింలకు రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్లు, కళ్యాణాలక్ష్మి, షాధి ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మాట్లాడారు. శంకర్ నాయక్ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాడని ఇనుగుర్తి మండల ప్రకటనతోనే మీ ముందుకు వస్తానని ప్రకటన చేసి వచ్చేంతవరకు పోరాటం చేసి ఇనుగుర్తి మండలాన్ని సాధించుకోవడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా రాబోయే రోజులలో మరోసారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలందరూ ఒకే ఒక ఆయుధం ఓటు హక్కును ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ పేద ముస్లింలకు41 రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్లు 9 మంది లబ్దిదారులకు 9లక్షల రూపాయల విలువ గల కళ్యాణాలక్ష్మి, షాధి ముబారక్ చెక్కులను మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వద్దిరాజు కిషన్, జడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్, మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్, రైతు కోఆర్డినేటర్ దామరకొండ ప్రవీణ్, పీఏసీఎస్ ధీకొండ వెంకన్న, స్థానిక సర్పంచ్ దార్ల రామ్మూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్ రెడ్డి, బెతిమల్ల చంద్రయ్య, పింగళి శ్రీనివాస్, హరీష్ నాయక్, తొర్రూర్ మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ యాదవ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, ముస్లిం మతపెద్దలు, ఇనుగుర్తి మండల బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, తదితరులు పాల్గొన్నారు.



పకడ్బందీగా కొనుగోలు కేంద్రాల నిర్వహణ

రైతులకు ఇబ్బందులుండొద్దు : కలెక్టర్ ఆదేశం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, పకడ్బందీగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళ కోసం పకడ్బందీగా చర్యలు తీసుకున్నామని, సంబంధిత సిబ్బందికి, అధికారులకు ఇప్పటికే పలుమార్లు శిక్షణ ఇచ్చామన్నారు. ఐకెపి ఆధ్వర్యంలో 111, సహకార శాఖ ఆధ్వర్యంలో 89 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు, వెంటనే కేంద్రాలను ప్రారంభించాలని ఆయన ఆదేశించారు. డిపిఎంలకు, ఎపిఎంలకు, కమ్యూనిటీ కో ఆర్డినే టర్లకు, సిసిలకు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు కేంద్రాల బాధ్యతను అప్పగించిన నిర్వహించాల్సిన విధులపై ఆయన మాట్లాడి వివరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మౌళిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి రాంరెడ్డి, డిసిఎస్ఓ రోజారాణి, డిఎం సంధ్యారాణి, డిఎఒ వినోద్‌కుమార్, డిఎంఒ నాగేశ్వర శర్మ, ఎపిడడి నూరొద్దీన్, డిపిఎంలు, ఎపిఎంలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్ళపై అధికారులకు శిక్షణ

యాసంగి ధాన్యం కొనుగోళ్ళపై మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సిబ్బందికి, సహకార శాఖ మానిటరింగ్ అధికారులకు, ఛీఫ్ ఎగ్జిట్ అధికారులు, కేంద్రం ఇన్చార్జిలకు, సంబంధిత శాఖ అధికారులకు జిల్లా సహాకార శాఖ అధికారి కిరణ్‌కుమార్, వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్, పౌరసరఫరాల శాఖ అధికారి రోజా రాణి, జిల్లా మేనేజర్ సంధ్యారాణిలు శిక్షణను ఇచ్చారు. సహకార శాఖ ఆధ్వర్యంలో 89 ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని వివరించారు. ప్రభుత్వ నియమ నిబంధనలతో కొనుగోలు కేంద్రాలను నిర్వహరించాలని, ఇప్పటికే పలు దఫాలుగా శిక్షణను ఇచ్చామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తాగు నీటి సౌకర్యం, మరుగు దొడ్ల వసతి, టార్పాలిన్‌లు, టెంట్‌లు, కుర్చీలు, గన్ని సంచులు తదతర మౌళిక వసతులను అందుబాటులో ఉంచాలని కోరారు. 17 శాతం తేమ ఉన్న ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. తేమ శాతం చూసిన తరువాతనే రైతులకు టోకెన్‌లు ఇవ్వాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి రసీదులను ఇవ్వాలన్నారు. పక్కాగా రిజిస్టర్‌లను నిర్వహించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ అధికారి నాగేశ్వర శర్మ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను సహించేది లేదు

జిల్లా టాస్క్‌ఫోర్స్ కన్వీనర్, ఆర్డీవో సీహెచ్. మధుమోహన్



నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలో అనుమతులు లేకుండా భవనాలు నిర్మించుకుంటే సహించేది లేదని జిల్లా టాస్క్‌ఫోర్స్ కన్వీనర్, రెవెన్యూ డివిజనల్ అధికారి,సిహెచ్. మధుమోహన్ హెచ్చరించారు. నిబంధనల మేరకు అనుమతులు లేకుండా జనగామ పట్టణంలోని సూర్యాపేట రోడ్డు గార్లకుంట, సిద్ధిపేట రోడ్డు కోర్టు వెనకాల నిర్మాణాలను కూల్చివేశారు.అలాగే ప్రభుత్వ ఆసుపత్రి ముందు నిర్మాణంలో ఉన్న భవనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ కన్వీనర్ సిహెచ్.మధుమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం భవన నిర్మాణాలు అనుమతులు తీసుకొని నిబంధనలకు లోబడి ఇండ్లు నిర్మించుకోవాలని సూచించారు. ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడితే చట్ట పరంగా చర్యలు తీసుకొని కూల్చివేతలు చేస్తామన్నారు. ప్రభుత్వం నుండి అనుమతి పొందిన పత్రాలను విధిగా ప్రదర్శించాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఇప్పటికే పత్రికలు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించామని ఆయన చెప్పారు.ఈరోజు జరిగిన కూల్చివేతల్లో జిల్లా టాస్ ఫోర్స్ కన్వీనర్, సిహెచ్. మధుమోహన్, జిల్లా కమిటీ సభ్యులు, ఏసిపి దేవేందర్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి వీరస్వామి, అగ్నిమాపక అధికారి మధుకర్, ఆర్ అండ్ బి డిఈ అశోక్ కుమార్, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.







ఉచిత కంటి వెలుగు శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-పరకాల

పరకాల పట్టణ మున్సిపల్ 7వ వార్డ్ పరిధిలోని పాత గ్రామపంచాయతీ 7వ, 8వ వార్డ్ కౌన్సిలర్స్ నల్లెల జ్యోతి అనిల్ కుమార్,అడప రాము ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసినటువంటి ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరాన్ని ముఖ్య అతిథులుగా విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకష్ణ,వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి,పట్టణ మున్సిపల్ కమిషనర్ టి. శేషాంజన్ స్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గౌరవ కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, పసుల లావణ్య రమేష్,బండి రాణి సదానందం గౌడ్, శనిగరపు రజిని నవీన్, మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్,ఏకు రాజు, డాక్టర్ సిరికొండ అనూహ్య,శ్రీధర్,మెప్మా సిబ్బంది ఆశ వర్కర్లు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో చలివేంద్రం



నవతెలంగాణ-సుబేదారి

మంగళవారం జిల్లాకలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా డీఆర్డీఏ పీడి శ్రీనివాస్‌కుమార్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఏ పిడి శ్రీనివాస్‌కుమార్ మాట్లాడుతూ ఈమాసములో ఎండ తీవ్రత ఎక్కువగా పెరగడంతో కలెక్టరేట్ కార్యాలయానికి ఉద్యోగరీత్యా అధికారులు, వివిధ సమస్యల పరిష్కారాల కొరకు దూర ప్రాంతాల నుంచి ప్రజల రాకపోకలు కొనసాగుతున్నయని, ఎండలో వచ్చిన ప్రజల దాహాన్ని తీర్చేందుకు, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాల మేరకు డిఆర్‌డిఏ సంస్థ ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్‌డీవో రవి, ఏవో కే.శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల రుణం తీర్చుకుంటా

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండల ప్రజలకు పార్టీలకు అతీతంగా సేవ చేస్తూ.. మండల ప్రజల రుణం తీర్చుకుంటానని రాష్ట్ర సర్పంచుల ఫోరం నాయకులు పర్వతగిరి రాజు అన్నారు.మంగళవారం మండలంలోని అగ్రంపహాడ్ గ్రామంలో ఓ శుభకార్యానికి హాజరై కానుకను అందజేశారు.అనంతరం పర్వతగిరి రాజు మాట్లాడుతూ మండల ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి సమాచారం తెలిస్తే చాలు అక్కడికి చేరుకుంటానన్నారు.మండలంలో పార్టీలకు అతీతంగా ఎవరికి ఏ ఆపద వచ్చిన అందుబాటులో ఉండి తనకు తోచిన సహాయ సహకారాలు మండల ప్రజల రుణం తీర్చుకుంటానని రాష్ట్ర నాయకులు పర్వతగిరి రాజు తెలిపారు. ఈ శుభ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోరిగం స్వామి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌పరికరాల వాసు, గ్రామ పార్టీ అధ్యక్షులు బయ్య కుమారస్వామి, పాక్స్ డైరెక్టర్ జయపాల్ రెడ్డి,యూత్ మండల ప్రధాన కార్యదర్శి తనుగుల సందీప్, నాయకులు అలువాల రవి తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ పండుగ బట్టల పంపిణీ

నవతెలంగాణ-నెక్కొండ

మండల కేంద్రంలోని షాదిఖానలో సీఎం కేసీఆర్ ,అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తు.దేశంలో ఎక్కడా లేని విధంగా రంజాన్ పండుగను ఘనంగా నిర్వహిస్తు.ప్రతి ఒక్కరు పండగ ను ఆనందంగా జరుపుకోవాలని ముస్లింలకు రంజాన్ తోఫా అందజేస్తున్నట్లు నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నెక్కొండ మండలంలో నివసిస్తున్న పేద ముస్లిం కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ కానుక మైనార్టీ సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మతాలను గౌరవిస్తూ బతుకమ్మ పండుగకు క్రిస్మస్ వేడుకలకు రంజాన్ వేడుకలకు పేద కుటుంబాలకు బట్టలు పంపిణీ చేయడం గొప్ప విషయమని కొనియాడారు. పేద ధనిక అనే తారతమ్యం లేకుండా ప్రజలందరూ ఆనందంగా పండుగను జరుపుకోవాలన్నారు ముందుగా నెక్కొండ మండల ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, ఎమ్మార్వో, ఎంపీపీ, జెడ్పిటిసి, పిఎసిఎస్ చైర్మన్లు, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కోతుల బెడద తొలగించాలని ఎంపీడీవోకు వినతి

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలో కుక్కలు, కోతుల బెడద నుండి ప్రజలను కాపాడాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకష్ణ మంగళవారం ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు కోతుల సంఖ్య పెరిగిపోతుందని, కోతులు ఇళ్లలోకి చొరబడి చిన్నపిల్లలను, పెద్దలను భయభ్రాంతులకు గురి చేయడమే కాక, దాడులు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి మోర్చా జిల్లా కార్యదర్శి ఉప్పురాజు, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి, బూత్ అధ్యక్షులు కొడపాక సంజీవరావు పాల్గొన్నారు.

పేదలకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ జిల్లా టీఎన్‌జీఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా సుబేదారి లోని పేదలకు అన్నదాన కార్యక్రమం, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ తనపై అమితమైన ప్రేమ అభిమానాలు చూపిస్తున్న హనుమకొండ జిల్లా టీ ఎన్ జీ ఓస్ నాయకులకు, ఉద్యోగులకు అనునిత్యం అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఎల్ల వేళలా కృషిచేస్తానని పేర్కొంటూ తనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నేతలు వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య,కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘ నాయకులు శనిగరపు శ్యామ్‌సుందర్, కత్తి రమేష్, రాము నాయక్, సారంగపాణి, జిల్లా నాయ కులు మోయిజ్, ఆకుల రాజమౌళి, బింగి సురేష్, రాజేష్ ఖన్నా, లక్ష్మిప్రసాద్, రాంప్రసాద్, ఉస్మాన్, రాజీవ్, శ్రీనివాస్, భరత్, అనూప్, ప్రణయ్, పథ్వి, అశోక్, గౌత మ్, రామాంజనేయులు, పైడి రాజు, శ్యామ్, ప్రణీత్, సుధాకర్,అజయ్ పాల్గొన్నారు.

టిఆర్పీఎస్‌తో ఎలాంటి సంబంధం లేదు

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వంచే తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఆమోదం పొందిన ఏకైక సంస్థ అని, టిఆర్పిఎస్ తో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘానికి ఎలాంటి సంబంధం లేదని టిఆర్పిఎస్ అధ్యక్షులు రామ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వేముల బాలరాజు, ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు

నవతెలంగాణ-వేలేరు



వేలేరు మండలం మల్లికుదుర్లలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల సోమవారం నాడు విద్యుత్ ఘాతంతో గడ్డివాము, మొక్కజొన్న వ్యవసాయ మోటార్ పైపులు దగ్ధమైన సంఘటన 'నవ తెలంగాణ' లో మంగళవారం ప్రచురితమైనవార్తకు స్పందించి వెంటనే రైతులకు 10 కరెంటు పోల్స్ తెప్పించి ఎక్కడెక్కడ ప్రమాదకరంగా కరెంటు వైర్లు కిందికి వేలాడుతున్నాయో ఆయా చోట్ల కరెంటు పోల్స్ వేయడం జరిగింది. ఏడి, ఏఈ కుమారస్వామి మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ బావుల వద్ద ఎలాంటి సమస్యలు ఉన్నా మా దృష్టికి తీసుకొని రావచ్చని గ్రామాలలో లైన్మెన్, స్పందిం చకుంటే డైరెక్ట్‌గా మాకు ఫోన్ చేసి మీ సమస్యలు చెప్పుకోవచ్చని తెలిపారు. వర్షాకాలం వచ్చేసరికి రైతులకు ఇలాంటి ప్రాణహాని గాని ఆస్తి నష్టం జరగకుండా ఎక్కడ కరెంటు వైర్లు లూజ్ ఉన్న దగ్గర ఐడెంటిఫై చేసి 500 కరెంటు పోల్స్ నాటుతామని తెలిపారు.

ప్రణాళిక బద్ధంగా విద్యనభ్యసించాలి

అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డాక్టర్ డీటీ చారి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళికబద్ధంగా విద్యనభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డాక్టర డీటీ చారీ పేర్కొన్నారు. హనుమకొండ జిల్లాలో వడ్డేపల్లి లో గల పింగిలి మహిళ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఒయాసిస్ మిస్సాల్ విన్నర్స్ ఎల్ త్రీ వర్క్ షాప్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల విద్య ఏజీవో డాక్టర్ తిరువెంగళ చారి మాట్లాడుతూ అన్ని వనరులను ఉపయోగించుకొని అభివద్ధిలోకి వచ్చి సమాజసేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రమౌళి మాట్లాడుతూ గుజరాత్ లో ఉన్న ఒయాసిస్ స్వచ్ఛంద సంస్థ, కళాశాల విద్య శాఖ తెలంగాణ ఇద్దరి పర్యవేక్షణలో పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాలఒయాసిస్ నిస్సాల్ విన్నర్స్ ఎల్ త్రీ వర్క్ షాప్ ను నిర్వహించుచున్నందుకు గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో శిబిరం కోఆర్డినేటర్ డాక్టర్ ఎం రాంబాబు, శిక్షకులు డాక్టర్ కే సరోజిని చక్రవర్తి , డాక్టర్ బి యుగంధర్, డాక్టర్ జయ కాగడ, డాక్టర్ మనోజ్ కుమార్, దయాకర్ ,జి రవికుమార్లు , పింగిలి కళాశాల ఫ్యాకల్టీ మెంబర్లైన వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుహాసిని, కంట్రోలర్ డాక్టర్ రామకష్టారెడ్డి, డాక్టర్ శిరీష, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పార్వతి ,డాక్టర్ రేణుక ,డాక్టర్ శిరీష, లైబ్రేరియన్ జగదీష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఆదుకున్న రైతు బాంధవుడు సీఎం కేసీఆర్

ముస్లింల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



నవతెలంగాణ-దుగ్గొండి

నియోజకవర్గంలో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. దుగ్గొండి, మల్లంపల్లి క్లస్టర్ గ్రామాల్లో 2022 జనవరిలో జరిగిన మొత్తం పంట నష్టం 4075 ఎకరాలు, మొత్తం 2754 మంది పంట నష్ట పోయిన బాధిత రైతులకు రూ.2 కోట్ల 27 లక్షల విలువైన నష్టపరిహారం చెక్కులను మంగళవారం ఆయన అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ద్వారా చెక్కులు అందజేసిన ఘన త సీఎం కేసీఆర్‌కు ద క్కిందన్నారు. ముఖ్యంగా మొక్కజొన్న, మిర్చి పంటలకు అత్యధికంగా నష్టం వాటిలినట్లు అధికారిక అంచనాలు తెలియజేశాయ అన్నారు. ప్రత్యేక చొరవతో మొట్ట మొదటి సారి ఇన్పుట్ సబ్సిడీ ద్వారా చెక్కులను అందజేసిన సీఎం కేసీఆర్ కు, ఎమ్మెల్యే పెద్దికి రైతులు కతజ్ఞతలు తెలియజేశారు.

ముస్లిం సామాజికవర్గ అభివద్ధికి కట్టుబడి ఉన్నామని, వారిని అన్నివిధాల ఆదుకొని ఆర్థికంగా ఎదిగే విధంగా కృషిచేస్తామని ఎమ్మెల్యే అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం పేద ముస్లిం, మైనార్టీ కుటుంబాలకు కానుకగా అందజేస్తున్న బట్టల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు షాదీముబారక్ చెక్కులను అందజేశారు. మహిళలు క్రీడారంగం తో పాటు, అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొనిమహిళా క్రీడోత్సవాల్లో భాగంగా దుగ్గొండి మండల స్థాయి కబడ్డీ, కోకో, తాడులాగుట, రన్నింగ్, రంగోలి క్రీడల్లో పాల్గొని గెలుపొందిన జట్లకు ప్రథమ బహు మతులతో పాటు, పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతుల నుమంగళవారం అందజే శారు.

ఈ కార్యక్రమాల్లో జెడ్పీవైస్‌చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమలాభద్రయ్య జిల్లా వ్యవసాయాధికారిని ఉషాదయాల్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుకిన రాజేశ్వరరావు, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ తోకల నరసింహారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, రైతు సమన్వయ సమితి బాధ్యులు, క్లస్టర్లు, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

స్థాయి మరచి మాట్లాడితే సహించేది లేదు : దొంతి

నవతెలంగాణ-చెన్నారావుపేట



నా దగ్గర అవినీతి సంపాదన లేదు..ప్రాణసమానులైన కార్యకర్తలు ఉన్నారని ,సిగ్గులేని మాటలు మాట్లాడితే చెప్పు దెబ్బలు తప్పవనీ, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఘాటుగా విమర్శించారు. మండలంలోని పాపయ్యపేట,ధర్మతండా,అమతండా గ్రామాలలో సోమవారం రాత్రి హాత్ సే హాత్ జూడోయాత్ర చేపట్టారు ఈ యాత్రలో మాజీ ఎమ్మెల్యేకు ప్రజలు ,కార్యకర్తలు, మహిళలు ఘన స్వాగతం పలికారు ఆయా గ్రామాలు తిరుగుతూ ప్రజల తో మమేకమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ తాను ఎప్పుడైనా కమిషన్లకు కక్కుర్తి పడలేదని, పదవులు ఉన్నా లేకున్నా ప్రజల కష్టాలు తీర్చాలని ఈ విషయం మండల ప్రజలందరికీ తెలుసు అని అన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు మాత్రమే దర్శనమిస్తున్నాయని, మాకంటే ఎక్కువ పనులు చేస్తే చేసిన వారిని కాంగ్రెస్ పార్టీ తరుపున మాజీ ఎమ్మెల్యేగా వారిని ఘనంగా సన్మానిస్తానని అన్నారు. ఆనాడు కట్టిన ఇందిరమ్మ ఇండ్లు అగ్గి పెట్టేలా ఉన్నాయని ఎద్దేవా చేసిన బిఆర్ఎస్ నాయకులు రైలు పెట్టె లాంటి విశాలమైన డబుల్‌బెడ్‌రూంలు ఇస్తామని హామీ ఇచ్చి ఇంత వరకు మీ గ్రామంలో ఒక్క ఇల్లు కట్టించారా అని ప్రజలను అడిగారు.

కరోనా కాలంలో ప్రజలను కాపాడా ల్సిన ప్రభుత్వం పట్టించుకోలేదని ప్రజలు భయభ్రాంతులకు గురై చివరిచూపుకు కూడా నోచుకోని చావుకు గురయ్యారని అన్నారు. దుర్మార్గమైన నాయకుల వల్ల 30లక్షల మంది ఇబ్బం ది పడుతున్నారని అన్నారు.మిగులు బడ్జెట్ తో ఇచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులమయం చేశారని కానీ ఒక్క ప్రాజెక్టు కట్టిన పాపాన పోలేదని అన్నారు. నిన్నకాక మొన్నవచ్చిన ఓ నాయకుడు పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడు తున్నాడని సోనియమ్మ మాటనే మాధవరెడ్డి చెబుతున్నాడని రాబోయే ఇందిరమ్మ పాలనలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని అన్నారు.ఇన్ని రోజులు స్తబ్దుగా ఉన్న మాధవరెడ్డి పాపయ్యపేట వేదికగా పేరెత్తకుండా ఎమ్మెల్యే పై విరుచుకుపడ్డారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్,జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి,నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు సర్పంచులు సిద్ధన రమేష్,తప్పేట రమేష్,ఎంపీటీసీ రమాభాయి మైబుసింగ్ రాథోడ్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి.అమీరుద్దీన్,ఉప సర్పంచ్ వీరాసింగ్,నాయకులు కంచ ప్రభాకర్,మేడి సంతోష్, శంకర్, అబ్బులు, శంకర్, కట్టయ్య, రమేష్, రాజేందర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితులకు వైద్యసేవలు అందించాలి : డీసీపీ

నవతెలంగాణ-హసన్‌పర్తి



ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులకు సత్వర సేవలు అందించాల్సిన కీలక బాధ్యత ఫస్ట్ రెస్పాండర్‌లదేనని డీసీపీ రోడ్ సేఫ్టీ చంద్రబాబు అన్నారు. మండలంలోని అంబాల క్రాసురోడ్డు గ్రీన్‌వుడ్ పాఠశాల లో ఏడీజీపీ రైల్వేస్, రోడ్ సేఫ్టీ శివధర్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు సీపీ ఏవీ.రంగనాథ్ ఆదేశాలతో డీసీపీ సెంట్రల్ జోన్‌ల ఆధ్వర్యంలో యాక్సీ డంఎట్ ఫస్ట్ రెస్పాండర్ ట్రైనింగ్ కోర్సు శిక్షణ అభ్యర్థులకు సర్టిఫికెట్ల ప్రధానం జరిగింది. ఈ సందర్భంగా శిక్షణ పొందిన ఆటో డ్రైవర్లు, పోలీసు సిబ్బందికి రోడ్ సేఫ్టి డీసీపీ చంద్రబాబు, ఇన్‌స్పెక్టర్ రావుల నరేందర్, ఎస్సైలు దేశిని విజయ్‌కుమార్, రామక్రిష్ణల చేతుల మీదుగా సర్టి ఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు 200 మందికి సీపీఆర్ శిక్షణనిచ్చా రు.

ఈశిక్షణలో ఈఎమ్ఆర్ఐ గ్రీన్ సర్వీస్ సిబ్బంది ఆక్సిడెంట్ జరిగినప్పుడు తీసు క ునే జాగ్రత్తల గురించి అలాగే సీపీఆర్ ఎలా చేయాలి, పాముకాటుతో గురైన, నీటిలో మునిగినప్పుడు, ప్రమాద వశాత్తు అగ్నిప్రమాదం జరిగినప్పుడు ప్రాణహాని కలగకుండా ఎలా కాపాడాలో ప్రయోగాత్మకంగా వివరించారు. అనంతరం డీసీపీ సెంట్రల్ జోన్, ప్రొఫెషనల్ ఐపీఎస్ అంకిత్ పలు సూచనలు చేసి శిఓణ పొఒందిన వారికి సర్టిఫికెట్లతో పాటు ఫస్ట్ ఎయిడ్ కిట్స్‌ను అందజేశారు.

రంజాన్ కానుకలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-పరకాల

ముస్లింలకు పవిత్రమైన రంజాన్ పండుగలో ప్రార్థనలు, వారు చేసే ఉపవాసదీక్షలతో రాష్ట్రంలో శాంతి, సామరస్యం వెల్లివిరియాలని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. రంజాన్ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముస్లింలకు రంజాన్ కానుకల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిములకు పవిత్రమైన రంజాన్ పండుగలో ప్రార్థనలు, వారు చేసే ఉపవాసదీక్షలతో రాష్ట్రంలో శాంతి, సామరస్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. పవిత్ర మాసంలో పేదలకు సేవ చేసేలా ప్రజల్లో స్ఫూర్తిని కలిగించాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపాలిటీ ప్రజా ప్రతినిధులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చల్లాను కలిసిన పద్మశాలి కులస్తులు

పరకాల మండలం సీతారాంపురంలో పద్మశాలి సేవా సంఘం (పోచమ్మ గుడి) అధ్యక్షులు, పోప ప్రధాన కార్యదర్శి దుంపేటి నాగరాజు నేతత్వంలో పద్మశాలి కులస్తులు కులస్తుల స్మశాన వాటికి పెండింగ్ పనులు పూర్తి చేయాలని పద్మశాలి కులస్తులు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని పరకాల ఎమ్మెల్యే కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పోచమ్మ గుడి దుంపేటి కిషన్, కోశాధికారి వెల్దండ భాస్కర్, దుంపేటి భాస్కర్, వెళ్దండి రవికుమార్, సామల రఘుపతి, రఘువతి ,ప్రమోద్, అశోక్ తదితరులు కలిశారు.

అతి త్వరలో గుడిసె వాసులకు పట్టాలు

నవతెలంగాణ-మట్టెవాడ

గుడిసె వాసులు కు అతి త్వరలో సీఎం కెసిఆర్ పట్టల పంపిణీ చేస్తారని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. 27వ డివిజన్ ఎన్టి అర్ నగర్‌లో జీవో 58,59 అమలుకై ఉచిత మీసేవ దరఖాస్తు కేంద్రాన్ని గుడిసే వాసులకోసం మంగళవారం ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జీవో58,59 అమలులో బాగంగా నిరుపే దలైన గుడిసేవాసులకు పట్టాలను అందించడమే ధ్యేయంగా ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలో వడివడిగా అడుగులు పడుతున్నాయన్నారు. తూర్పు ని యోజకవర్గంలో పేదలకు పట్టాలను అందించాలనే సంకల్పంతో ఈ కేంద్రాన్ని ప్రారంభించామని దరఖాస్తుకు అయ్యే ఖర్చును తానే వ్యక్తిగతంగా భరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చింతాకుల అనిల్,మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, డివిజన్ అధ్యక్షులు పోలేపాక యాకుబ్,బిఆర్ఎస్ నాయకులు మర్రి శ్రీనివాస్,కాలనీ అభివద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



గీతా కార్మికులకు ఎక్స్‌గ్రేసియా పెంచాలి

మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు గోపా వినతి పత్రం

నవతెలంగాణ-హన్మకొండ



గీతా కార్మికులకు ఎక్సేషియా 5 లక్షల నుంచి పది లక్షల వరకు పెంచాలని కోరుతూ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు గోపా జిల్లా అధ్యక్షులు చిర్ర రాజుగౌడ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. మంగళవారం వరంగల్ పర్యటన భాగంగా హరిత హెూటల్లో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కి కల్లుగీత కార్మికుల సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. గీతా కార్మికులకు ఐదు లక్షల (ప్రమాద బీమా) పది లక్షల ఎక్ష్రేషియా పెంచాలని, శాశ్వతంగా అంగవైకల్యం చెందిన గీత కార్మికునికి రూ.5 లక్షలు ఇవ్వాలని, రాష్ట్ర గీతా పారిశ్రామిక అభివద్ధి సంస్థను వెంటనే ఏర్పాటు చేయాలని. గౌడ కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రభుత్వ నామినేట్ పోస్టులలో జనాభా దామాషా ప్రకారం రాష్ట్ర చైర్మన్లు గా నియమించాలని డిమాండ్. గీతా కార్మికుల వత్తిని నూతన ఆధునికరణగా ఏర్పాటు చేయాలని డిమాండ్. గీతా కార్మికులకు మోపెడ్ టు వీలర్స్ వెంటనే ఇవ్వాలని, గీతా కార్మికులకు తాటి చెట్టు ఎక్కే పరికరాన్ని కనిపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి కోల రాకేష్ గౌడ్, కీర్తి కిరణ్, బలగాని రవీందర్ గౌడ్, సుధాకర్ గౌడ్ తదితరులు ఈ వినతి పత్రం గోపా సభ్యులు పాల్గొన్నారు.

తూర్పాటి సారయ్యకు పరామర్శ

నవతెలంగాణ-కాశిబుగ్గ

మాజీ జెడ్పిటిసి, బిఆర్ఎస్ 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన భర్త తూర్పాటి సారయ్యను మంగళవారం బాలాజీ నగర్ లోని ఆయన నివాసంలో బిఆర్ఎస్ 14వ డివిజన్ కమిటీ, వివిధ శాఖల అధ్యక్షులు పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాదు లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స తీసుకున్న సారయ్య సోమవారం రాత్రి బాలాజీ నగర్ లోని తన ఇంటికి చేరుకోగా విషయం తెలిసినా టిఆర్ఎస్ నాయకులు మంగళవారం ఆయన్ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సారయ్యను పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ, డివిజన్ మహిళా అధ్యక్షురాలు మాధవి, జిల్లా నాయకుడు కేతిరి రాజశేఖర్, ఎస్సార్ నగర్, ఎన్టీఆర్ నగర్ శాఖ అధ్యక్షులు పసులాది మల్లయ్య, ఈర్ల రాజేందర్, డివిజన్ కార్యదర్శి ఎండిఅజమ్, పార్టీ నాయకులు అమర్ రాజ్ కుమార్, బొమ్మగాని సుధాకర్, ఎండి చోటు, తదితరులు ఉన్నారు.

జీపీ కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-దుగ్గొండి

మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ వర్కర్ మతుడు వేణు వంక శంకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, పంచాయితీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య కోరారు. విధి నిర్వహణలో మంచినీటి సరఫరా పనులలో మట్టి కురుకుపోయి చనిపోయిన వేణు వంకశంకర్ మతదేహానికి మంగళవారం పూలమాలవేసి, నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పంచాయతీ ఉద్యోగి శంకర్ కుటుం బానికి రాష్ట్రప్రభుత్వం రూ.25 లక్షలు ఎక్ష్రేషియా అందించి ఆదుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ చూపి ఆర్థిక సాయం అందే విధంగా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బదాశి అశోక్, మండల అధ్యక్షుడు ము సుకు రాజు, ప్రధాన కార్యదర్శి గంగాడి అశోక్ రెడ్డి, నాయకులు పుట్టపాక రాజేం దర్, బిక్షపతి, భగవాన్ రెడ్డి, తిరుపతి, రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

బస్‌పాస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

వికలాంగులకు ఆర్టీసి అందించే బస్ పాస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ తప్పేట రమేష్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని లింగాపురం గ్రామంలో ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీమతి విజయ మాధురి ఆధ్వర్యంలో బస్సుపాస్‌మేళా ఏర్పాటు చేశారు. ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వికలాంగులు అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ రిలేషన్ కోఆర్డినేటర్ దేవేందర్,బస్ పాస్ కోఆర్డినేటర్ లు సోమమాధవ్,బొమ్మేర కిరణ్,బూర ప్రవీణ్ కుమార్,మాజీ ఎంపీటీసీ బొమ్మేర రామేషం,ఎదగిరి లక్ష్మినారాయణ,విరసరపు రాములు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని బిఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ సభ్యులు అన్నారు. పార్టీ ముఖ్య కార్యకర్తల సమ్మేళనంలో భాగంగా పర్వతగిరి గ్రామంలో మంగళవారం మండల సమన్వయ కమిటీ గ్రామా ఇన్చార్జులు,మరియు గ్రామ సమన్వయ కమిటీ,అనుబంధ సంఘాలతో 100 ఓట్ల బాధ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో100 ఓట్ల బాధ్యులతో సమస్యల పైన మాట్లాడిన మండల సమన్వయ కమిటీ వడ్లకొండ, గోపనపల్లి గ్రామలలో పలు అభివద్ధి పనులతో పాటు పెండింగులో ఉన్న సమస్యల పైన స్థానిక ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్లి వడ్లకొండ, గోపనపల్లి గ్రామాల్ని మరింత అభివద్ధి జరిగేలా వారి వంతుగా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్, స్థానిక సర్పంచ్ పంజా మహేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప సర్పంచ్ సూర అశోక్ మరియు 100 ఓట్ల బాధ్యులు అనుబంధ కమిటీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్టాటిస్టికల్ ఒలింపియాడ్‌లో రామన్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



డాక్టర్ సిఆర్.రావు, గణిత శాస్త్ర విద్యావేత్త స్మారకార్థం ఆయన పేరు పై స్థాపించబడిన విద్యా సంస్థ, హైదరాబాద్, ప్రతి సంవత్సరం స్టాటిస్టి కల్ ఒలింపియాడ్‌ను భారతదేశం శ్రీలంకలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుచున్నది. అంతర్జాతీయ స్థాయిలో 2022-23 సంవత్సరానికిగాను జనవరి 29న ఈ పోటీ పరీక్ష నిర్వహించగా సుబేదారిలోని రామన్, డే స్కూల్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థులు బి.సుష్మరెడ్డి 17వ ర్యాంకు, ఎం.రిషితారెడ్డి 19వ ర్యాంకులను సాధించారు. ర్యాంకులు పొందిన విద్యార్థులకై పాఠశాలలో మంగళవారం ఏర్పాటుచేసిన అభినందన సభలో పాఠశాల కరెస్పాండెంట్ రాజేష్ మాట్లాడుతూ ఎంతో శ్రమ దానికి తగ్గ ప్రణాళిక ఉంటేనే అంతర్జాతీయ స్థాయిలో ర్యాంకులు పొందడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ ర్యాంకులు పొందడం తమ పాఠశాల బాధ్యతను మరింతగా పెంచాయని భవిష్యత్‌లో మరింత కృషి చేసి మెరుగైన ఫలితాలను సాధించే దిశగా కృషి చేస్తామన్నారు. సమావేశంలో పాఠశాల డైరెక్టర్ పురుషోత్తం విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ ఈ పరీక్షలు పిల్లల్లో పోటీతత్వాన్ని పెంపొందించి వారిలో నిగూఢంగా ఉన్న నైపుణ్యతలను వెలికి తీయగలవన్నారు. తద్వార వారి భవిష్యత్తుకు మంచి పునాది కాగలవని అన్నారు. రెసిడెన్సియల్ ప్రిన్సిపాల్ స్రవంతి, డే స్కూల్ ప్రిన్సిపాల్ నళినీశ్రీ ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అభినందించారు.

గీతపారిశ్రామిక సంఘ భవనానికి రూ.5 లక్షల సీడీఎఫ్

నవతెలంగాణ-హసన్‌పర్తి



గ్రేటర్ 65వ డివిజన్ పరిధి దేవన్నపేట గీత పారిశ్రామిక సంఘ భవనానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ రూ.5 లక్షలు సీడీఎఫ్ ఫండ్ ద్వారా మంజూరి చేస్తూ ప్రొసిడింగ్ కాపీని మంగళవారం అందజేశా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. అనంతరం ప్రొసిడింగ్ కాపీని స్థానిక కార్పోరేటర్ గుగులోతు దివ్యరాణిరాజునాయక్, హన్మకొండ జిల్లా ఆత్మ డైరెక్టర్ పంజాల భూపాల్‌గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఏరుకొండ శ్రీనివాస్‌ల సమక్షంలో గౌడ సంఘం అధ్యక్షుడు జనగాని సుమన్‌గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట గౌడ సంఘం ఉపాధ్యక్షుడు పొన్నం పరమేశ్వర్‌గౌడ్, ప్రధాన కార్య దర్శులు గన్నెబోయిన సాంబరాజుగౌడ్, మోటపోతుల నాగరాజుగౌడ్, పొన్న రమేష్‌గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ యూత్ అధ్యక్షుడు చింత నవీన్‌గౌడ్ తదితరులున్నారు.

ధ్వజస్తంభం ప్రతిష్టాపనకు రూ.2 లక్షల విరాళం


నవతెలంగాణ-రాయపర్తి




మండలంలోని మైలారం గ్రామంలోని రామాలయంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ధ్వజస్తంభం ప్రతిష్టాపనకు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి తల్లిదండ్రులైన సోమరాజి రెడ్డి, రంగా నాయకమ్మ జ్ఞాపకార్థం రూ.2 లక్షలను మంగళవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు దైవంతో సమానమని వారి జ్ఞాపకార్థం దేవాలయానికి విరాళం అందజేయడం సంతోషంగా ఉందన్నారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో విరాళం అందజేయడం జరిగింది అన్నారు.

ఇకపై కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రంగు కుమార్, సర్పంచ్ లెతాకుల సుమతి యాదవ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.







ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు



నవతెలంగాణ-కొడకండ్ల

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పర్వదినం ముస్లిం సోదరులకు పవిత్రమైన పండుగని హిందూ ముస్లిం తేడా లేకుండా అందరం కలిసి మెలిసి ఉండాలని హిందూ సంప్రదాయం అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు సోమ నరసయ్య, పట్టణ అధ్యక్షుడు రవీందర్, యూత్ అధ్యక్షులు రమేష్, ఎస్టీసెల్ అధ్యక్షుడు బిక్షపతి, లక్ష్మక్కపెల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు మనోహర్, వంశీ, యాకన్న, ఉప్పలయ్య, వెంకన్న పాల్గొన్నారు.

బీరప్ప గుడి నిర్మాణానికి ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి విరాళం



నవతెలంగాణ-నర్మెట్ట

నర్మెట్ట మండలంలోని మచ్చుపహాడ్ గ్రామంలో నూతనంగా నిర్మించబోయే బీరప్పగుడి నిర్మాణానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి 20,000 రూపాయలు విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు కాసు కనకయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు వస్పరి రాజు, కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన జెడ్పీటీసీ



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోనినెల్లుట్ల గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు కాల్వ ఆంజనేయులు మంగళవారం మరణించారు. వారి మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. నెల్లుట్ల గ్రామంలో బోట్ల ఆంజనేయులు అనారోగ్యంతో మరణించారు. వారి మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ఐదు వేల ఆర్థిక సహాయం అందజేశారు. కొత్తపల్లి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ జాగిళ్ళపురం యాదగిరి తండ్రి జగిల్లపురం మల్లయ్య మరణించగా వారి మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మండల కేంద్రంలో జీడికల్ దేవస్థాన కమిటీ సభ్యులు కారంపుడి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా నేడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కొత్తపల్లి గ్రామంలో బీఆర్ఎస్ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు పాములపర్తి సంజీవ కుమారుడు పాములపర్తి నాగరాజు హఠాత్మరణం చెందగా వారి మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటుగా నియోజకవర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బోల్లంపల్లి నాగేందర్, సీనియర్ నాయకులు బోయినీ రాజు, కొత్తకొండ గోవర్ధన్, తుంగ నాగరాజు, కాటం కుమార్ స్వామి, బుషిగంపల ఆంజనేయులు, గండిశ్రీనివాస్, గోపాలదాసు ఉపేందర్,గాదెపాక విష్ణు, స్వామి ఉన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన పోరెడ్డి



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం కేంద్రంలోని కొత్తపెల్లి గ్రామంలో మంగళవారం అనారోగ్యంతో మృతి చెందిన జాగిర్లపురం మల్లయ్య వారి పార్థివదేహానికి పూలమాల వేసి జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షుడు బోయిని శ్రీనివాస్, సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి,నెలపోగుల ఎంపిటిసి గుగ్గిల నర్సయ్య,ఓబీసీ మండల అధ్యక్షుడు బర్ల మాధవి కుమార్, కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు జనగామ ఉపేందర్, కంచర్ల రవి,ఆంజనేయులు,రాజు, కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

కాల్వ ఆంజనేయులుకి సామాజిక ఉద్యమ జోహార్లు



నవతెలంగాణ-లింగాలఘనపురం

నెల్లుట్ల కేంద్రంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడిగా రాజకీయాల్లో తనదైన శైలిలో శ్రమిస్తూ సేవలు అందించిన వ్యక్తి మన కాల్వ ఆంజనేయులు మృతి తీరని లోటు అని ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని నెల్లుట్ల ఆనారోగ్య కారణాల రీత్యా ఆకస్మికంగా మరణించడం చాలా బాధాకరం వారి మరణ వార్త తెలుసుకొని వారి స్వగృహమైన నెల్లుట్లలో ఉన్న వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి అంతిమయాత్రలో పాల్గొనడం జరిగింది. అంజన్నతో మాకు 7, 8 సంవత్సరాల అనుబంధం ఉన్నది, బాధలు, ఇబ్బందులు ఎన్ని ఉన్నా వాటిని బయటకు కనబడనీయకుండా నాయకుడిగానే నెల్లుట్ల చౌరస్తా కూడలిలో కనబడే వారు, చాలా సందర్భాల్లో వారి ఇంటికి మమ్ముల్ని ఆహ్వానించి అభిమానించారు. ఎంఎస్పీ, ఎంఆర్పీఎస్, ఎంఎస్ఎఫ్ అనుబంధ విభాగాల పక్షాన లింగాలఘనపూర్ మండల కమిటీ తరుపున మాప్రగాఢమైన సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేస్తూ కడసారిగా వారికి మా సామాజిక ఉద్యమ జోహార్లు తెలిపారు. ఈ నివాళిలో ఎంఎస్పీ జిల్లా నాయకులు సందేన రవీందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు నర్సింగ యాదయ్య మాదిగ, ప్రధానోపాధ్యాయురాలు కళావతి, రాజు, సతీష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి తీరని లోటు...

మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన టీడీపి సీనియర్ నాయకులు లింగాలఘనపూర్ మండల టీడీపీ మాజీ తెలుగు యువత అధ్యక్షులు కాల్వ ఆంజనేయులు అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం వారి మృతదేహానికి పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి వీరి కుటుంబాన్ని పరామర్శించారు. మండల టీడీపీ నెల్లుట్ల గ్రామ టీడీపీ కుటుంబ సభ్యులం అండగా ఉంటామని చెప్పి వీరి కుటుంబానికి జనగామ నియోజకవర్గ ఇంచార్జి రామిని హరీష్ ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగాలఘనపూర్ టీడీపీ మండల అధక్షులు నీలం బిక్షపతి,టీడీపీ రాష్ట్ర నాయకులు జనగామ వకోదర్‌రెడ్డి, గొరిగే మల్లయ్య పెరబోయిన కుమార్, బర్ల అబ్బసాయిలు, నెల్లుట్ల గ్రామ టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సందీప్ మృత దేహానికి నివాళులు



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని కాచనపల్లి గ్రామానికి చెందిన ఊకే సందీప్ రోడ్డు ప్రమాదంలో మరణించగా మంగళవారం వారి మృతదేహానికి ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళలు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ బి-బ్లాక్ అధ్యక్షులు తాడెం సామ్రాట్, మండల పార్టీ ప్రచార కార్యదర్శి బానోత్ మోహన్ జీ, ఇల్లందు మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎట్టి హరిక్రిష్ణ, మండల నాయకులు మందనపు వెంకన్న, అలెం హరిష్, అలెం క్రిష్ణ, పాయం శాంతారావు, బోమ్మెల చిట్టిబాబు, అలెం లక్ష్మీనర్సు, సర్పంచ్ ముడిగే వజ్జయ్య, ఉప సర్పంచ్ బోమ్మెల పాండురాజు, గంగావత్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు కుటుంబ సభ్యులపై ...

వేధింపుల కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల

వివాహితను వేధిస్తున్న ముగ్గురు కుటుంబ సభ్యులపై వేధింపుల కేసు నమోదు చేసినట్లు ఎస్సై బానోత్ వెంకన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తీర్లాపురం గ్రామానికి చెందిన అనుముల జ్యోతి అనే మహిళ ఇదే గ్రామానికి చెందిన కిరణ్ కుమార్ అనే వ్యక్తిని 14 సంవత్సరాల క్రితం కులాంతర వివాహం చేసు కొక సాఫీగా సాగుతున్న వీరి జీవితంలో భర్త మేనత్తలు రేణుకా, లక్ష్మీ, గంగాలు జ్యోతి దాంపత్య జీవితంలో ప్రవేశించి సూటి పోటి మాటలతో మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారని బాధితురాలు జ్యోతి స్థానిక పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.

జిల్లాను ముందు నిలుపడమే లక్ష్యం

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి రవీందర్ గౌడ్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా కలెక్టర్ సిహెచ్.శివ లింగయ్య సూచనలతో, సలహాలతో, సిబ్బంది సహకారంతో వైద్యం, ఆరోగ్యం విషయంలో రాష్ట్ర స్థాయిలో జనగామ జిల్లాను ముందుకు తీసుకురావడమే తన ప్రథమ లక్ష్యమని ఆ శాఖ జిల్లా అధికారి రవీందర్ గౌడ్ అన్నారు. అంతకు ముందున్న అధికారి మహేందర్ దీర్ఘకాలిక సెలవుపై వెళ్ళడంతో రవీందర్ గౌడ్‌కు ఉన్నతాధికారులు ఇంచార్జి బాధ్యతలను అప్పగించారు. ఈ నేపథ్యంలో 'నవతెలంగాణ' దినపత్రిక ఆయనతో మంగళవారం ముఖాముఖి ముచ్చటించింది.

జిల్లాలో ఆరోగ్య శాఖ పని తీరు ఎలా ఉంది..?

జనగామ జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ పని తీరు మెరుగ్గానే ఉంది. పూర్తి స్థాయి సిబ్బందితో ప్రజలకు అవసరమైన వైద్య సేవలు సకాలంలో అందుతూనే ఉన్నాయి. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూనే ఉన్నాం. ప్రజల్లో కూడా విశేషమైన ఆదరణ ఉంది.

పూర్తి స్థాయిలో వైద్య సిబ్బంది ఉన్నారా..?

15 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఒక యుపిహెచ్‌సి జిల్లా వ్యాప్తంగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నాయి. 16 పిహెచ్‌సిలలో 27 మంది వైద్యులున్నారు. కింది స్థాయి సిబ్బంది కూడా పూర్తి స్థాయిలోనే ఉన్నారు.

హెల్త్ మేళాలు నిర్వహిస్తున్నారా..?

జిల్లాలో ప్రతి నెల 13న హెల్త్ మేళాలు నిర్వహిస్తూనే ఉన్నాం, ఎప్పటికప్పుడు ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది. సబ్ సెంటర్ పరిధిలో ఇది జరుగుతోంది. 5 లేదా 6 వేల జనాభాకు ఒక సబ్ సెంటర్ ఉంటుంది. ఆ సెంటర్ పరిధిలో ఉన్న ఎఎన్ఎం. ఆశావర్కర్‌లు ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందిస్తూ సకాలంలో మందులను పంపిణీ చేస్తున్నారు.

ప్రభుత్వ పథకాల అమలు ఎలా ఉంది..?

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పథకాలను అమలు చేస్తుంది. తనతో పాటు అధికారులు, సిబ్బంది కూడా ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా విధులు నిర్వర్తిస్తున్నాం. కంటి వెలుగు జిల్లాలో ప్రస్తుతం ముమ్మరంగా ముందుకు సాగుతోంది. రాష్ట్ర స్థాయిలో కూడా తగిన గుర్తింపు వచ్చింది. ఆరోగ్య మహిళ తదితర పథకాలను పకడ్బందీగా అమలు చేస్తున్నాం. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించబోం.

ప్రోగ్రాంల నిర్వహణ గురించి చెప్పండి...

టిబి, లెప్రసీ, ఇమ్యునైజేషన్ తదితర ప్రోగ్రాంలను విజయవంతంగా నిర్వహిస్తున్నాం. ప్రోగ్రాం అధికారులు కూడా తమ విధి నిర్వహణలో ముందున్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కు డాక్టర్ సుధీర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఒగా, జనగామ డివిజన్‌కు డాక్టర్ అశోక్ కుమార్ డిఎంఅండ్‌హెచ్‌ఒగా ఉన్నారు. డాక్టర్ రాజు, డాక్టర్ కరుణాకర్ రాజు, డాక్టర్ భాస్కర్ తదతరులు మరిన్ని అవసరాల కోసం, ప్రోగ్రాంల అమలుకు ఎంతగానో ఉపయోగపడుతున్నారు.

ఫార్మసీ స్టోర్ తరలింపు ఎప్పుడు..?

ప్రస్తుతం ఫార్మసీ స్టోర్ వడ్లకొండ రోడ్డులోని ఐ.బి. క్వార్టర్స్‌లో కొనసాగుతోంది. అక్కడ ముగ్గురు సిబ్బంది ఉన్నారు. వారంతా కలెక్టరేట్‌లోకి స్టోర్‌ను తరలించాలని చాలా రోజులుగా డిమాండ్ చేస్తున్నారు. జిల్లా కార్యాలయం ఉన్న చోటుకు స్టోర్‌ను తరలించాలని కలెక్టర్‌కు విజప్తి చేశాం. కలెక్టర్ నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నాం.

ఇంకేమైనా...

ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో జిల్లా శాఖ 11 లేదా 12 ర్యాంకుల్లో కొనసాగుతోంది. ప్రతి నెల ర్యాంకు మారుతోంది. త్వరలోనే సింగిల్ డిజిట్‌లోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. ఆ మేరకు కృషి చేస్తాం. రాష్ట్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించి కలెక్టర్ నిర్దేశించిన లక్ష్యాన్ని త్వరలోనే సాధిస్తాం.

1/70 యాక్ట్ పటిష్టంగా అమలు చేయాలి



నవతెలంగాణ-బయ్యారం

ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 యాక్ట్ పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ధనసరి రాజేష్ అన్నారు. మంగళవారం ఆదివాసి సంక్షేమ పరిషత్ అత్యవసర సమావేశం జిల్లా కేంద్రంలో జిల్లా ఉపాధ్యక్షులు తాటి సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు దనసరి రాజేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ మండల పరిధిలోని ధర్మపురం, కొత్తపేట రెవెన్యూ గ్రామ పరిధిలోని 1/70 చట్టాన్ని ఉల్లంఘించి గిరిజనేతరులు ఇటుక బట్టీల పరిశ్రమ నిర్వహిస్తుంటే వాటిపైన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. అక్రమ వ్యాపార దారులకు కొంతమంది అధికారుల పూర్తి అండదండాలు కల్పించడంతో ఏజెన్సీ ప్రాంతం మొత్తం కూడా విచ్చినమవుతుందని ఏజెన్సీలోని చట్టాలను దుర్వినియోగం చేస్తున్న అధికారుల పై చర్యలు తీసుకోవాల్సిన పై అధికారులు చూస్తూ ఉన్నట్టు వ్యవహరించడంతోనే ఆదివాసులు మనుగడకే ముప్పు వాటిల్లోందని వారు ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రిన్సిపుల్ సెక్రటరీ గిరిజన సంక్షేమ శాఖ వారు ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరులకు ఇచ్చినటువంటి అన్ని విధాల వ్యాపార లైసెన్స్ రద్దు చేయాలని మెమోలు ఇస్తున్న కూడా వాటి అమలు చేసే అధికారులు లేకపోవడం దురదృష్టకరమని, పీసా చట్టమన్న, 1/70 చట్టమన్న అధికారులకు పట్టింపు లేదని, ఏజెన్సీ ప్రాంత చట్టాలను అధికారులు లాభదాయక వనరులుగా భావిస్తున్నారు తప్ప చట్టాల అమలు చేయాలని అధికారులకు ఏ మాత్రం లేదని, అందువల్లనే డబ్బులు పడేస్తే ఏదైనా జరుగుతుందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఏజెన్సీ ప్రాంతంలోని చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని చట్టాలను ఉల్లంఘించి అక్రమ వ్యాపారాలు చేస్తున్న వారి అనుమతులు రద్దు చేస్తూ 1/70 చట్టాన్ని పీసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తాటి సుధాకర్, కార్యదర్శి మంకిడి సురేష్, గోగ్గల సురేందర్, తూర్సం ఎర్రయ్య, తుర్సం సర్వేశ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు సద్వినియోగానికి చర్యలు తీసుకోవాలి





నవతెలంగాణ-జనగామ/నర్మెట్ట

కంటి వెలుగుల కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరచుకునేలా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలి అని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం జనగామ మండలం పసరమడ్ల, నర్మెట మండలం హన్మతపురం గ్రామాల్లో జరుగుతున్న కంటి వెలుగుల క్యాంపులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమం జిల్లాలో ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు ప్రతి ఇంటికి వెళ్లి వైద్య పరీక్షలకు రాని వారి వివరాలను సేకరించి వైద్య పరీక్షలు నిర్వహించుకోనేలా ఏఎన్ఎం, ఆశ, మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్స్, పూర్తిస్థాయి ప్రచారం నిర్వహించాలని కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. అనంతరం మండల పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పిల్లల భోజన వసతి, సిబ్బంది హాజరు వివరాలు సంబంధిత ప్రధానోపాధ్యాయుని అడిగి తెలుసుకున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న సిబ్బందిని మందలించారు. హన్మతపురం గ్రామంలో పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి డిమాండ్‌కు అనుగుణంగా మొక్కలను పెంచాలని పూల, పండ్ల మొక్కలను సంరక్షించాలని అన్నారు. పల్లె ప్రకృతి వనం స్థలాన్ని పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.రవీందర్ గౌడ్, డా. ఆశా జ్యోతి, డా.శ్రావణి, మెడికల్ ఆఫీసర్ ఝాన్సీ పాల్గొన్నారు.

కొడకండ్ల : ప్రభుత్వం ఉచితంగా అందించే కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక జడ్పిటిసి కేలోత్ సత్తెమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని రేగుల గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం కార్పోరేట్ వైద్యం చేయించుకోలేని పేద ప్రజలందరి కోసంఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు తమ కండ్లను పరీక్ష చేయించుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కలసాని వెంకటరెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈవో

ఇద్దరు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసు - ఒక్కరోజు వేతనం నిలిపివేయాలి



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను మంగళవారం మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి పి.రామారావ్ ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. గుడితండా ప్రాథమిక పాఠశాలను ప్రార్థన సమయంలో సందర్శించగా ఇద్దరు ఉపాధ్యాయులు పూర్ణచందర్, శ్రీను అందుబాటులో లేకపోవడంతో షోకాజ్ నోటీస్ జారీచేస్తూ, ఇద్దరికి ఒకరోజు వేతనం నిలిపివేయాలని మండల విద్యాధికారిని ఆదేశించారు. కేసముద్రం విలేజ్ ఉన్నత పాఠశాలలో ఉన్న జిల్లా పాఠ్యపుస్తకాల గోదాంను పరిశీలించి, పంపిణీ ఏర్పాట్లకు సంబంధించిన పలు సూచనలు చేశారు. పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమం కింద నిర్మిస్తున్న డైనింగ్ హాల్ పరిశీలించి ఎఇకి, కాంట్రాక్టరుకు పలు సూచనలు చేశారు. కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) కార్యక్రమం అమలు తీరును, విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించారు. రంగాపురం ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలు తీరును పరిశీలించి, ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. ఈ సందర్శనలో మండల నోడల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ కొత్త జగన్మోహన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు హరినాథ్, శ్రీనివాస్, సిఆర్‌పి మురళి తదితరులు ఉన్నారు.

పేద విద్యార్థిని పై చదువుకు...

ఆర్థిక సహాయం



నవతెలంగాణ లింగాలఘనపురం

మండలంలోని కుందారం గ్రామానికి చెందినమాజీ జెడ్పీటీసీ గంగసాని రజనీదేవి రంజిత్ రెడ్డి పాలమాకుల సోమయ్య కుమార్తె పి.రాజేశ్వరి బీఎస్సీ ఆర్‌పిటిటి పై చదువుల నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయం మంగళవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అంతగల్ల రామచంద్ర తదితరులు ఉన్నారు.

విద్యుత్ పై అవగాహన సదస్సు



నవతెలంగాణ-నర్మెట్ట

ఎస్‌సి, ఎస్‌టి కులాలకు సబ్సిడీపైన విద్యుత్ అందుతుందని ఏఎస్‌డీఈ మనోహర్ రెడ్డి అన్నారు. మంగళవారం నర్మెట్ట మండలంలోని మచ్చుపహాడ్ గ్రామంలో ఎస్‌సి కాలనీలో ఇంటింటి సర్వే చేస్తూ మీటర్ లేని విద్యుత్ సప్లయ్ గృహాలకు విద్యుత్ నిపిపివేయడం జరిగిందిని అన్నారు. మీటర్ ఉన్న వాళ్ల మీసేవా కుల ధృవీకరణ పత్రం విద్యుత్ కార్యాలయంలో సమర్పించి 101 యూనిట్ లోపు ఉచితంగా పొందవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శివరాజు మండల విద్యుత్ అధికారి నర్సింహులు, అకౌంటెంట్ హనుమంత్ నాయక్ లైన్‌మెన్ కృష్ణ పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు కొనసాగించాలి : ఆర్డీవో



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

సమాజ హితమే లక్ష్యంగా సేవా కార్యక్రమాల పరంపర కొనసాగించాలని తొర్రూరు ఆర్డీఓ ఎల్. రమేష్ తెలిపారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు వజినెపల్లి అనిల్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. మండలంలోని పత్తేపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు డ్రాయింగ్‌బుక్స్, కలర్ పెన్సిళ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సమాజంలో విభిన్న అవసరాలున్న ప్రజలను గుర్తించి వారికి స్వచ్ఛంద సంస్థలు అండగా నిలుస్తుండటం హర్షనీయమన్నారు. వాసవి క్లబ్ ఈ తరహా సేవలో విజయవంతంగా ముందడుగు వేస్తుండటం సంతోషకరమని, ఇలాంటి సేవలను మిగిలిన వారూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. సేవా కార్యక్రమాల ద్వారా మనిషికి ఆనందం కలుగుతుందని, తద్వారా జీవనశైలిలో మార్పు వస్తుందని తెలిపారు. సమాజంలో మార్పుకు స్వచ్ఛంద సంస్థలు పాటుపడాలని కోరారు. సేవా కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందాలని కోరారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా ఇన్చార్జ్ ప్రొద్దుటూరి గౌరీ శంకర్, ప్రధాన కార్యదర్శి చిదిరాల నవీన్, కోశాధికారి చీదర మహేష్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు వజినెపల్లి దీప, క్లబ్ బాధ్యులు బిజ్జాల అనిల్, రేగూరి వెంకన్న, వనమాల నాగేశ్వరరావు, దామెర సరేష్, ఇమ్మడి రాంబాబు, చౌడవరపు రాము, పురుషోత్తం, జయప్రకాష్, శేఖర్, సోమన్న, సంతోష్ శ్రావణ్, రుద్రదేవ్, హెచ్ఎం చీకటి వెంకన్న ఉపాధ్యాయులు నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

హిమాచల్‌లో పాత పింఛను విధానంపై హర్షం

నవతెలంగాణ-బయ్యారం

హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పాత పింఛను విధానాన్ని పునరుద్దరిస్తూ ఆ రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకోవడం మంచి పరిణామని టిఎస్ సీపీఎస్‌ఈయు మహబూబాబాద్ జిల్లా నాయకులు భానోత్ రవీందర్ నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశమంతా పాత పింఛను విధానం అమలు చేసి సీపీఎస్ ముక్త్ భారత్ కావాలన్నారు. హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ సహా అన్ని రాష్ట్రాలు ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రయోజనం కలిగించేలా పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు.

లంబాడ హక్కుల నియోజకవర్గ ఇంచార్జీ ఎన్నిక



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

లంబాడ హక్కుల నియోజకవర్గ ఇంచార్జీగా చిల్పూర్ మండలం ఫతేపూర్ గ్రామానికి చెందిన బానోతు బాలరాజు ఎన్నికయ్యారు. ఈమేరకు ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ సునావత్ సుమన్ నాయక్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.మండల అధ్యక్షునిగా భూక్యా రామచంద్ర నాయక్, మహిళ మండల అధ్యక్షురాలుగా భూక్య కమిలి భాయిని ఏకగ్రీవంగా నియమించారు. అనంతరం వారు మాట్లాడుతూ లంబాడీ సమాజంకై కోల్పోతున్న హక్కులు, ప్రయోజనాల కోసం,జాతిఆచారాలు,సాంస్కృతి, సాంప్రదాయాలను ఐక్యంగా పని చేసేందుకు లంబాడీలు కలిసి రావాలని కోరారు. ముఖ్యంగా గిరిజన బంధుకు, ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ ఉద్యోగాలు, సబ్ ప్లాన్ నిధులు, ఇల్లు లేని పేదల సమస్యలు పరిష్కారం కోసం, ఎల్ హెచ్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డా. బెల్లయ్య నాయక్ నాయకత్వంలో లంబాడీ హక్కుల కై పోరాడతామని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో మండల నాయకులు భూక్య యాదగిరి, రాజు, కుమార్, జ్యోతి, లలిత తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-పెద్దవంగర

పెద్దవంగర మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్చార్జ్ యర్రంరెడ్డి తిరుపతిరెడ్డి సహకారంతో మంగళవారం రాత్రి ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, దుంపల కుమారస్వామి మాట్లాడుతూ.. రంజాన్ మాసం ముస్లింలకు పవిత్రమైందన్నారు. ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే ముస్లింలు అన్ని విధాల అభివృద్ధి చెందారని తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులకు ముందస్తుగా పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నగేష్, పూర్ణచందర్, ఇస్లావత్ రవి, జగ్గా నాయక్, సీతారాం నాయక్, సతీష్, వేణు, మురళి, సైదులు, సతీష్, సమ్మయ్య, వినోద్, శ్రీనివాస్ ముస్లిం మత పెద్దలు ఫరీద్, మైబాషా, అసాన్ అలీ, అజీమ్, సలీం, జానీ తదితరులు పాల్గొన్నారు.



ఆదివాసీ సేన రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మంగపేట

ఈ నెల 29, 30న ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ కేంద్రంలో జరిగే ఆదివాసీ సేన రాష్ట్ర 3వ, మహాసభలను జయప్రదం చేయాలని మండల అధ్యక్షుడు పోలెబోయిన ఆదినారాయణ కోరారు. ఆదివాసీల హక్కుల కోసం ఆదివాసీ సేన సమరశీల పోరాటాలు చేస్తుందని చట్టాలు హక్కు లను కాపాడుకుంటానికి జరిగే రాష్ట్ర మహాసబలను మండలంలోని ఆదివాసీ గిరిజనులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆదినారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం మహాసభ గోడపత్రిక, కరపత్రాలను ఆవిష్కరించారు. ఆయన వెంట కురుసం వెంకటేశ్వర్లు, కారం వెంకటయ్య, కురుసం మంగయ్య, కోరం చిన్ని, కారం కష్ణ లున్నారు.

19న మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-గణపురం

ఈనెల 19న మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అరుంధతి తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అధికారులు ప్రజాప్రతినిధులు హాజరు కావాలన్నారు

బాధితులకు బియ్యం బస్తా అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం ఎల్కేశ్వరం గ్రామంలోని గద్ద బాపు మరణించి ఏడాది అయింది. మంగళవారం బాధిత కుటుంబానికి బీజేపీ నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలోని బీజేపీ కార్యకర్తలు మానేటి సాగర్,రాళ్ళబండి సాయి 25కేజీల బియ్యం బస్తా అందజేశారు. మండల సోషల్ మీడియా ఇన్చార్జి రాళ్ళబండి హరీష్ పాల్గొన్నారు.



భాదితునికి ఎల్‌వోసి అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని ఎడపల్లి గ్రామానికి చెందిన జడి రాజబాపు అనారోగ్యంతో భాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాలతో మంజూరైన రూ.లక్ష విలువైన ఎల్ఓసిని ఆయన వ్యక్తిగత సహాయకులు నిమ్స్ హాస్పిటల్‌కి వెళ్లి రాజబాపుకు అందజేశారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమునూరు జక్కయ్య ఉన్నారు.



బిజెపి నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ - ములుగు

బిజెపి నుండి సుమారు 200 మంది మహిళా కార్యకర్తలు బిజెపి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు, మండల ప్రధాన కార్యదర్శి గాజుల శ్రీనివాస్, గాజుల కళావతి శ్రీనివాస్‌లతో కలిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యవతి రాథోడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో మంగళవారం చేరారు. బిజెపి నుండి సుమారు 200 మంది కార్యకర్తలు మంగపేట మండలం నుండి బిజెపి ములుగు జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు గాజుల కళావతి, మంగపేట గాజుల శ్రీనివాస్‌లతో కలిసి పార్టీలో ములుగు జిల్లా అధ్యక్షుడు జడ్పీ చైర్మన్ ఆధ్వర్యంలో చేరారు. వారికి మంత్రి సత్యవతి రాథోడ్, ఆత్మీయ సమ్మేళనాల ఇంచార్జీ అరిగెల నర్సింహారెడ్డిలు వారిని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో లలిత, రాధ, గౌరి, తేజమ్మ, అనసూయ, సుందరమ్మ సుశీల, ఆగమ్మ సత్యవతి, మానస, మల్లమ్మ, రమణయ్య, జయపాల్ రెడ్డి, నగేష్, జానకి రామ్, సిద్దు , హేమంత్, సత్యం తదితరులు ఉన్నారు.

తొమ్మిదవ వేతన ఒప్పందం జెబిసిసిఐ చర్చలలో పురోగతి

సిఐటియు నాయకులు కంపేటి రాజయ్య

నవతెలంగాణ- కోల్ బెల్ట్



కోల్కత్తాలో మంగళవారం జరిగిన తొమ్మిదవ వేజ్ బోర్డు జేబీసీసీఐ సమావేశంలో చర్చలు పురోగతి సాధించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19 శాతం మినిమం జీతం పెరుగుదలపై యజమాన్యం లిఖితపూర్వక హామీ ఇవ్వాలని యూనియన్లు కోరగా దానిపై కొలిండియా చైర్మన్ ప్రమోద్ అగర్వాల్ ప్రభుత్వ ఆమోదంతోనే 19% మినిమం జీతం పెరుగుదల ఒప్పుకోవటం జరిగిందని కొన్ని నిబంధనల కారణంగా వాటిపై తప్పకుండా స్పష్టత ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. తదనంతరం మిగతా డిమాండ్లపై జరిగిన చర్చలలో భాగంగా ఐదు సంవత్సరాల వేతనం ఒప్పందం కాల పరిమితికి లోబడి 19 శాతం పెరుగుదల అనే అంశం 30.06.2021న ఉన్న బేసిక్, ఎస్‌డిఎ, వీడిఎ, అటెండెన్స్ బోనస్ మొత్తం పై 19 శాతం పెరుగుదల లెక్కించి 01.7.2021 నాడు కొత్త బేసిక్, ఎస్ డి ఎ, అటెండెన్స్ బోనస్‌గా నిర్ణయించి అమలు చేస్తామని యజమాన్యం యూనియన్ల మధ్య అంగీకారం కుదిరిందన్నారు. ఇంక్రిమెంటు రేటు, కోల్ ఫిల్లర్స్ స్ప్రా కూడా మూడు శాతం పాతదే కొనసాగుతుందని, ఓవర్ టైం సీలింగ్ ఎత్తివేయాలనే డిమాండ్ పై సుదీర్ఘమైన చర్చ జరిగగా దానిని పెండింగ్ పెట్టడం జరిగిందన్నారు. జీతము పైసలలో కాకుండా పది రూపాయలకు రౌండింగ్ ఆఫ్ చేయటానికి నిర్ణయం జరిగిందని, ఐదు రూపాయల కంటే తక్కువగా ఉంటే దిగువ స్థాయికి , ఐదు రూపాయలు కంటే ఎక్కువగా ఉంటే ఎగువ స్థాయికి సరి చేస్తారన్నారు. డిఏ 100శాతం న్యూట్రలైజేషన్ చేస్తారన్నారు. అండర్ గ్రౌండ్ అలవెన్స్ ను యాజమాన్యం 9 శాతానికి ఎలాంటి ఫ్రీజింగ్ లేకుండా ఇస్తానన్నదని తెలిపారు. 10శాతం ఇవ్వాలంటే ఫ్రీజింగ్ చేస్తానన్నది అన్నారు. దానిపై యూనియన్లు ఫ్రీజింగ్ చేయవద్దని కోరాయన్నారు. దీనిని తదుపరి సమావేశంలో చర్చించి అమలు చేసుకోవాలన్నట్టు తెలిపారు. నైట్ షిఫ్ట్ అలవెన్సు (రాత్రి బదిలీ అలవెన్స్) 50 రూపాయలకు రోజుకు అమలు చేస్తారన, చార్జీ అలవెన్స్ ప్రస్తుతానికి యధాతధంగా కొనసాగుతుందన్నారు. కొన్నిటిపై స్టాండడేషన్ కమిటీలో నిర్ణయించి ఒప్పందం చేసుకుంటారని అన్నారు. పారామెడికల్ సిబ్బంది నర్సింగ్ అలవెన్స్ 500 కు ఒప్పందం కుదిరిందని, మిగతా అంశాలు అలవెన్సులు, లీవులు, ఎల్టీసీ ఎల్టీసీలు, డిపెండెంట్ ఎంప్లాయ్మెంట్ సమస్యలు, కాంట్రాక్ట్ కార్మికుల జీతభత్యాలు ఇతర అంశాలు, 30శాతం రిటైర్మెంట్ బెనిఫిట్స్ , దిగిపోయిన కార్మికుల మెడికల్ స్కీము, పెన్షన్ స్కీము తదితర పెండింగ్ అంశాలన్నీ తదుపరి సమావేశంలో చర్చించు కొనుటకు సమావేశాన్ని వాయిదా వేశారని తెలిపారు. తదుపరి సమావేశం మే నెలలో జరపటానికి యజమాన్యం అంగీకరించిందని వివరించారు.

గెలుపే ఏజెండాగా పార్టీ శ్రేణులు పనిచేయాలి

మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ- ములుగు





రానున్న ఎన్నికల్లో గెలుపే ఏజెండాగా పార్టీ శ్రేణులు పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర స్త్రీ , శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సత్యవతి రాథోడ్ పిలుపునిచ్చారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ నియోజకవర్గస్థాయి ఆత్మీయ సమ్మేళన సమావేశం ములుగు జిల్లా పార్టీ అధ్యక్షుడు కుసుమ జగదీశ్వర్ ఆధ్వర్యంలో జరిగింది. మంత్రి సత్యవతి రాథోడ్, ఆత్మీయ సమ్మేళన ఇంచార్జీ మాజీ ఎమ్మెల్సీ అరిగెల నర్సారెడ్డి, రెడ్ కో చైర్మన్ సతీష్ రెడ్డి లతో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యకర్తల కష్ట సుఖాలు తెలుసుకునేందుకే ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర రాజధానిలో జరిగే పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి నియోజక వర్గం నుండి సుమారు 3 వేల మంది కార్యకర్తలు తరలి రావాలన్నారు. ఆత్మీ సమ్మేళనాలు పార్టీ ఆవిర్భావ దినోత్సవం అనంతరం ప్రతి గ్రామంలో నిర్వహించి కార్యకర్తల పూర్తి సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. రానున్న రోజులలో ప్రభుత్వం నుండి రానున్న 1100 దళితబందు యూనిట్లను అర్హులైన ప్రతి దళిత కార్యకర్తకు ఇవ్వడం తన బాధ్యత అని అన్నారు. అదే విధంగా అర్హులైన నిరుపేద కార్యకర్తలకు ప్రభుత్వం ప్రవేశపెట్టే గృహ లక్ష్మీ పథకాన్ని కూడా అందజేస్తానని మిగిలిపోయిన గొర్రెల పంపిణీ కూడా అర్హులైన ప్రతి కార్యకర్తకు అందిస్తానని హామీ ఇచ్చారు.

జడ్పీ చైర్మన్‌కు ప్రశంసా

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మకమైన అవార్డు అయిన నానాజీ దేశముఖ్ సర్వోత్తమ్ పంచాయితి రాజ్ సతత్ వికాస్ పురస్కార్ ములుగు జిల్లాకు రావడం తనకు ఎంతో గర్వంగా ఉందని ములుగు జిల్లాను అభివద్ధి పథంలో నడిపించిన ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్‌ను అభినందించారు. ప్రజల కోరిక మేరకు కేసిఆర్ ఏర్పాటు చేసిన జిల్లా భారత దేశంలోనే ఉత్తమమైన రెండో జిల్లాగా పేరు తెచ్చుకోవడం గొప్ప విషయమని అన్నారు.

అభివృద్ధి ప్రజలకు తెలియాలి

మాజీ ఎమ్మెల్సీ అరిగెల నర్సారెడ్డి

చేసిన అభివృద్ధిని ప్రజలకు పార్టీ శ్రేణులు పూర్తి స్థాయిలో తెలియజేయాలని ములుగు ఆత్మీయ సమ్మేళనాల ఇంచార్జీ అరిగెల నర్సారెడ్డి అన్నారు. ఈ సమావేశంలో రైతు బంధు, ఉచిత కరెంట్, కాళేశ్వరం ప్రాజెక్టు వంటి అభివద్ధి వంటి సంక్షేమ పథకాలపై చర్చించారు. కాళేశ్వరం కట్టిన ఘనత కేసిఆర్ దేనని దేశంలో మరెక్కడ ఇటువంటి బహుళార్ధక ప్రాజెక్టు లేదని కాళేశ్వరం కట్టిన ఘనత కేవలం కేసిఆర్ కే దక్కుతుందని పండుగ వాతావరణంలో ఆత్మీయ సమ్మేళనాలు జరుగాలని,పార్టీ అంతర్గత సమస్యలపై చర్చల కోసమే ఆత్మీయ సమ్మేళనాలు ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రారంభించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి, ములుగు , వెంకటాపూర్, గోవిందరావుపేట, ఏటూరు నాగారం, మంగపేట, కన్నాయి గూడెం, కొత్తగూడ, గంగారం మండలాల మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, రమణారెడ్డి, సాయికుమార్, కుడుముల లక్ష్మీనారాయణ, సుబ్బుల సమ్మయ్య, ఓడిసిఎంఎస్ వైస్ చైర్మన్ దేశిరి శ్రీనివాస్ రెడ్డి, డిసిసిబి మెంబర్ మాడుగుల రమేష్ లు, ఎంపిపిలు శ్రీదేవి, వాణి శ్రీ, జడ్పి టిసిలు సకినాల భవాని, జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, గై రుద్రమదేవి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్, రైతు బందు సమితి జిల్లా అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, పట్టణ అధ్యక్షుడు విజయ్, కోగిల మహేష్, కోఆప్షన్ సభ్యురాలు వలీయాబి, పిఎసిఎస్ చైర్మన్ రాములు, బిసి సెల్ అధ్యక్షుడు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుంది

గండ్ర సత్యనారాయణ రావు,రఘువీరారెడ్డి

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి



బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అందుకు రాబోయే రోజుల్లో పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గండ్ర సత్యనారాయణ రావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి రఘువీరారెడ్డి అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా మంగళవారం మండలంలోని అంకుషాపురం, మేదరమేట్ల, రంగాపురం, ముల్కలపల్లి గ్రామాల్లో నిర్వహించిన హాత్ సే హాత్ జోడో యాత్రలో పాల్గొని మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివద్ధి తప్ప ఈ తొమ్మిది సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ పాలనలో ఒరిగిందేమీ లేదన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లు మాత్రమే ఉన్నాయని ఇప్పటి ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి ఇంత వరకు ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని విమర్శించారు. ఇంటికో ఉద్యోగం అని చెప్పి నిరుద్యోగులను రెచ్చగొట్టి మోసం చేశారని, ధరణి వ్యవస్థను రద్దు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఎంతో మంది యువకులు ప్రాణ త్యాగాలు చేసుకుంటే సోనియాగాంధీ కనికరించి తెలంగాణ రాష్ట్రం ఇస్తే కెసిఆర్ అధికారం చేపట్టినప్పటి నుండి రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టి అప్పుల తెలంగాణగా మార్చాడన్నారు .కాంగ్రెస్ పార్టీలో గెలిచి ఆస్తులను కాపాడుకోవడానికి పార్టీ మారి తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని మోసం చేసిన నాయకులు ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో కుటుంబ పాలన సాగుతోందని దాన్ని తరిమి కొట్టడానికి ప్రజలంతా ఏకమై టిఆర్ ఎస్ పార్టీ నాయకులకు రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ పేరుతో రాష్ట్రాన్ని దోచుకున్నారన్నారు. నేడు ఉద్యోగుల జీతాలు సమయానికి ఇవ్వలేని పరిస్థితి తెచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని 500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించి అన్ని పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. దేశానికి రాష్ట్రానికి పట్టిన పీడ పోవాలంటే కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వం పోయి ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మసీదులో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి రఘువీరారెడ్డి, నియోజకవర్గ ఇంఛార్జి సత్యనారాయణ రావు హాజరై మాట్లాడారు.గత కాంగ్రెస్ పాలనలో ముస్లిం సోదరులకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ పాలనలో ఖబరిస్తాన్, మసీదులకు, అనేక నిధులు ఇచ్చిందని, పేద ముస్లింలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు.కులమతాలకతీతంగా కాంగ్రెస్ పార్టీ సేవలందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి, టౌన్ అధ్యక్షుడు రమేష్, నాయకులు లింగారవు, రాజు, రాము, రఫీ, ప్రసాద్, పరుషరాములు, రాజేశ్వర్ రావు, ప్రకాష్ రావు,ముస్లిం మత పెద్దలు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ బోధనను ప్రయోగాత్మకంగా నిర్వహించాలి

నవతెలంగాణ-భూపాలపల్లి డెస్క్



సైన్సు ఉపాధ్యాయులు ప్రయోగాత్మకంగా బోధించినప్పుడే విద్యార్థులలో శాస్త్రీయ వైఖరులు అలవాడతాయని జిల్లా విద్యాశాఖ అధికారి యం రామ్ కుమార్ అన్నారు. ప్రతి రోజు ప్రార్థన సమయంలో సైన్స్ ఉపాధ్యాయులు శాస్త్ర పరమైన సమకాలీన సమస్యలు ,శాస్త్రీయ పురోగతి, సవాళ్ల గురించి విద్యార్థులకు తెలిపే విధంగా ప్రార్థన సమయ లో అవకాశం కల్పించాలని సూచించారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లిలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా సైన్స్ అధికారి బి.స్వామి అధ్యక్షతన "సూర్య కిరణ్ వెల్ఫేర్ సొసైటీ చైర్మెన్ తూడి విద్యాసాగర్ రెడ్డి ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాలలకు సైన్స్ కిట్ల వితరణ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రామ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. సైన్స్ అంటే ఇన్‌స్పైర్, సైన్స్ ఫెయిర్,జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భాలలో మాత్రమే కాకుండా సైన్స్ క్లబ్‌లను ఏర్పాటు చేసి నిరంతరం నిర్వహిస్తూ బలోపేతం చేయాలని ఉపాధ్యాయులను కోరారు. మరో అతిథి సెక్టోరల్ ఆఫీసర్ కె. లక్ష్మణ్ పాల్గొని విద్యార్థుల అభ్యసానావసరాలను గుర్తించి 33 ప్రభుత్వ పాఠశాలలకు ప్రయోగ సామగ్రిని విరాళంగా అందించడం అభినందనీయం అన్నారు. సైన్స్ కిట్ల దాత తూడి విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కూడా సూర్య కిరణ్ స్వచ్ఛంద సంక్షేమ సంస్థ విద్యార్థులకు డిక్షనరీస్, పఠనా సామగ్రిని కొన్ని సంవత్సరాలుగా అందజేసినట్లు తెలిపారు. అలాగే సైన్స్ ఉపాధ్యాయులు తమ సంస్థ అందజేసిన కిట్లను ఉపయోగించుకుంటూ ఇంకా మరిన్ని అవసరాలను వారికి తెలియచేస్తే ముందు ముందు వాటిని కూడా అందజేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఓరియంటేషన్ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ గా గోస శ్రీనివాస్ వ్యవహరించి సైన్స్ కిట్లు వాడుకునే విధానంపై సైన్స్ ఉపాధ్యాయులకు వివరించారు. ఈ కార్యక్రమంలో 33 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు సైన్సు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గొట్టమ్మ తల్లిని దర్శించుకున్న మంత్రులు

నవతెలంగాణ- ములుగు

రాష్ట్ర మంత్రులు డాక్టర్ వి శ్రీనివాస్‌గౌడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్ లు ములుగు కు ముందు గట్టమ్మ తల్లి ని మంగళవారం దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం ములుగు జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం భవన్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్, టీజీవో సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు జగన్మోహన్ రావు , వరంగల్ జిల్లా టీజీవో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, ములుగు జిల్లా టిఎన్జివో అధ్యక్షులు వెంకయ్య, కార్యదర్శి రఘు, సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



పుట్ట మధును విమర్శించే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదు

నవతెలంగాణ-మహదేవపూర్

తమ నాయకుడు మాజీ ఎమ్మెల్యే జెడ్పీ చైర్మెన్ పుట్ట మధును విమర్శించే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదు అని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. మహాదేవ పూర్ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ వద్ద మంగళవారం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజాస్వామ్యం వ్యవస్థలో ప్రశ్నిస్తామని, జవాబుదారీగా సమాధానం ఇవ్వాల్సి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సమాధానం చెప్పకుండా తన కిందిస్థాయి నాయకులతో పుట్ట మధుకర్‌పై విమర్శలు చేపించడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. చర్యకు ప్రతి చర్య ఉంటది అని హెచ్చరించారు. ఎమ్మెల్యే గా ఉన్న శ్రిదర్‌బాబు ప్రతి పక్ష పాత్ర ఎందుకు పోషించడం లేదు అని అన్నారు. మహదేవపూర్ మండలానికి పుట్ట మధు హయాంలో ఎన్ని నిధులు వచ్చినాయో శ్వేత పత్రం విడుదల చేస్తామని, కాంగ్రెస్ నుండి విడుదల చేస్తారా అని సవాలు చేశారు. కాంగ్రెస్ నాయకులకు ప్రభుత్వ భూమిలో 2 నుండి 3 ఎకరాల భూమి పట్ట ఎలా ఉంటుందని కాంగ్రెస్ నాయకులకను ప్రశ్నించారు. 600 బంచరయి, 473 అక్రమాల పట్టాలు, నిర్మాణాల, గురించి సిద్ధమా అని సవాలు విసిరారు. కాంగ్రెస్ వ్యవస్థ అంత దోసుకోడం దాసుకోవడం అని ఎద్దేవా చేశారు. ఎంపీపీ రాణి బాయి రామారావు మాట్లాడుతూ శ్రిపాదరావు,శ్రీధర్‌బాబు చేయని పనులు పుట్ట మధుకం చేశారన్నారు. జిల్లా పరిషత్ చైర్మెన్ ల సహకారం తో సహకారంతో మండలంలో సిసి రోడ్లు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని అన్నారు. పార్టీ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ వార్డు సభ్యులుగా గెలుస్తమా ఒడుతామో ప్రజలు నిర్ణయిస్తారు అని అన్నారు. మాహాదేవపూర్ కి మోడల్ స్కూల్ , కస్తూర్బా పాఠశాల కు పక్క భవనం, చిన్న కాలేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పర్యావరణ అనుమతులు ఇవన్నీ ఎందుకు తీసుకురాలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ శ్రీపతి బాపు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పెండ్యాల మమత మనోహర్, పీఏసీఎస్ చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు బండ లక్ష్మారెడ్డి, పార్టీ మంథని నియోజక మహిళ అధ్యక్షురాలు కేదారి గీత బాయి, జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, బి ఆర్ ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చల్ల ఓదెలు, లింగాల రామయ్య ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్,మెరుగు శేఖర్ లక్ష్మణ్ మహిళ విభాగం అధ్యక్షురాలు ఓడెటి స్వప్న, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కుంభం పద్మభాను ప్రకాష్ నాయకులు మనోహర్, కో ఆప్షన్ సభ్యులు మసుదు అలి, యూత్ అధ్యక్షులు అలిం ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



జక్కు శ్రీ హర్షినిరాకేష్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలో చౌకీదర్ చౌరస్తాలో బీఆర్ఎస్ యువ నాయకులు భూపాలపల్లి జిల్లా పరిషత్ అధ్యక్షురాలు జక్కు శ్రీహర్షిని రాకేష్ జన్మదిన వేడుకలు పార్టీ మహిళా అధ్యక్షురాలు ఓడెటి స్వప్న మల్లారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. తమ అభిమాన నాయకురాలు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బస్సోడ రాణి బాయి రామారావు, కాటారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పెండ్యాల మమత మనోహర్, మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతి బాపు, వైస్ ఎంపీపీ బండం పుష్పలత లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ మంథని నియోజక వర్గం మహిళా అధ్యక్షురాలు కేదారీ గీత, రైతు బంధు మండల అధ్యక్షులు బండం లక్ష్మారెడ్డి, ఎంపీటీసీ చల్ల రమాదేవి,ఓదెలు యాదవ్ బొమ్మపుర్ సర్పంచ్ ఓడేటి పద్మరవీందర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్కరి ప్రకాష్, మండల యూత్ అధ్యక్షులు ఎండీ అలిం ఖాన్, జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, యూత్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మెరుగు శేఖర్,కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్స్ సిద్ధాంతి భాను ప్రకాష్, కుంభం పద్మ, మందర గిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మెన్ శ్రీనివాస్ రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కురతోటరాకేష్, పార్టీ మండల మాజీ మహిళా అధ్యక్షురాలు అన్నమనేని అరుణ, మహిళ అధ్యక్షురాలు చిలుక సునీత, కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మెన్ పోత వెంకటస్వామి, మందరగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మెన్ రవీందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు మెరుగు లక్ష్మణ్,దికొండ మల్లేష్, చాకినారపు చంద్, అకుతోట నారాయణ, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

ఎన్పీడీసీఎల్ ఏఈ వేణు కుమార్

కామారం(పిటి) లో అవగాహన సదస్సు

నవతెలంగాణ -తాడ్వాయి



ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారులు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ సద్వినియోగం చేసుకోవాలని తాడ్వాయి ఎన్పీడీసీఎల్ ఏఈ వేణు కుమార్ అన్నారు. మంగళవారం కామారం(పిటి) గ్రామపంచాయతీలో స్థానిక సర్పంచ్ రేగ కళ్యాణి అధ్యక్షతన ములుగు జిల్లా ఎన్పీడీసీఎల్ డి ఈ పులుసం నాగేశ్వరరావు ఆదేశాల ప్రకారం ఎస్సీ ఎస్టీలకు విద్యుత్ సబ్సిడీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ వేణు కుమార్ మాట్లాడుతూ ప్రతి నెల 101 యూనిట్ల లోపు వాడుకునే ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు కుల ధృవీకరణ సర్టిఫికెట్లు మండల కేంద్రంలోని ఏఈ ఆఫీసులో సమర్పించినట్లయితే వారికి ప్రభుత్వ నుండి వచ్చే రాయితీ లభిస్తుందని అన్నారు. మండలంలోని ఎస్సీ ఎస్టీ లు కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లు తప్పకుండా ఇవ్వాలని సూచించారు. విద్యుత్ చోర్యానికి పాల్పడే వినియోగదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఇంటికి విద్యుత్ మీటరు బిగించుకోవాలని తెలిపారు. ప్రతి నెల విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలని కోరారు. ప్రతి గ్రామపంచాయతీ లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే మిగతా వినియోగదారులు విధిగా ప్రతినెల బిల్లులు చెల్లించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్, లైన్మెన్ కూచన సతీష్, పంచాయతీ కార్యదర్శి రాజేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా తెలంగాణ ప్రభుత్వం : ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ- నెక్కొండ రూరల్

రాష్ట్రంలోనే మొట్టమొదటిసారి ఇన్పుట్ సబ్సిడీ ద్వారా నష్టపోయిన రైతులకు చెక్కుల ద్వారా ఆర్థిక సాయం అందించిన ఘనత సీఎం కేసీఆర్కే దక్కుతుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు.రెడ్లవాడ, అలంకానిపేట క్లస్టర్ గ్రామాల్లో 2022లో ఆకస్మికంగా కురిసిన వడగండ్ల వానకు తీవ్ర పంట నష్ట పోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ కింద నష్టపరిహారం చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే రైతులకు అందజేశారు. నెక్కొండ మండలంలో పలు గ్రామాలలో నష్టపోయిన 111 ఎకరాలకు గాను 321 మంది బాధిత రైతులకు రూ.19.58 లక్షల విలువైన ఇన్‌పుట్ సబ్సిడీ చెక్కులను ఎమ్మెల్యే పెద్ది పంపిణీ చేశారు. అలంకానిపేట, రెడ్లవాడ గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మొదటి నుండి రైతు బాంధవుడుగా నిలుస్తూ అన్నదాతలకు అనునిత్యం అండగా నిలుస్తున్నారన్నారు. రెండు పంటలు పండించేందుకు సమృద్ధిగా నీరు, అకాల వర్షాలు వడగండ్లతో పంటలు నష్టపోతే నష్టపరిహారాలు అందిస్తూ రైతులకు చేదోడు వాదోడుగా నిలుస్తున్నారు. దేశం, రాష్ట్రంలో ఏ ప్రభుత్వం రైతులకు మునుపెన్నడు చేయని విధంగా పథకాలు అనిపెట్టి రైతుల దరిచేరుస్తున్న కేసీఆర్‌కు అన్నదాతలు రుణపడి ఉంటారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రమేష్, జెడ్పీటీసీ సరోజనా హరికిషన్, సొసైటీ చైర్మన్లు సంపత్ రావు, మారం రాము, మండల పార్టీ అధ్యక్షులు సంఘని సూరయ్య, ఎంపిటిసిలు శ్రీనివాస్, సర్పంచ్ అనంతలక్ష్మి రవి, శ్రీలత ప్రసాద్, సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు, వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులు పాల్గొన్నారు.

నర్సంపేట : పంట దెబ్బతిని నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం ప్రభుత్వం అందజేస్తుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఇటుకాలపెల్లి రెవిన్యూ గ్రామ పరిధిలో 2022 జనవరి 11న కురిసిన వడగండ్ల వానకు 737 ఎకరాలలో 754 మంది రైతులు నష్టపోగా రూ.36 లక్షల విలువైన ఇన్‌పుడ్ సబ్సిడీ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకృతి విపత్తుల చట్టం ప్రకారం ఇన్‌పుడ్ సబ్సిడీని అందజేస్తుందని తెలిపారు. ఇటీవల తిరిగి వడగండ్ల వర్షాలకు ఎన్నడు లేని విధంగా భారీగా పంటలు దెబ్బతిని నష్టపోవడం విచారకరమన్నారు. సీఎం కేసీఆర్ పెద్ద మనస్సుతో రైతులను ఆదుకోవాలని ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి ఎకరాకు రూ.10 వేల నష్టప రిహారం అందిస్తున్నారని తెలిపారు. పంటల సర్వే నివేదికలను ప్రభుత్వానికి అం దాయని త్వరలోనే నష్టపరిహారం రైతు ఖాతాలో జమ కానుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోతె కలమ్మ, పీఏసీఎస్ చైర్మన్ మురాల మోహన్ రెడ్డి, సర్పంచ్ మండల రవీందర్, ఎంపీటీసీ భూక్యవీరన్న ఏవో కృష్ణకుమార్, ఏఈవో అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రధానం

నల్లబెల్లి : మహిళ ప్రపంచ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల సమైక్య ఆధ్వర్యంలో గత నెలలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో వరుసగా రెండవసారి నిర్వహించిన నర్సంపేట నియోజకవర్గం స్థాయి మహిళ క్రీడలలో భాగంగా సోమవారం మండలకేంద్రంలోని సుమంగళి ఫంక్షన్‌హాల్లో సమావేశం నిర్వహించగా ఈ కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై మహిళ క్రీడోత్సవాలలో కబడ్డీ, కోకో, తాడాట, రన్నింగ్, రంగోలి ఆటలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేసి ఆటలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి జ్ఞాపికను అందించారు. అనంతరం మండలానికి చెందిన 29 మందికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న ఎంపీపీ ఊడుగుల సునీత పిఏసిఎస్ చైర్మన్ చెట్టు పల్లి మురలీధర్ మాజీ ఎంపీపీ బానోతు సారంగపాణి, స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపీటీసీ జన్ను జయరావు, తాసిల్దార్ దూలం మంజుల, ఎంపీడీవో విజయ్ కుమార్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ గోనెల పద్మ, క్లస్టర్ ఇన్చార్జులు, సీనియర్ నాయకులు కక్కర్ల శ్రీనివాస్ గౌడ్, కొత్తపల్లి కోటిలింగాచారి, మండల నాయకులు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం ఐకమత్యానికి ప్రతీక

నవతెలంగాణ-రాయపర్తి

బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలు ఐకమత్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్ అన్నారు. బంధనపల్లి, కొత్తూరు, ఏకే తండా, సూర్య తండా పరిధిలో జరిగే ఆత్మీయ సమ్మేళనంపై మంగళవారం ముఖ్యకార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళన సభలను ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు సోదర భావంతో మెదులుతు విజయవంతం చేయాలని అన్నారు. ఆత్మీయ సమ్మేళనం సభకు ప్రజలు, పార్టీ కార్యకర్తలు బాధ్యతాయుతంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, సర్పంచ్ కందికట్ల స్వామి, ఎంపీటీసీ రాదమ్మ రాజయ్య పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుగులోత్ జాజు నాయక్, మాలోత్ వసుంధర్, గారె కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై ని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ-ఆత్మకూర్

నూతనంగా ఎన్నుకోబడిన ఎమ్మార్పీఎస్ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు మంద రవి ఆధ్వర్యంలో మండల కమిటీ బందం మంగళవారం ఎస్ఐ ప్రసాద్ ను పూర్వకంగా కలిసి పూల బోకేను అందజేశారు. అనంతరం ఎస్ఐ ప్రసాద్ ఎమ్మార్పీఎస్ నాయకులతో మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు మండల ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరగా కమిటీ బాధ్యులు మాట్లాడుతూ పోలీసు వారు చేపట్టే ప్రతి ఒక్క కార్యక్రమానికి సహకరిస్తామని తెలిపారు. ఎస్ఐని కలిసిన వారిలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఇమ్మడి పవన్, మాదాసి అనిల్ కుమార్, మాదాసి ప్రభాకర్,సిలువేరు చంటి, పల్లె చింటూ అజయ్ తదితరులు ఉన్నారు.

రంజాన్ కానుకలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే.

నవతెలంగాణ-నడికూడ

కులమతాలకు అతీతంగా రంజాన్ పండుగను నిర్వహించుకోవాలని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం నడికూడ మండల వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో రంజాన్ కానుకలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మచ్చా అనసూర్య రవీందర్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, స్థానిక సర్పంచ్ వంగ లక్ష్మి రాజేందర్, సీనియర్ సీనియర్ నాయకులు నాగిరెడ్డి, కరుణాకర్, జైపాల్ రెడ్డి, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-శాయంపేట

మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు నిలుస్తుందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మజీనా మసీదులో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మంగళవారం శాయంపేట ఉప సర్పంచ్ ధైనపల్లి సుమన్, ఎంపీటీసీ జమున ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఇచ్చారు. అనంతరం ముస్లిం మత పెద్దలు మాజీ వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, ఉప సర్పంచ్ సుమన్ లు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారేపల్లి నందం, వినుకొండ శంకరాచారి, కరణ్ బాబు, కార్తీక్, గణేష్, ముస్లిం సోదరులు ఎండి అబ్దుల్లా, అంకుషావలి, సర్వర్, రాజమహమ్మద్, గఫూర్, ఖలీల్, నసిరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

బొట్ల రమేష్‌కు దళిత రత్న అవార్డు

నవతెలంగాణ-పర్వతగిరి

హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ జిల్లా పర్వతగిరి కి చెందిన బొట్ల రమేష్ కు దళిత రత్న అవార్డును ప్రదానం చేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి యాకయ్య, రాష్ట్ర అధ్యక్షులు మర్యముల్ల మల్లేష్ చేతుల మీదుగా సోమవారం అవార్డును ప్రధానం చేశారు. అనంతరం బొట్ల రమేష్ తనకు అవార్డు రావడం మాదిగ, మాదిగ ఉప కులాల అభివృద్ధి హక్కుల కోసకై బాధ్యతతో కూడిన పోరాట ఉద్యమాలు చేస్తానన్నారు.అవార్డు కోసం కృషి చేసిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిలువేరు సాంబయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి యాకయ్య, వరంగల్ జిల్లా కమిటీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



బాధిత కుటుంబానికి సర్పంచ్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో మంగళవారం కంటెం సుధాకర్ అత్త మతి చెందగా సర్పంచ్ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్దన్, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమార్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మెరుగు వెంకన్న, చింతపట్ల చిన్న సోమన్న తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంటెం సుధాకర్ అత్త మంగళవారం మతి చెందగా కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ నాయకులు పాల్గొని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్, సొసైటీ డైరెక్టర్ గంగాధర్ రావు, నాయకులు నరెడ్ల సూరయ్య, కూసం రామచందర్, బానోత్ భాస్కర్ నాయక్, సురేందర్ రావు, పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, జనగం వెంకటేశ్వర్లు, పోగల శంకర్ పాల్గొన్నారు.

రోడ్లపై దాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-ఆత్మకూర్

రోడ్లపైన రైతులు ధాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు తప్పవని ఆత్మకూర్ ఎస్సై 2 జి.అనిల్ కుమార్ అన్నారు. రోడ్లపైన దాన్యం ఆరబోయడంతో అనేక ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉందని ఆయన అన్నారు. రాత్రి సమయాల్లో వాహనదారులు ధాన్యాన్ని గమనించకుండా అనేక ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. రైతులు కల్లాలలోగాని వ్యవసాయ శాఖ మార్కెట్లో గాని ఆరబోసుకోవాలని సూచించారు.

అనుమతి లేని ప్లాట్లను విక్రయించకూడదు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలో అధికారుల అనుమతులు లేని ప్లాట్లను విక్రయించకూడదని ఎంపిఓ కూచన ప్రకాష్ అన్నారు. మండలంలో ఇప్పటివరకు అనుమతి తీసుకున్న వెంచర్లు, ప్లాట్లు లేవని ప్రజలు కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని కోరారు. అనుమతులేని ప్లాట్లు కొనుగోలు చేసినచో గ్రామ పంచాయితీల నుండి ఎటువంటి అనుమతులు ఇవ్వబడవని తెలిపారు.

విధులకు ఆటంకం కలిగించిన వారిపై ఫిర్యాదు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ఇస్లావత్ తండాలో పంచాయతీ కార్యాలయానికి విధులు నిర్వహణ నిమిత్తం వచ్చిన అధికారిని, సిబ్బందిని సర్పంచ్ కుటుంబ సభ్యులు మంగళవారం అడ్డుకున్నారు. తనపై ఉప సర్పంచ్ ఫోర్జరీ సంతకం చేసినట్లుగా ఫిర్యాదు చేసినందున గ్రామ పంచాయతీ కార్యదర్శిని, సిబ్బందిని సర్పంచ్ ఇస్లావత్ రమేష్ తన బంధువుల ఇంట్లో నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్యాలయంకు రానివ్వకుండా అడ్డుకొని కార్యాలయానికి తాళం వేశారు. దీంతో ఎంపీడీవో ఎంపీఓ కు సమాచారమిచ్చి విధులకు ఆటంకం కలిగించారు అని పోలీస్ స్టేషన్లో పంచాయతీ కార్యదర్శి కష్ణంరాజు ఫిర్యాదు చేశారు.

సీఎల్పీ నేత భట్టి పాదయాత్రను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

సీఎల్పీ భట్టి విక్రమార్క పాదయాత్రను విజయవంతం చేయడంలో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నమిండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట దేవస్థానం కళ్యాణ మండపంలో మంగళవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నెల 22న జరగనున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్రలో కార్యకర్తలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగేళ్లపెల్లి తిరుపతి, కాంగ్రెస్ ముఖ్యనాయకులు బల్మూకూరి శ్రీనివాస్, జోరుక పూల, సౌరం చరణ్; జన్ను రవీందర్, రామంచ దయాకర్, మేకల రమేష్, దూడల ప్రకాష్, ఆరెల్లి వెంకటస్వామి, కనపర్తి కిరణ్, కోడెల మురళి, తాళ్ల మధు, గొర్రె కిరణ్, రవి, రమేష్, రాజు, జాడి రాజీవ్‌గాంధీ, దుర్గయ్య ఆకుల అశోక్, రామంచ ప్రభాకర్, చిరంజీవి, మంద రాజు, భూక్య రాజు, కుమార్, కూకట్ల రమేష్, దేవేందర్‌పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డ ఇంటికి 'కళ్యాణలక్ష్మి' భరోసా

నవతెలంగాణ-నర్సంపేట

పేదింటి ఆడబిడ్డ తల్లిదండ్రులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం భరోసానిస్తుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.మంగళవారం కాన్ఫరెన్స్ హాల్లో నర్సంపేట, చెన్నారావుపేట, ఖానాపురం మండలాలకు చెందిన 67 లబ్దిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మానస పుత్రిక కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలన్నారు. పెండ్లీడుకొచ్చిన ఆడబిడ్డలు తల్లిదండ్రులకు భారం కాకుడదని కేసీఆర్ మేనమామగా రూ.ఒక లక్ష నూట పదహారు కానుకగా అందజేస్తున్నారన్నారు. నిరుపేద కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందజేస్తూ చేయుతనిస్తుందని తెలిపారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సీ.శ్రీనివాసులు, తహసిల్దార్ వీ.రాంమూర్తి, ఎంపీపీ మోతె కలమ్మ, జెడ్పీటీసీ కోమండ్ల జయమ్మ జైపాల్ రెడ్డి, ఖానాపురం ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, రైతు సమన్వయ సమితి కన్వీనర్ బుర్రి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా ఉద్యమిస్తాం

నవతెలంగాణ-కాజీపేట

ఓటు రాజకీయాల కొరకు అగ్రవర్ణ రాజకీయ పార్టీలు దళితులను విభజించవద్దని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పసుల రామ్మూర్తి అన్నారు.తెలంగాణ మాల మహానాడు ముఖ్యనాయకుల సమావేశం మడికొండ గ్రామంలోని సంఘం కార్యాలయంలో జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి గుడిపాటి విజయలక్ష్మి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పసుల రామ్మూర్తి, రాష్ట్ర మహిళా అధ్యక్షులు బందెల యాదలక్ష్మి హాజరై నూతన కమిటీని ఏర్పాటు చేశారు.జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుడిపాటి విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా కట్ట విజయలక్ష్మి నియమించుయ్యారు. ఈ కార్యక్రమంలో గుడిపాటి శోభారాణి, జాన పట్ల విజయ, జిట్ట సంధ్య, బండారి భద్రమ్మ, గుడిపాటి కనకలక్ష్మి, కాలమల్ల రజిత, అంకేశ్వరపు రాజేశ్వరి, గుజ్జ కమల, సంపూర్ణ, రాజ్యలక్ష్మి, ఉమారాణి , కవిత, రజిత, అపర్ణ, రేవతి, సుమలత, లావణ్య, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ రహిత తెలంగాణగా తీర్చిదిద్దేందుకు కంటి వెలుగు

నడికుడ : అందత్వా రహిత తెలంగాణ గా తీర్చిదిద్దేందుకే కంటి వెలుగు కార్యక్రమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం నడికుడ మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కేంద్రాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. ఈ కార్యక్రమంలో వైద్యశాఖ అధికారులు, ఎంపిపి మచ్చా అనసూర్య రవీందర్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, స్థానిక సర్పంచ్ వంగ లక్ష్మి రాజేందర్, సీనియర్ సీనియర్ నాయకులు నాగిరెడ్డి, కరుణాకర్, జైపాల్ రెడ్డి, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.